PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 163 | విజయవాడ, గురువారం 18 జనవరి 2024 | 8 + 8 పేజీలు | వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 18 January 2024 | Rs

సిటీ◆

సంక్రాంతి సెలవులు పొడిగింపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సంక్రాంతి సెలవులను రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. ఈ నెల 18వ తేదీతో ముగిసిన సెలవులను మరో మూడు రోజులు పొడిగిస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష్‌కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఈ నెల 9 నుంచి 18వ తేది వరకు పాఠశాల విద్యాశాఖ సంక్రాంతి సెలవులుగా ప్రకటించింది. ఈ నెల 19 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కావాల్సి ఉంది. అయితే తల్లిదండ్రుల కోరిక మేరకు సెలవులను పొడిగిస్తున్నట్లు కమిషనర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ నెల 22న పాఠశాలలు పునఃప్రారంభమవుతాయని వెల్లడించారు.

టీమిండియా సూపరో.. సూపర్..!

రెండో సూపర్ ఓవర్‌లో ఆఫ్ఘన్‌పై భారత్ గెలుపు

రోహిత్ సెంచరీ

రింకు అర్ధసెంచరీ

టి20 సిరీస్ క్లీన్‌స్వీప్

లోపలి పేజీలో..

కేంద్రం గుప్పిట్లోకే

- శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులపై ఆదేశాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

కృష్ణా నదిపై కీలక ప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జునసాగర్‌లను కేంద్రం గుప్పిట్లోకి తీసుకుంది. తన కనుసన్నల్లో నడిచే కృష్ణా నది నిర్వహణ బోర్డు (కెఆర్ఎంబి)కు ప్రాజెక్టులను అప్పగించాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలను ఆదేశించింది. నెలరోజుల్లోగా ఈ ప్రక్రియ ముగియాలని ఆదేశించింది. ఈ రెండు ప్రాజెక్టులను కేంద్ర బలగాల భద్రతలోనే వుంచాలని పేర్కొంది. ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జలవనరుల శాఖ ఉన్నతాధికారులతో కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ బుధవారం నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. ప్రాజెక్టుల అప్పగింతకు సంబంధించి వారంలోపు మార్గదర్శకాలను తయారు చేయాలని త్రిసభ్య కమిటిని ఆయన ఆదేశించారు. నాగార్జున సాగర్ నిర్వహణపై రెండు రాష్ట్రాల మధ్య నవంబర్ 30న తలెత్తిన వివాదం నేపథ్యంలో కేంద్ర హోమ్ శాఖ ఆదేశాల మేరకు ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రెండు ప్రాజెక్టుల నిర్వహణ, నియంత్రణ అంశాలపై మూడు గంటల పాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా రెండు రాష్ట్రాల ఇంజనీర్లు తమతమ అభిప్రాయాలను కేంద్ర కార్యదర్శి దేవశ్రీ ముఖర్జీ ముందు వ్యక్తం చేశారు. అనంతరం ముఖర్జీ మాట్లాడుతూ ఇకపై రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ వివాదాలకు ముగింపు పలికేలా ప్రాజెక్టుల నియంత్రణ అంతా బోర్డు చేతుల్లోనే ఉంటుందని చెప్పారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టును కేంద్ర నియంత్రణలోకి తీసుకోవాలని ఏపి కోరగా. శ్రీశైలం ప్రాజెక్టును కేంద్రం నిర్వహించాలని తెలంగాణ డిమాండ్ చేసింది. దీంతో రెండు ప్రాజెక్టులు, కాలువల వ్యవస్థ, విద్యుదుత్పత్తి కేంద్రాలు, సరఫరా చేసే వ్యవస్థలు, కార్యాలయాల ప్రాంగణాలు, సమగ్ర ప్రాజెక్టు నివేదికలు, ఫర్నీచర్‌తోసహా అన్నింటినీ బోర్డు తన అధీనంలోకి తీసుకుంటుందని ముఖర్జీ తెలిపారు. రోజు వారీ నిర్వహణ బాధ్యతలను బోర్డే చూస్తుందని, వాటి పరిధిలో పనిచేసే రెండు రాష్ట్రాల ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతోసహా అందరూ బోర్డు పర్యవేక్షణలోనే పనిచేయాల్సి ఉంటుందన్నారు.

'నిరవధిక' దీక్షలు ప్రారంభం

- శిబిరాన్ని ప్రారంభించిన ఎంఎల్‌సి లక్ష్మణరావు
- ప్రభుత్వం మొండి పట్టువైఖరి వీడాలని హితవు
- దీక్షలలో 15 మంది అంగన్‌వాడీ నేతలు
- పలు సంఘాల మద్దతు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంగన్‌వాడీల పోరాటంలో మరో మలుపుతిరిగింది. 37 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రూపాల్లో సాగుతున్న ఆందోళనల్లో కీలక ఘట్టం చోటుచేసుకుంది. వేతనాల పెంపు విషయంలో ప్రభుత్వం మొండి వైఖరి వీడకపోవడంతో మరోమార్గం లేక అంగన్‌వాడీలు బుధవారం నిరవధిక నిరాహార దీక్షలకు దిగారు. విజయవాడలోని ధర్నా చౌక్ ఈ దీక్షా పోరాటానికి వేదికైంది. 15మంది అంగన్‌వాడీ నేతలు దీక్షల్లో కూర్చున్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రకటించారు. పిడిఎఫ్ ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణ రావు దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. వివిధ కార్మిక, ప్రజాసంఘాల నేతలు ఈ కార్యక్రమానికి హాజరై తమ మద్దతు ప్రకటించారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 20 వ తేది రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో రాస్తారోకోలు నిర్వహించనున్నట్లు కార్మికసంఘాలు తెలిపాయి. అంతకుముందు దీక్షా శిబిరం వద్ద ఉత్కంఠ వాతావరణం నెలకొంది. అంగన్‌వాడీలతో పాటు వారికి మద్దతుగా వచ్చిన పలువరు నిరవధిక దీక్షలు ప్రారంభానికి ముందు సాంబమూర్తిరోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం శిబిరానికి తిరిగివచ్చి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు చేసిన నినాదాలతో ఈ ప్రాంతం మారుమ్రోగింది . దీక్షల్లో కూర్చున్న వారిని పలువురు అభినందించారు. నిరవధిక దీక్షల ప్రారంభ సభకు అంగన్‌వాడీసంఘ రాష్ట్ర అధ్యక్షురాలు బేబీరాణి అధ్యక్షత వహించారు.శిబిరాన్ని ప్రారంభించిన ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని సూచించారు. ఎంత జీతం పెంచుతారు? ఎప్పటి నుంచి పెంచుతారనే విషయాలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు సభలో ఎపిజెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంగన్‌వాడీలు చేస్తున్న పోరాటానికి ఎపి జెఎసి అమరావతి తరపున తమ సంపూర్ణమద్దతు ఉంటుందన్నారు. మానవతా దృక్పదంతో సిఎం అంగన్‌వాడీల సమస్యను పరిష్కరించాలన్నారు. ఎఐటియుసి జనరల్ సెక్రటరీ ఓబులేషు మాట్లాడుతూ ఎస్మా ప్రయోగిస్తే భయపడతారని అనుకోవడం పొరబాటని అన్నారు. ఈనెల 20లోగా సమస్య పరిష్కరించకపోతే రాష్ట్రబంద్ చేయడానికి కూడా వెనుకాడమన్నారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ అంగన్‌వాడీల పోరాటానికి ప్రత్యక్షంగా మద్దతిస్తామన్నారు. అంగన్‌వాడీలకు ప్రభుత్వం నోటీసులిస్తోందని వాటికి సమాధానాలు పంపుతామన్నారు. ఐఎఫ్‌టియు నాయకులు ప్రసాద్ మాట్లాడుతూ ఎస్మా ప్రయోగించి మరొక వైపు చర్చలకు పిలిచారంటేనే ప్రభుత్వం నైతికంగా రాజకీయంగా ఓడిపోయినట్లేనన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం ఖశ్చితంగా పరిష్కరించాల్సిందేనన్నారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు డి రమాదేవి మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం చేయకపోతే లక్షమందితో తాడేపల్లి ప్యాలెస్‌ను ముట్టడిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ మాట్లాడుతూ అంగన్‌వాడీల పోరాటానికి కాంగ్రెస్ పార్టీ మద్దతిస్తుందన్నారు. ఈ దీక్షా శిభిరంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, ముజఫర్, ఉమామహేశ్వరరావు, సిఐటియు అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, ఎఐటియుసి నాయకులు రావులపల్లి రవీంద్రనాథ్, పిఒడబ్ల్యు మహిళా అధ్యక్షురాలు గంగాభవాని, ఐఎఫ్‌టియు మిగతా 7లో

దీక్షలు ప్రారంభించిన అనంతరం అభివాదం చేస్తున్న అంగన్‌వాడీల నేతలు, ఎమ్మెల్సీ లక్ష్మణరావు తదితరులు

దీక్షలలో వీరే

ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ, ఎస్. వాణిశ్రీ, రేఖా ఎలిజబెత్, టి గజలక్ష్మీ, రేణుక, కారం రామలక్ష్మీ, ఎం భూదేవి, జి కృపావరం

ఎఐటియుసి అనుబంధ సంఘం

- ఇ సరళాదేవి, ఎన్ సరోజనమ్మ, వెంకట సుబ్బమ్మ, జె చంద్రకళ

ఐఎఫ్‌టియు అనుబంధ సంఘం

- వి ఆర్ జ్యోతి, జి భారతి, జె గంగాదేవి

జ్యోతిబసు సామాజిక అధ్యయనం, పరిశోధన కేంద్రానికి పునాది రాయి వేసిన సందర్భంగా పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం ప్రధానకార్యదర్శి ఏచూరి, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కార్యదర్శి సలీం, జెబిసిఎస్ఎస్ఆర్ ట్రస్టు ఛైర్మన్ బిమన్‌బసు

ప్రజాస్వామ్యం, లౌకికతత్వం భారత్ బలం

- సీతారాం ఏచూరి
- 'జ్యోతిబసు సెంటర్ ఫర్ సోషల్ స్టడీస్ అండ్ రీసెర్చ్' భవనానికి శంకుస్థాపన

ప్రజాశక్తి ప్రతినిధి -కొల్‌కతా

దేశ ప్రజాస్వామ్య, లౌకిక స్వభావాన్ని కాపాడేందుకు పోరాటాన్ని ఉధృతం చేయాలని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ కమ్యూనిస్టు నేత, ప్రజా నాయకుడు జ్యోతిబసు 15వ వర్ధంతి సందర్భంగా బుధవారం కలకత్తాలోని జ్యోతిబసు నగర్ (న్యూటౌన్)లో 'జ్యోతిబసు సెంటర్ ఫర్ సోషల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ (జెబిసిఎస్ఎస్ఆర్) భవనానికి శంకుస్థాపన జరిగింది. సీతారాం ఏచూరి, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీం, లెఫ్ట్ ఫ్రంట్ ఛైర్మన్ బిమన్ బసు, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు సూర్యకాంత్ మిశ్రా, రామచంద్రడోమ్ తదితరులు జ్యోతిబసు స్మారక చిహ్నం వద్ద నివాళులర్పించారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమంలో నేతలంతా పాల్గొన్నారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సందేశాలను, బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ వీడియో సందేశం పంపారు. నోబెల్ బహుమతి గ్రహీత, ఆర్థికవేత్త అభిజిత్ బెనర్జీ, ఆర్థికవేత్తలు అమియా బాగ్చి, ప్రభాత్ పట్నాయక్, జర్నలిస్టు పి సాయినాథ్ సందేశాలను పంపారు.

'లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణలో సవాళ్లు' అనే అంశంపై జరిగిన సదస్సులో సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మాట్లాడారు. లౌకిక ప్రజాస్వామ్య భారతదేశాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. "జ్యోతిబసు కలలుగన్న భారతదేశానికి వ్యతిరేకంగా దేశం నడుస్తోంది. ఈ నెల 22న సంఘ్ పరివార్ స్వతంత్ర భారత చరిత్రలో చక్రం తిప్పే ప్రయత్నం చేస్తుంది. రామ మందిరాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటుంది. ప్రజల విశ్వాసాలతో రాజకీయం చేస్తుంది. ఇది రాజ్యాంగానికి పూర్తిగా వ్యతిరేకం. రాజకీయ ప్రయోజనాలే లక్ష్యంగా మిగతా 7లో

సామాజిక న్యాయానికి ప్రతీక డాక్టర్ బిఆర్ అంబేద్కర్

- 19న సిఎం చేతుల మీదుగా విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సామాజిక న్యాయానికి ప్రతీకైన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చారిత్రక ప్రదేశమైన విజయవాడ స్వరాజ్‌మైదాన్‌లో ఈనెల19న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించనున్నారు. అంబేద్కర్ స్మృతి వనం, విగ్రహం ప్రారంభోత్సవాన్ని ప్రభుత్వం పండుగలా నిర్వహిస్తోంది. సామాజిక సమతా సంకల్పం పేరుతో ఈనెల మొదటి వరం నుంచి గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

18.81 ఎకరాల్లో రూ. 404.31 కోట్లతో నిర్మాణాలు

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ (స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టీస్) పేరుతో చేపట్టిన ప్రాజెక్ట్‌ను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టగా, నోడల్ ఏజెన్సీగా సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ వ్యవహరిస్తోంది. ఎగ్జాక్యూటివ్ ఏజెన్సీగా ఎపి ఇండస్ట్రీస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్, కాంట్రాక్టర్ గా హైదరాబాద్‌కు చెందిన కెపిసి ప్రాజెక్ట్స్ లిమిటెడ్ వ్యవహరిస్తోంది. డిజైన్స్ నోయిడాకు చెందిన డిజైన్ అసోసియేట్స్ వ్యవహరిస్తున్న ఈ ప్రాజెక్ట్‌కు ప్రభుత్వం రూ.404.35కోట్లు అంచనా వేసింది. మొత్తం 18.81 ఎకరాల స్థలాన్ని ఇందుకోసం కేటాయించింది. 85 అడుగుల ఎత్తులో కాంక్రీట్ పీఠం, కోర్ గోడపై 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 125 అడుగుల విగ్రహంలో స్టీల్‌ఫ్రేమింగ్, కాంస్య క్లాడింగ్‌తో తయారు చేయబడుతుంది. ఇది పూర్తిగా దేశంలో తయారు చేయబడింది. ఇది 400 ఎంటి స్టెయిన్‌లెస్ స్టీల్ మరియు 120 ఎంటి కాంస్యంతో తయారు చేయబడింది.

బౌద్ధ శిల్పకళ

విగ్రహం పీఠం జీప్లస్ 2ఐసోసెల్స్ ట్రాపెజియం ఆకారంలో ఆర్‌సిసి ఫ్రేమ్డ్ స్ట్రక్చర్, దాని ఆకృతిముగింపు ఒకేవిధంగా ఉంటుంది. భవనం నిర్మాణం పైల్ పౌండేషన్‌తో మిగతా 7లో

విజయవాడలోని స్వరాజ్య మైదానంలో ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న అంబేద్కర్ మహాశిల్పం

ఫొటో : టివి రమణ

దేశానికే తలమానికం : జగన్

విజయవాడలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం రాష్ట్రానికే కాదు.. దేశానికే తలమానికమని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్వీట్ చేశారు. స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టీస్, ఇది సామాజిక న్యాయ మహాశిల్పమన్నారు. నవరత్నాల్లో అనుసరిస్తున్న ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన ఈ విగ్రహావిష్కరణకు ఈనెల 19న అందరూ స్వచ్ఛందంగా తరలి రావాలని సిఎం పిలుపునిచ్చారు. మన సమాజగతిని, సమతా బావాల వైపు మరల్చడానికి , సంఘ సంస్కరణకు , పెత్తందారి భావాల మీద తిరుగుబాటుకు రాజ్యాధికారంలో పేదల స్థానాన్ని సుస్థిరం చేసేందుకు నిరంతరం స్ఫూర్తినిస్తుందని సిఎం పేర్కొన్నారు.

ఈ నెల 21 నుంచి లెనిన్ శతవర్ధంతి సభలు

జయప్రదం చేయాలని సిపిఎం పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శ్రామికవర్గ విప్లవనేత, 20వ శతాబ్దపు గొప్ప మార్క్సిస్టు మేధావి విఐ లెనిన్ శత వర్ధంతి సభలు ఈ నెల 21నుంచి ప్రారంభం కానున్నాయని సిపిఎం రాష్ట్ర కమిటీ వెల్లడించింది. ఏడాది పొడవునా వివిధ రకాల కార్యక్రమాలు జరుగుతాయని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

21వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా వర్ధంతి సభలు జరపాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు అభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రగతిశీలవాదులు అందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని నివాళి అర్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచంలోనే మొట్టమొదటి శ్రామికవర్గ రాజ్యం సోవియట్ యూనియన్‌ను సాధించిన ఘనత లెనిన్ నాయకత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు. కష్టపడి సంపద సృష్టించే వర్గాలు రైతులు, కూలీలు, కార్మికులు, మధ్యతరగతి ఉద్యోగులు, వృత్తిదారులు తదితరులకే సంపదపై అధికారం ఉండాలని, అలాంటి వారికే రాజ్యాధికారం కావాలని ఆయన పోరాడారని వివరించారు. అసమానతలు లేని సోషలిస్టు సమాజ నిర్మాణానికి పునాదాలు వేశారని తెలిపారు. అమానుషమైన పెట్టుబడిదారీ దోపిడీకి విరుగుడు సోషలిజమేనని లెనిన్ ఆచరణలో రుజువు చేశారని పేర్కొన్నారు. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకరణ దశలో ప్రజల సంపద కార్పొరేట్ పాలవుతున్న కాలంలో లెనిన్ ఆవశ్యకత మరింత పెరిగిందని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమాన్ని లెనిన్ గట్టిగా బలపరిచారని వివరించారు. సామాజిక అణిచివేతలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆనాటి సామాజిక ఉద్యమాలను లెనిన్ ప్రత్యేకంగా గమనలోకి తీసుకున్నారని తెలిపారు. ఇంతదూర దృష్టి కలిగిన మహానాయకుడు శతవర్ధంతిని జరుపుకోవడం అందరి బాధ్యత అని సూచించారు. యువత బంగారు భవిష్యత్తుకు దారీ చూపే భారతదేశ అభ్యున్నతికి లెనిన్ సిద్ధాంతం మార్గదర్శకం అవుతుందని తెలిపారు. ప్రజలందరూ ఈ సందర్భంగా జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నాలుగో జాబితాపై కసరత్తు

- తాడేపల్లికి క్యూకట్టిన ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రానున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బరిలో వుండే అభ్యర్థులను ఎంపిక చేసేందుకు తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో కసరత్తు కొనసాగుతోంది. ఇప్పటికే 59 స్థానాలకు మూడు విడతలుగా జాబితాలను విడుదల చేసిన వైసిపి అధిష్టానం నాలుగో జాబితా కోసం సంప్రదింపులు జరుపుతోంది. ఈ మేరకు బుధవారం పలువురు ఎమ్మెల్యేలను తాడేపల్లికి పిలిపించి చర్చలు జరిపారు. తాడేపల్లికి వచ్చిన ప్రజాప్రతినిధులు, నాయకులతో ముఖ్యమంత్రి కార్యదర్శి ధనుంజయరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చర్చించారు. విజయనగరం జిల్లా ఎస్ కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి తదితరులు తాడేపల్లికి వచ్చి మంతనాలు జరిపారు. అలాగే ప్రకాశం జిల్లాకు చెందిన బాలినేని శ్రీనివాసరెడ్డి వచ్చి భేటి అయ్యారు. ఒంగోలు ఎంపి అభ్యర్థిత్వంపై ప్రధానంగా చర్చించినట్లు తెలిసింది. ఈ స్థానంలో మాగుంట శ్రీనివాసులు రెడ్డికి టికెట్ ఇవ్వాల్సిందేనని బాలినేని పట్టుబడుతున్న నేపథ్యంలో ఈ భేటీ చర్చనీయాంశం అయ్యింది. ఈ నెల 19న విజయవాడలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ తర్వాత నాలుగో విడత అభ్యర్థుల జాబితా విడుదల చేసేవీలుంది.

కేరళ పాఠ్యపుస్తకాల్లో రాజ్యాంగ పీఠికకు చోటు

ఎల్‌డిఎఫ్ ప్రభుత్వ నిర్ణయం

తిరువనంతపురం : రాజ్యాంగ పీఠికను స్కూలు పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని కేరళలో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇదొక అపూర్వమైన విషయం. సవరించిన స్కూలు పాఠ్యపుస్తకాల్లో దేశ రాజ్యాంగ పీఠిక చేర్చనున్నారు. పిల్లల మనసులోకి రాజ్యాంగ విలువలను పాదుకొల్పేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఒకటవ తరగతి నుండి 10వ తరగతి వరకు పాఠ్యపుస్తకాల్లో దీన్ని చేర్చాలని సిపిఎం నేతృత్వంలోని వామపక్ష ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికార వర్గాలు బుధవారం తెలిపాయి. రాష్ట్ర సిలబస్ కమిటీ ఛైర్మన్ కూడా అయిన విద్యా శాఖ మంత్రి వి.శివన్‌కుట్టి ఈ కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. 1, 3, 5, 7, 9 తరగతులకు 173 కొత్త పాఠ్యపుస్తకాలను రాష్ట్ర సిలబస్ సారధ్య కమిటీ ఇటీవల ఆమోదించింది. దశాబ్ద కాలం తర్వాత పాఠ్యపుస్తకాల సిలబస్‌లో సంస్కరణలు తీసుకురావడంలో భాగంగా ఈ చర్య తీసుకున్నారు. రాజ్యాంగ విలువలను పరిరక్షించేలా సంస్కరణలు తీసుకొస్తామని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం మొదటనుండి చెబుతోందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణా మండలి (ఎస్‌సిఇఆర్‌టి) డైరెక్టర్ జయప్రకాష్ ఆర్.కె. మాట్లాడుతూ, అనేక ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాల్లో ఇప్పటికే రాజ్యాంగ పీఠిక వుందని, కేరళలో ఇలాంటి చర్య తీసుకోవడం ఇదే ప్రథమమని తెలిపారు. టీచర్ల శిక్షణలో కూడా దీన్ని భాగం చేయనున్నట్లు చెప్పారు. అప్పుడు ఉపాధ్యాయులు, విద్యార్థులు రాజ్యాంగ పీఠిక ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి దోహదపడుతుందన్నారు. పాఠ్యపుస్తకం ఏ మీడియం అయితే పీఠిక కూడా అదే భాషలో వుంటుందన్నారు. రాజ్యాంగం, విలువలపై దేశంలో విస్తృతంగా చర్చ జరుగుతున్న సమయంలో ఇటువంటి చర్య తీసుకోవడం వల్ల పిల్లల్లో చిన్ననాటి నుండే దీని ప్రాముఖ్యతను తెలుసుకోవడానికి దోహదపడుతుందన్నారు.



పవార్

లాలూప్రసాద్

అయోధ్య వెళ్లం

- పవార్, లాలూప్రసాద్

న్యూఢిల్లీ : అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావడం లేదని ఎన్‌సిపి అధినేత శరద్ పవార్, ఆర్‌జెడి అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ ప్రకటించారు. అయోధ్యలో పవిత్రోత్సవం తర్వాత దర్శనానికి వస్తానని పవార్ రామాలయం ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్‌కు పంపిన లేఖలో పేర్కొన్నారు.

మీడియాతో మాట్లాడిన లాలూ ప్రసాద్ యాదవ్.. రామమందిరం ప్రారంభోత్సవానికి తాను వెళ్లడం లేదన్నారు. అదే సమయంలో బీహార్‌లో అఖిలపక్షం మధ్య సీట్ల చర్చలు సాగుతున్నాయని తెలిపారు. ఒక అవగాహనకు రావడానికి కొంత సమయం పడుతుందని చెప్పారు.

బిల్లులు ఇంకెప్పుడు చెల్లిస్తారో!

- ఎన్‌టిఆర్ గృహ పథకం కింద లక్షలాది మందికి ఇళ్లు
- ఆరేళ్లుగా అందని బిల్లులు
- రెండుసార్లు తనిఖీలు చేసినా తేల్చని వైసిపి ప్రభుత్వం

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

గత టిడిపి ప్రభుత్వ హయాంలో గృహాలు మంజూరైన వారు బిల్లుల కోసం నేటికీ ఎదురు చేస్తున్నారు. ఇళ్లు నిర్మించి ఆరేడు సంవత్సరాలు కావస్తున్నా బిల్లులు రాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు చవిచూస్తున్నారు. ఇంటి నిర్మాణానికి చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక సతమతమవుతున్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని తనిఖీ చేసి డబ్బులు ఇస్తామని ప్రకటించినా, ఇప్పటివరకు వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయలేదు. రెండు ప్రభుత్వాల తీరుతో గృహ నిర్మాణ లబ్ధిదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2017-19 కాలంలో ఎన్‌టిఆర్ గృహ నిర్మాణ పథకం కింద సుమారు నాలుగు లక్షల మందికి గృహాలు మంజూరయ్యాయి. వీటిలో 1.50 లక్షల స్కీమ్ ఒకటి కాగా, మరొకటి రూ.రెండు లక్షల పథకం. వాటిలో ఇళ్లు మంజూరై ఒక్క రూపాయి కూడా రానివారు, కొంతమేర డబ్బులు వచ్చిన వారు ఉన్నారు. ఇళ్లు పూర్తయిన వాటికి బిల్లులు చెల్లిస్తామని అప్పటి ప్రభుత్వం చెప్పడం, అప్పటికి ఇంకా ఎవరూ ఇళ్లను పూర్తి చేయలేకపోవడంతో లబ్ధిదారుల ఖాతాల్లో పూర్తి స్థాయిలో డబ్బులు జమ చేయలేదు. లబ్ధిదారులు తమ సొంత డబ్బులతో పునాదులు, రూఫ్ లెవల్ పనుల వరకు చేపట్టారు. ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో ఇంటి నిర్మాణ పనులు మధ్యలో ఆపేశారు. వారిలో కొందరికి పునాదులకు రూ.10 వేలు, 15 సిమెంట్ బస్తాలు ప్రభుత్వం ఇచ్చింది. వారు పునాదులు మిగతా 2లో

బూర్జ మండలం వావంలో పునాదులతో ఆపేసిన ఇల్లు

ఫిబ్రవరి తొలివారంలోనే బడ్జెట్!

- రెండుమూడ్రోజులే అసెంబ్లీ సమావేశాలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర శాసనసభ వార్షిక బడ్జెట్ సమావేశాలను వచ్చే ఫిబ్రవరి నెల తొలి వారంలోనే నిర్వహించేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఎన్నికల ప్రచారానికి అడ్డంకులు లేకుండా ఈ సమావేశాలు ఉండేలా రెండుమూడ్రోజులే నిర్వహించనున్నారు. ఈ మేరకు ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వద్ద చర్చలు జరిగాయి. కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటినే ప్రవేశపెట్టనున్నారు. ఈ బడ్జెట్ ప్రవేశపెట్టిన కొద్ది రోజుల్లోనే శాసనసభ, శాసనమండలిని సమావేశపరిచి రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. ఓట్ ఆన్ అక్కౌంట్ విధానంలో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో భాగంగా తొలి రోజు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. మరుసటి రోజు బడ్జెట్‌ను ప్రవేశపెట్టి..నామమాత్రపు చర్చతో మూడో రోజు బడ్జెట్‌ను ఆమోదింపజేస్తారు. అయితే అనేక మంది వైసిపి ఎమ్మెల్యేలను ప్రస్తుత సిట్టింగ్ స్థానాల్లో కాకుండా వేరే నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జీలుగా మార్చడం, కొందరికి సీటు నిరాకరించిన నేపథ్యంలో అధికార పార్టీలో కొంచెం గందరగోళం నెలకొంది. ఈ కారణంగా అసెంబ్లీ సమావేశాలకు ఎంతమంది ఎమ్మెల్యేలు వస్తారనేదానిపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రతిపక్ష టిడిపి సభ్యులు కూడా సభకు వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో రెండుమూడ్రోజుల్లోనే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను ముగించేవీలుంది.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

ఫైబర్ నెట్ కేసులో సుప్రీంకోర్టు విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఫైబర్ నెట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్‌పై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఈ కేసు బుధవారం విచారణకు రాగా, ధర్మాసనం కూర్చోవడం లేదని, అందువల్ల మరో రోజు విచారణ చేపడుతామని, తేదీని వెల్లడిస్తామని జస్టిస్ అనిరుద్ధ బోస్ వెల్లడించారు. ఫైబర్ నెట్ కేసులో తన సన్నిహితులకు కాంట్రాక్ట్ ఇచ్చారని, ఈ వ్యవహారంలో రూ.వందల కోట్ల మేర కుంభకోణం జరిగిందని ఆరోపిస్తూ చంద్రబాబుపై సిఐడి కేసు నమోదు చేసిన సంగతి విదితమే. ఈ కేసులో చంద్రబాబు ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా..ముందస్తు బెయిల్ ఇచ్చేం దుకు కోర్టు నిరాకరించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై బుధవారం జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం త్రివేదీతో కూడిన ధర్మాసనం విచారణ జరపవలసి ఉండగా, విచారణను వాయిదా వేసింది.

సిఎం కోర్టుకొచ్చి సాక్ష్యం చెప్పాలి

- జగన్‌పై హత్యాయత్నం కేసు నిందితుడి కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి - విజయవాడ

వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం కేసులో ముఖ్యమంత్రి కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పాలని, ఎన్‌ఒసి అయినా ఇవ్వాలని ఆ కేసులో నిందితుడు శ్రీనివాసరావు తల్లి, సోదరుడు సావిత్రి, సుబ్బరాజు కోరారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో న్యాయవాది సలీమ్‌తో కలిసి వారు బుధవారం మీడియాతో మాట్లాడారు. తన సోదరుడు శ్రీనివాసరావును విడిపించి తమ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని సుబ్బరాజు విజ్ఞప్తి చేశారు. సిఎం జగన్‌పై హత్యాయత్నం కేసుతో శ్రీనివాసరావుకు ఎటువంటి సంబంధంలేని, ఐదేళ్లుగా జైలు శిక్ష అనుభవిస్తున్నాడని తెలిపారు. ఈ నేపథ్యంలో తన సోదరుడు జైలులోనే నిరవధిక నిరాహారదీక్షకు దిగుతున్నట్లు తమకు చెప్పారని సుబ్బరాజు పేర్కొన్నారు. తన సోదరుడికి మద్దతుగా గురువారం విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామిని దర్శించుకున్న అనంతరం కుటుంబ సభ్యులుగా నిరవధిక నిరాహారదీక్షకు దిగుతామని చెప్పారు. తన తల్లి సావిత్రమ్మ తీవ్రమైన క్షోభ అనుభవిస్తోందన్నారు. కేవలం తాము దళితులమైనందునే కోర్టులు, న్యాయమూర్తులు న్యాయం వైపు నిలబడటం లేదని విమర్శించారు. తల్లి సావిత్రమ్మ మాట్లాడుతూ తమకు న్యాయం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి తమ జిల్లాకు వస్తే ఒక రోజు ముందే తమను నిర్బంధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

షోకాజ్ నోటీసులతో భయపెట్టలేరు

అధికారులకు వివరణ ఇచ్చిన అంగన్‌వాడీలు • రాష్ట్ర వ్యాప్తంగా 37వ రోజుకు చేరిన సమ్మె

ప్రజాశక్తి-యంత్రాంగం

పాదయాత్ర సమయంలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె బుధవారం నాటికి 37వ రోజుకు చేరింది. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ అంగన్‌వాడీలు వివిధ రూపాల్లో నిరసనలు కొనసాగించారు. ఐసిడిఎస్, సిడిపిఒ కార్యాలయాలను ముట్టడించారు. విధుల్లో చేరాలని ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసులకు ఐక్యంగా వివరణ ఇచ్చారు. చట్ట ప్రకారమే సమ్మె చేస్తున్నామని, సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించబోమని సమాధానం ఇచ్చారు. భిక్షాటనలు, ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు. పలుచోట్ల సంతకాల సేకరణ చేపట్టారు. షోకాజ్ నోటీసులతో భయపెట్టలేరని, తమ సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ప్రకాశం జిల్లా కనిగిరిలో అంగన్‌వాడీలకు మద్దతుగా యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడకపోతే భారీ మూల్యం తప్పదని హెచ్చరించారు. పశ్చిమగోదావరి జిల్లా ప్రత్తిపాడు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసులను ఐసిడిఎస్ కార్యాలయ అధికారికి అందజేశారు. తణుకులో ర్యాలీ నిర్వహించి, సిడిపిఒ కార్యాలయంలో షోకాజ్ నోటీసులకు సమాధానం ఇచ్చారు. యలమంచిలిలో సంతకాలు సేకరించారు. ఏలూరులో ర్యాలీ నిర్వహించి, ఐసిడిఎస్

నెల్లూరులో అంగన్‌వాడీలకు మద్దతుగా దీక్షలో కూర్చొన్న చిన్నారులు

రాజమహేంద్రవరంలో ఐసిడిఎస్ కార్యాలయం గోడలకు రిప్లయ్ పత్రాలను అంటిస్తున్న అంగన్‌వాడీలు

ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం సంతకాలు సేకరించారు. భీమడోలులో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కైకలూరులో సిడిపిఒ కార్యాలయాన్ని ముట్టడించారు. బుట్టాయగూడెం, కొయ్యలగూడెం, చింతలపూడిలో సమ్మె శిబిరం నుంచి ఐసిడిఎస్ కార్యాలయానికి ప్రదర్శనగా వెళ్లి షోకాజ్ నోటీసులకు సమాధానం ఇచ్చారు. కలిదిండిలో ర్యాలీ చేశారు. విశాఖలో షోకాజ్ నోటీసులకు సమాధానాలు రాసి ర్యాలీగా ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయానికి చేరుకున్నారు. పెందుర్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద షోకాజ్ నోటీసులతో మానవహారం, ఆందోళన చేపట్టారు. అనకాపల్లి జిల్లా మునగపాక, రాంబిల్లి మండల కేంద్రాల్లో ఆకులు నోటిలో పెట్టుకొని నిరసన తెలిపారు. కశింకోట, సబ్బవరంలో నిరసన ప్రదర్శన చేశారు. అల్లూరి జిల్లా పాడేరులో ర్యాలీ, డుంబ్రిగుడలో ఆందోళన చేశారు. విఆర్.పురం మండలం సున్నంవారిగూడెం, చిన్నమట్టపల్లి గ్రామాల్లో భిక్షాటనతో నిరసన తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీలు ఇచ్చిన రిప్లయ్ నోటీసులను అధికారులు తీసుకోకుండా తిరస్కరించడంతో కార్యాలయం గోడలకు రిప్లయ్ నోటీసులు అంటించారు. కోనసీమ జిల్లా రామచంద్రపురంలో సంతకాల సేకరణ చేపట్టారు. కడప కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టి, ర్యాలీగా సిడిపిఒ కార్యాలయానికి చేరుకుని షోకాజ్ నోటీసుకు సమాధాన పత్రాలు అందజేశారు. అన్నమయ్య కలెక్టరేట్ వద్ద రిలే దీక్షలు కొనసాగించారు. నంద్యాల, కర్నూలు జిల్లాల్లో సంతకాల సేకరణ చేపట్టారు. కర్నూలు ధర్నాచౌక్‌లో సంతకాల సేకరణను గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ ప్రారంభించారు. అనంతపురం కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీలు వంటావార్పు చేశారు. శ్రీ సత్యసాయి జిల్లాలో నిరసన దీక్షలను కొనసాగించారు. శ్రీకాకుళంలో సమ్మె శిబిరం వద్ద పొర్లు దండాలు పెడుతూ, ఇచ్ఛాపురంలో ఎండలోనే కూర్చొని నిరసన తెలిపారు. సరుబుజ్జిలిలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. నెల్లూరులో అంగన్‌వాడీల సమ్మెకు చిన్నారులు మద్దతు తెలిపారు. మెడలో పూలమాల వేసుకొని సమ్మె శిబిరంలో కూర్చున్నారు. జగన్ మామయ్య.. మా తల్లుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో సమ్మెను కొనసాగించారు. అధికారులు ఇచ్చిన షోకాజ్ నోటీసులకు వివరణ ఇచ్చారు. గుంటూరు కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరంలో ఎఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.రాధాకష్ణమూర్తి మాట్లాడుతూ రెండు నెలల్లో ఎన్నికలు జరుగుతుండగా జులైలో వేతనాలు పెంచుతామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా వత్సవాయిలో సంతకాల సేకరణ చేపట్టారు. నందిగామలో ధర్నా చేశారు. కృష్ణా జిల్లాలో సమ్మెను కొనసాగించారు.

జూన్‌లో పెంచుతాం... ఎంత అనేది చెప్పలేం

- 'ప్రజాశక్తి'తో మంత్రి బొత్స

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

అంగన్‌వాడీలకు వచ్చే జూన్‌లో వేతనం పెంచుతామని, అయితే, ఎంత పెంచుతామనేది చెప్పబోమని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. వచ్చే జూన్‌లో సమీక్ష చేసి అప్పటి పరిస్థితులకు అనుగుణంగా పెంచాలన్నదే ప్రభుత్వ ఆలోచనని చెప్పారు. 'వెయ్యే కాదు... పరిస్థితిని బట్టి రూ.2 వేలు లేదా రూ.3 వేలైనా పెంచుతాం' అంటూ మెరకముడిదాం మండలం సోమలింగాపురంలో తనను కలిసిన అంగన్‌వాడీలతో మంగళవారం ఆయన చెప్పిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో మంత్రి బొత్స బుధవారం తనను కలిసిన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ వేతనాలు పెంచడం ప్రభుత్వానికి పెద్ద కష్టమేమీ కాదని, అయితే, ఇప్పుడు పెంచితే ఇతర ఉద్యోగులు కూడా వచ్చి ప్రభుత్వంపై పడతారని అన్నారు. ఇప్పుడు వెయ్యి రూపాయలు పెంచితే అంగన్‌వాడీలు మమ్మల్ని మర్చిపోతారు. అందుకే ఎన్నికల తర్వాత పెంపుదల ఉంటుందని మంత్రి నర్మగర్భంగా చెప్పారు. ఎన్నికలకు ముందు వేతనాలు పెంచడం సంప్రదాయం కాదని అన్నారు. తమ ప్రభుత్వం చంద్రబాబు మాదిరిగా ఎన్నికలు ముందు ఆశ చూపించే రకం కాదని చెప్పారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకులు తమ దృష్టికి తీసుకొచ్చిన 12 సమస్యలకు పరిష్కారం చూపామని, మిగిలిన వేతనాల పెంపు డిమాండ్ కూడా సమంజసమేనని, అందుకే దాన్ని కూడా పరిష్కరించేందుకు హామీ ఇస్తున్నామని అన్నారు.

అంగన్‌వాడీలకు తక్షణం జీతాలు పెంచాల్సిందే

- మంత్రి బొత్స వ్యాఖ్యలు సరికాదు : సుబ్బరావమ్మ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంగన్‌వాడీలకు తక్షణం జీతాలు పెంచాల్సిందేనని, ఆకలి బాధతో అల్లాడుతున్న కార్మికులకు వేతనాలు పెంచితే ప్రభుత్వానికి ఎటువంటి నష్టం వాటిల్లదని అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారుసాల సుబ్బరావమ్మ పేర్కొన్నారు. ఒకరికి జీతాలు పెంచితే మిగిలిన వారికి జీతాలు పెంచాల్సి వస్తుందని అందుకే పెంచడం లేదని మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించడం కరెక్ట్ కాదన్నారు. ఏ శాఖ కార్మికులైనా తాము పడే శ్రమకు వేతనం పెంచాలంటున్నారే తప్ప గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. జూన్‌లో పెంచితే..అప్పుడైనా మిగతావారు అడుగుతారు కదా! కాబట్టి ఆ వాదనలో పసలేదన్నారు. ప్రభుత్వ పరంగా ఆలోచించకుండా పార్టీ పరంగా ఆలోచిస్తున్నట్టున్నదని ఆమె పేర్కొన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాలను పక్కన పెట్టి అంగన్వాడీల జీతాలు ఎంత పెంచుతారో? ఎప్పటిలోగా ఇస్తారో స్పష్టంగా చెప్పాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ జీతాలు పెంచకపోతే తాము కూడా ప్రత్యామ్నాయాల వైపు చూడాల్సి వస్తుందని ఆమె తెలిపారు. ప్రభుత్వం తక్షణమే జీతాల పెంపుపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

బ్రహ్మసాగర్ భద్రత గాలికి!

- ఆనకట్ట, గేట్ల లీకేజీలతో పొంచి ఉన్న ప్రమాదం
- ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచని వైనం
- 1.75 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు ప్రశ్నార్థకం

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

వైఎస్‌ఆర్ జిల్లాలోని బ్రహ్మసాగర్ సాగునీటి ప్రాజెక్టు భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఆనకట్ట, గేట్ల నుంచి నీరు లీకవుతోంది. మరమ్మతులకు నోచుకోకపోవడంతో ప్రమాదం పొంచి ఉంది. 1.75 లక్షల ఎకరాల ఆయకట్టుపై తీవ్ర ప్రభావం చూపుతోంది. తెలుగుగంగ ప్రాజెక్టులో అంతర్భాగంగా 2006లో ఈ ప్రాజెక్టును 17.2 టిఎంసిల సామర్థ్యంతో నిర్మించారు. ఆ తర్వాత ఈ ప్రాజెక్టు నిర్వహణను పాలకులు గాలికొదిలేశారు. వర్షాలు అనుకూలించడంతో 2012లో పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఆనకట్ట అడుగు భాగంలో 230 మీటర్ల దగ్గర లీకేజీ వెలుగులోకి వచ్చింది. మరమ్మతులకు నోచుకోకపోవడంతో గేట్ల నుంచి కూడా నీరు లీకవుతోంది. దీంతో, ఐదేళ్ల కిందట జిల్లా నీటిపారుదల శాఖ రూ.52 కోట్లతో ప్రతిపాదనలు పంపించింది. అప్పటి టిడిపి ప్రభుత్వంలో స్పందన లేకపోవడంతో ఈ ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. వైసిపి సర్కారు అధికారంలోకి వచ్చాక కేవలం గేట్ల లీకేజీలను అరికట్టడానికి రూ.1.16 కోట్లతో నాలుగు దఫాలు టెండర్లు పిలిచింది. అయితే, కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో పనులు ప్రారంభం కాలేదు. మళ్లీ 2022లో వర్షాలు అనుకూలించడంతో ప్రాజెక్టులో నీటిని పూర్తి స్థాయిలో నిల్వ చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అడుగు భాగాన లీకేజీ మళ్లీ బయటపడింది. గత ఖరీఫ్‌లో తీవ్ర వర్షాభావం నెలకొనడంతో ప్రాజెక్టులో నీటి మట్టం డెడ్ స్టోరేజీకి పడిపోయింది. ప్రస్తుతం 3.56 టిఎంసిలు మాత్రమే ఉన్నాయి. ఈ సమయంలో మరమ్మతులకు అవకాశం ఉన్నా

బ్రహ్మసాగర్ ఎడమ గేటు నుంచి కాలువలోకి లీకేజీ అవుతున్న నీరు

బ్రహ్మసాగర్ కుడి గేటు నుంచి కాలువలోకి లీకేజీ అవుతున్న నీరు

ప్రభుత్వంలో చిత్తశుద్ధి కరువైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లీకేజీల వ్యవహారాన్ని ప్రభుత్వానికి చెందిన డ్రిప్స్ గ్రూపు దృష్టికి జిల్లా నీటి పారుదల శాఖ మూడు నెలల క్రితం తీసుకెళ్లింది. ఈ గ్రూపు నిపుణుల నేటికీ పరిశీలనకు రాలేదు. ఆనకట్ట, గేట్ల లీకేజీలను అరికట్టకపోతే భవిష్యత్‌లో బ్రహ్మసాగర్ నుంచి రాయలసీమ థర్మల్ పవర్ స్టేషన్ (ఆర్‌టిపిపి)కి నీటి సరఫరా నిలిచిపోయే ప్రమాదం ఉందని నిపుణులు చేసిన హెచ్చరికలు ప్రభుత్వానికి పట్టడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే నిర్లక్ష్యం కొనసాగితే అన్నమయ్య రిజర్వాయర్ తరహాలో అనుకోని ప్రమాదం వాటిల్లితే దిగువ ప్రాంతంలోని బ్రహ్మంగారిమఠం, మైదుకూరు, బద్వేలు, కాశినాయన, పోరుమామిళ్ల, అట్లూరు తదితర మండలాల పరిధిలోని లోతట్టు గ్రామాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుత రబీ సీజన్‌లో 70 వేల ఎకరాల్లో వరి, ఉల్లి, మిర్చి, పసుపు, కంది, బొప్పాయి, చీనీ, అరటి వంటి పంటలు సాగవుతున్నాయి. ఆయకట్టు భూములకు సాగు నీటిపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

మరమ్మతులకు నిధులు ఇవ్వాలి

బ్రహ్మసాగర్ మరమ్మతులకు నిధులు ఇవ్వకపోవడం వల్లే లీకేజీలు కొనసాగుతున్నాయి. టిడిపి హయాం నుంచి నేటి వరకు ఆనకట్ట లీకేజీ అరికట్టడానికి పూర్తి స్థాయిలో ప్రయత్నాలు చేయలేదు. ఎటువంటి పురోగతీ లేకుండాపోయింది.

- జి.శివకుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, బి.మఠం

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం

డ్రిప్స్ గ్రూపులోని ఇంజనీరింగ్ నిపుణుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రధాన ఆనకట్ట లీకేజీ మరమ్మతు పనులకు రూ.52 కోట్లతో, కుడి, ఎడమ గేట్ల మరమ్మతులకు రూ.1.16 కోట్లతో ప్రతిపాదనలు పంపాం. గేట్ల లీకేజీ మరమ్మతులకు నాలుగేళ్లలో నాలుగుసార్లు టెండర్లు పిలిచాం. కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. డ్రిప్స్ గ్రూపు నిపుణుల సూచనల మేరకు మరమ్మతు పనులు చేపడతాం.

- డి.వెంకటరామయ్య, ఎస్ఇ, తెలుగుగంగ ప్రాజెక్టు, కడప

సత్వరమే లీకేజీలను అరికట్టాలి

బ్రహ్మసాగర్ రిజర్వాయర్ లీకేజీని తక్షణమే అరికట్టాలి. లీకేజీల కారణంగా పూర్తి స్థాయిలో ఆయకట్టుకు నీరందడం లేదు. పంట కాల్వలు పెండింగ్‌లో ఉన్నాయి. కాల్వల్లో కంప చెట్ల మొలవడంతో చివరి ఆయకట్టు వరకు నీరందడం పరిస్థితి.

- లంకల వీరకృష్ణ, రైతు, బి.మఠం.

సమతా సంకల్ప సభ పోస్టర్ ఆవిష్కరణ

- జయప్రదం చేయాలని విజయసాయిరెడ్డి పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జరగనున్న సామాజిక సమతా సంకల్ప సభను జయప్రదం చేయాలని వైసిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో సంకల్పసభ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆదిమూలం సురేష్, మేరుగ నాగార్జున, ఎంపి నందిగం సురేష్, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్, నాయకులు జూపూడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విజయసాయి మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం సమసమాజ నిర్మాణ లక్ష్యంగా రూపొందించారని తెలిపారు. అంబేద్కర్ వారసత్వాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. దేశంలో మూడో అతిపెద్దది అయిన స్వరాజ్ మైదానంలోని అంబేద్కర్ విగ్రహాన్ని ఈ నెల 19న సిఎం ఆవిష్కరిస్తారని, అనంతరం సామాజిక సమతా సంకల్ప సభ జరుగుతుందని విజయసాయి చెప్పారు.



సంకల్ప సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విజయసాయిరెడ్డి

విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయాలి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయాలని, జిందాల్ సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు ఎన్.రామారావు డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖలోని కూర్మన్నపాలెంలో చేపట్టిన దీక్షలు బుధవారంనాటికి 1070వ రోజుకు చేరాయి. ఈ దీక్షలో స్టీల్‌ప్లాంట్ ట్రాఫిక్ విభాగం కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ.. విశాఖ ఉక్కులో పూర్తి సామర్థ్యంతో కూడిన ఉత్పత్తిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై ఈ నెల 20న జరిగే ఎన్‌జెసిఎస్ సమావేశంలో యాజమాన్యంపై ఒత్తిడి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ, నాయకులు పాపారావు, డిసిహెచ్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ దీక్షలో అగనంపూడికి చెందిన పలువురు అంగన్‌వాడీ వర్కర్లు కూర్చొని సంఘీభావం తెలిపారు.

మీడియాతో మాట్లాడుతున్న బివి రాఘవులు

తమ్మినేని వేగంగా కోలుకుంటున్నారు

- ఆరోగ్యంపై ఆందోళన అవసరం లేదు : బివి రాఘవులు

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వేగంగా కోలుకుంటున్నారని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు తెలిపారు. ఆయన ఆరోగ్యంపై ఎలాంటి ఆందోళనా అవసరం లేదని చెప్పారు. గుండె, కిడ్నీ, ఊపిరితిత్తుల సంబంధిత సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఎఐజి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తమ్మినేనిని బుధవారం రాఘవులు పరామర్శించారు. ఆయన ఆరోగ్యం గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో రాఘవులు మాట్లాడుతూ తమ్మినేని రెండు రోజుల్లో పూర్తిగా కోలుకుంటారని వైద్యులు చెప్తారని తెలిపారు. బిపి స్థిరంగా ఉందని, మూత్రపిండాలు, గుండె సాధారణ స్థితిలో ఉన్నాయని వివరించారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ మాట్లాడుతూ తమ్మినేని ఆరోగ్యం గురించి సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్, విజయరాఘవన్ అడిగి తెలుసుకుంటున్నారని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడారు.

ఆరోగ్య బులెటిన్ విడుదల

'తమ్మినేని వీరభద్రం ప్రాథమిక చికిత్సకు స్పందిస్తున్నారు. ఆయన ఆరోగ్యం స్థిరంగా ఉంది. కొద్దిపాటి మందుల సహాయంతో బిపి నియంత్రణలోకి వచ్చింది. మాట్లాడిస్తుంటే స్పందిస్తున్నారు. తదుపరి 24-48 గంటలు చాలా కీలకమైనవి' అని ఎఐజి ఆస్పత్రి ఆరోగ్య బులెటిన్‌లో బుధవారం వెల్లడించింది.

డిప్యూటీ సిఎం సహా పలువురి పరామర్శ

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సహా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి ఫోన్ చేసి తమ్మినేని ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎంపిలు పి.మధు, వి.హనుమంతరావు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, డిజి నరసింహారావు, పి ప్రభాకర్, మల్లు లక్ష్మి తదితరులు ఎఐజి ఆస్పత్రికి వచ్చి తమ్మినేనిని పరామర్శించారు.

నదిలో గొబ్బెమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు

వైభవంగా ఏటి పండగ

- పెన్నా నదిలో గొబ్బెమ్మల నిమజ్జనం

ప్రజాశక్తి-నెల్లూరు

సంక్రాంతి సంబరాల్లో చివరిదైన ఏటి పండుగను బుధవారం నెల్లూరు పెన్నా నది తీరంలో వైభంగా నిర్వహించారు. మహిళలు గొబ్బెమ్మలను పెన్నానదీలో నిమజ్జనం చేశారు. గొబ్బెమ్మల నిమజ్జనానికి అధిక సంఖ్యలో సందర్శకులు తరలి రావడంతో ఆ ప్రాంతం కిటకిటలాడింది. ఈ సందర్భంగా నదీ పరివాహక ప్రాంతంలో ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్, జనసేన, టిడిపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని దేవతామూర్తులను దర్శించుకొన్నారు. పెన్నానది ప్రాంతంలో సందర్శకులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

బిల్లులు ఇంకెప్పుడు చెల్లిస్తారో!

(మొదటిపేజీ తరువాయి)

వేసి ఆర్థిక ఇబ్బందుల పనులు నిలిపివేశారు. బిల్లుల కోసం ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా ప్రదక్షిణలు చేసినా ఫలితం లేకపోవడంతో మిన్నకున్నారు. గత ప్రభుత్వం సకాలంలో డబ్బులు చెల్లించకపోవడం, ఆ తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం డబ్బులు చెల్లించేందుకు తొలుత నిరాకరించడం వంటి సమస్యలతో లబ్ధిదారులకు అవస్థలే మిగిలాయి.

తనిఖీల పేరుతో హడావుడి

టిడిపి హయాంలో మంజూరైన ఇళ్లకు బిల్లులు చెల్లించేందుకు తొలుత వైసిపి ప్రభుత్వం నిరాకరించింది. లబ్ధిదారుల నుంచి ఒత్తిళ్లు, ప్రజాప్రతినిధుల వినతులను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం బిల్లులు చెల్లించేందుకు ఆ తర్వాత అంగీకరించింది. టిడిపి ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లను తనిఖీ చేయాలని నిర్ణయించింది. అర్హులను గుర్తించేందుకు 2022 డిసెంబర్‌లో గృహ నిర్మాణ శాఖ సిబ్బంది, గ్రామ, వార్డు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సర్వే చేయించింది. వారంతా అర్హులేనని అధికారులు నిర్ధారించారు. గతేడాది జూన్‌లోనూ మరోసారి పరిశీలించారు. అందులోనూ వారు అర్హులేనని తేల్చారు. అయినా, లబ్ధిదారులకు బిల్లులు మంజూరు కాలేదు.

ఇంటి కోసం అప్పు చేశాను

ఎన్‌టిఆర్ గృహ నిర్మాణ పథకం కింద నాకు 2018లో ఇల్లు మంజూరైంది. ఇంటి నిర్మాణం కోసం రూ.1.80 లక్షలు ఇస్తామని చెప్పారు. మొదటి విడతగా ఆ ఏడాది చివరిలో రూ.19,300 ఇచ్చారు. ఇంటి నిర్మాణాన్ని మధ్యలో విడిచిపెట్టలేక రూ.రెండు లక్షల అప్పు చేసి ఇంటిని పూర్తి చేశాను. బిల్లుల కోసం అధికారులను అడిగితే ఇదిగో అదిగో వస్తాయని చెప్తున్నారు.

- లీలావతి, తండ్యాంవలస (శ్రీకాకుళం జిల్లా)

వడ్డీలు కట్టలేకపోతున్నాం

ఎన్‌టిఆర్ గృహ నిర్మాణ పథకం కింద నా భార్య సుజాత పేరుతో 2017లో ఇల్లు మంజూరైంది. ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం రూ.1.80 లక్షలు చెల్లిస్తామని చెప్పడంతో నిర్మాణం ప్రారంభించాను. మొదటి విడతగా రూ.81 వేలను ఖాతాలో పడింది. ఇల్లు సగంలో ఆగిపోవడంతో ఉండడానికి ఇబ్బందులు పడ్డాం. బయట వడ్డీ వ్యాపారుల వద్ద రూ.2.50 లక్షలు అప్పు తెచ్చి ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేశాం. ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తే అప్పు తీరుద్దామనుకున్నాను. ప్రభుత్వం నుంచి డబ్బులు రాకపోవడంతో వడ్డీ భారంగా మారింది.

- పతివాడ కన్నంనాయుడు, రాపాక (శ్రీకాకుళం జిల్లా)

తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

- శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.65 కోట్లు

ప్రజాశక్తి -తిరుమల

వరుస సెలవులు కారణంగా తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. మరోవైపు ప్రభుత్వం ఈ నెల 21 వరకూ సంక్రాంతి సెలవులు పొడిగించిన నేపథ్యంలో ఈ రద్దీ మరిన్ని రోజులు కొనసాగనుంది. బుధవారం సాయంత్రం ఏడు గంటల వరకు అందిన సమాచారం మేరకు శ్రీవారిని 62 వేల మంది యాత్రికులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. యాత్రికుల రద్దీతో హుండీ కానుకలు రూ.3.65 కోట్లు సమర్పించినట్లు తెలిపారు. వైకుంఠం కాంప్లెక్స్‌లోని 23 కంపార్టుమెంట్‌లలో యాత్రికులు దర్శనానికి వేచియున్నారు. ఎస్.ఎస్.డి టోకెన్లు కలిగిన వారికి 5 గంటల సమయం పడుతుంది. టోకెన్లు లేని వారికి 14 గంటల సమయం పడుతుందని అధికారులు తెలిపారు.

దలాల్ స్ట్రీట్‌పై బేర్ పంజా

- సెన్సెక్స్ 1600 పాయింట్లు పతనం
- రూ.5 లక్షల కోట్ల సంపద ఆవిరి
- మదుపరి విలవిల
- 2022 జూన్ తర్వాత భారీ క్షీణత

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. గత ఏడాదిన్నరలో ఎప్పుడూ లేని స్థాయిలో బుధవారం దలాల్ స్ట్రీట్ భారీ నష్టాలను చవి చూసింది. పశ్చిమాసియాలో ఆందోళనకర పరిణామాలు, మళ్లీ వడ్డీ రేట్లు పెరగొచ్చనే అంచనాలతో గ్లోబల్ మార్కెట్లు డీలా పడటంతో భారత మార్కెట్లలోనూ అమ్మకాలు వెల్లువెత్తాయి. రోజంతా ఏ దశలోనూ సానుకూలత కానరాకపోగా.. తీవ్ర ఒత్తిడిలోనే కొనసాగాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ నికర లాభాలు పెరిగినప్పటికీ.. మదుపర్లను మెప్పించలేక పోయింది. మార్కెట్లలో అత్యంత ప్రధానమైన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సూచీ 8 శాతం మేర పతనం కావడం మార్కెట్లను మరింత ఒత్తిడికి గురి చేసింది. ఈ పరిణామాలతో బిఎస్‌ఇ సెన్సెక్స్ తుదకు 1628 పాయింట్లు లేదా 2.23 శాతం పతనమై 71,500.76కు దిగజారింది. ఇంతక్రితం సెషన్‌లో 73,128 వద్ద ముగిసిన సూచీ.. ఉదయం 71,999 వద్ద ప్రారంభమై.. ఇంట్రాడేలో ఏకంగా 71,429 కనిష్ట స్థాయిని తాకింది. 2022 జూన్ 13న సెన్సెక్స్ 2.64 శాతం, నిఫ్టీ 2.68 శాతం పతనమయ్యాయి. ఆ తర్వాత ఒక్క పూటలో ఈ స్థాయిలో నష్టపోవడం ఇదే తొలిసారి. ఈ దెబ్బతో ఇన్వెస్టర్లు దాదాపు రూ.5 లక్షల కోట్ల పైగా సంపదను

కోల్పోయారు. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 460.35 పాయింట్లు లేదా 2.09 శాతం నష్టంతో 21,571.95 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో హెచ్‌సిఎల్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, టిసిఎస్, నెస్లే ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ మినహా మిగిలిన అన్ని షేర్లు పతనాన్ని చవిచూశాయి.

అంతర్జాతీయంగా అమెరికా, యూరప్ మార్కెట్లు మంగళవారం నష్టాలతో ముగిశాయి. ఆ ప్రభావం బుధవారం ఆసియా పసిఫిక్ సూచీలపై తీవ్రంగా పడింది. డాలర్, క్రూడాయిల్, ఇతర కమొడిటీల ధరలు పెరగడంతో భారత దిగుమతులపై ఒత్తిడి పెరగొచ్చనే విశ్లేషణలు మరింత ప్రతికూలతను పెంచాయి. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు నష్టాలు చవి చూశాయి. బిఎస్‌ఇ స్థూల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.375 లక్షల కోట్ల నుంచి రూ.370 లక్షల కోట్లకు పతనమయ్యింది. దీంతో ఒక్క సెషన్‌లోనూ రూ.5 లక్షల కోట్ల సంపద కరిగిపోయినట్లయ్యింది. నిఫ్టీ-50లో 39 స్టాక్స్ నష్టాలు చవి చూశాయి. అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజెస్ 1.28 శాతం, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ 1.13 శాతం, టెక్ మహీంద్రా 0.95 శాతం చొప్పున అధికంగా పెరిగిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ 8.16 శాతం, టాటా స్టీల్ 3.97 శాతం, కొటాక్ మహీంద్రా బ్యాంక్ 3.76 శాతం చొప్పున అధికంగా నష్టాపోయిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. నిఫ్టీలో ఒక్క రంగం 0.64 శాతం పెరగ్గా.. బ్యాంకింగ్, విత్త సేవల సూచీలు ఏకంగా 4.28 శాతం పతనాన్ని చవి చూశాయి.

అనకాపల్లిలోని సిపిఎం కార్యాలయంలో నివాళులర్పిస్తున్న లోకనాథం తదితరులు

పేదల ఆశాజ్యోతి జ్యోతిబసు

- వర్ధంతి సభలో వక్తలు

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ (విశాఖ), అనకాపల్లి

పశ్చిమబెంగాల్ మాజీ సిఎం, సిపిఎం మొదటితరం నాయకుల్లో ఒకరైన జ్యోతిబసు పేదల ఆశాజ్యోతి అని వక్తలు కొనియాడారు. జ్యోతిబసు 14వ వర్ధంతి సభను విశాఖ జిల్లా మద్దిలపాలెంలోని సిపిఎం కార్యాలయంలోనూ, అనకాపల్లిలోని పార్టీ కార్యాలయంలోనూ నిర్వహించారు. ముందుగా జ్యోతిబసు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మద్దిలపాలెంలో సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు మాట్లాడుతూ భారతదేశంలో దోపిడీ వ్యవస్థను కూల్చి సోషలిస్టు వ్యవస్థ రావాలన్న సిద్ధాంతాన్ని నమ్మిన గొప్ప విప్లవకారుడు జ్యోతిబసు అన్నారు. పశ్చిమ బెంగాల్‌లలో 1977లో వామపక్ష ప్రభుత్వానికి ఆయన ముఖ్యమంత్రిగా నాయకత్వం వహించి పేదలకు భూమి పంపిణీ చేసిన మొట్టమొదటి రాష్ట్రంగా నిలిపారన్నారు. పేదలు పండించే పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి ప్రజలకు చౌకదుకాణాల ద్వారా చవకగా అందించేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టం చేసారని తెలిపారు. అనకాపల్లిలో సిపిఎం జిల్లా కార్యదర్శి కె లోకనాథం మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా జ్యోతిబసు వరుసగా ఐదు సార్లు పనిచేసి రికార్డు సొంతం చేసుకున్నారని తెలిపారు. 1996లో దేశ ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినా పార్టీ నిర్ణయమే శిరోధార్యమని భావించి ఆ పదవిని తిరస్కరించిన నేత అని కొనియాడారు. ఇంగ్లాండులో న్యాయశాస్త్రంలో విద్యనభ్యసించిన దశలోనే కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితుడై రాజకీయాలపై ఆసక్తి పెంచుకున్నారని తెలిపారు.

ఎయు విసిగా మరోసారి పివిజిడి ప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ (విశాఖపట్నం)

ఆంధ్ర విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టం ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ సీనియర్ అధ్యాపకులు పివిజిడి ప్రసాద్‌రెడ్డిని మరొకసారి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతిగా నియమిస్తూ బుధవారం సాయంత్రం రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఈ పదవి కాలంలో మూడేళ్లు కొనసాగుతారని ఉత్తర్వులలో పేర్కొన్నారు. ప్రసాద్‌రెడ్డి విసి పదవీకాలం గత ఏడాది నవంబర్ 26న ముగియడంతో రెక్టార్‌గా పనిచేస్తున్న ఆచార్య కె సమతను ఇన్‌ఛార్జి విసిగా నియమించారు. ప్రస్తుతం మరోసారి పివిజిడి ప్రసాదరెడ్డికి పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రసాద రెడ్డి వర్సిటీ రిజిస్ట్రార్‌గా 2008 నుంచి 2011 వరకు, రెక్టార్‌గా 2011 నుంచి 2012 వరకు పనిచేశారు. 2019 నుంచి విసిగా బాధ్యతలను నిర్వర్తించారు. ఎయు ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ సెంటర్ డైరెక్టర్‌గా, ఎయు యోగా కేంద్రం సంచాలకులుగా, ఐఎఎస్‌ఇ ప్రిన్సిపల్‌గా సేవలందించారు. విసిగా నియమితులైన ప్రసాదరెడ్డికి వర్సిటీ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

వైసిపి చాప చుట్టేయడం ఖాయం

- మాజీ ఎమ్మెల్యే యరపతినేని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వచ్చే ఎన్నికల్లో వైసిపి చాపచుట్టేయడం ఖాయమని టిడిపి మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు విమర్శించారు. గుంటూరులోని తన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో బుధవారం మాట్లాడారు. అన్ని తరగతుల ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టిన ముఖ్యమంత్రి చరిత్రలో ఎక్కడా చూడలేదన్నారు. జగన్‌ను ఇంటికి పంపేందుకు ఐదు కోట్ల మంది ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అభివృద్ధి పథంలోఉన్న రాష్ట్రాన్ని నాశనం చేశారని విమర్శించారు. భావితరాల పిల్లలకు రాజధాని ఎక్కడో చెప్పలేని దుస్థితిని కల్పించారని అన్నారు. కేవలం బటన్ నొక్కి కొంతమందికి డబ్బులు జమ చేస్తే సరిపోతుందా? రాష్ట్రంలో ప్రజా సమస్యలపై సిఎం జగన్ ఎప్పుడయినా జనంలోకి వచ్చారా అని ప్రశ్నించారు. పేదలు నిరుపేదలుగా మారారని చెప్పారు. తుపాను వల్ల నష్టపోయిన రైతులను పరామర్శించడానికి రాని దౌర్భాగ్యపు సిఎం ఎక్కడా లేరన్నారు. అమరావతిని నిర్వీర్యం చేసి విశాఖపట్నంలో రూ.500 కోట్లతో రుషికొండలో విలాసవంతమైన భవంతి అవసరమా అని ప్రశ్నించారు. నాసిరకం మద్యం అమ్మించి ఎంతో మంది ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల ఆరోగ్యాన్ని దెబ్బతీశారని ఆరోపించారు. టిటిడి డబ్బుతో జగన్ ఇంట్లో సంక్రాంతి వేడుకల సెట్టింగ్ ఎలా పెడతారని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు, మంత్రులకు అపాయిమెంట్ ఇవ్వకుండా తన కోటరి ద్వారా వారి టికెట్లు నిర్ధారిస్తున్నారని విమర్శించారు. ప్రజలను కలవకుండా వారి సమస్యలను తెలుసుకోకుండా జగన్ చేసే పరిపాలన దేశంలోనే ఒక రికార్డు అని ఎద్దేవా చేశారు.

విజయనగరం ఘటన కలచివేసింది : చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విజయనగరం జిల్లా, చిట్టంపాడుకు చెందిన గంగుల కుటుంబానికి జరిగిన దారుణం విని చలించిపోయానని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ట్విట్టర్‌లో పోస్టు చేశారు. తీవ్ర అనారోగ్యం పాలైన బాలింతను, ఆరునెలల చిన్నారిని ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు 5 కిలోమీటర్ల డోలీపై మోసుకురావాల్సి రావడం దురదృష్టకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి దుస్థితి రాకూడదనే ఉద్దేశంతో గతంలో ఫీడర్ అంబులెన్స్‌లు తెచ్చామని పేర్కొన్నారు.

ఇప్పుడు వాటిని పక్కన పడేసి గిరిజనుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. తల్లి, బిడ్డ చనిపోవడానికి కారణం ప్రభుత్వ అలసత్వం కాదా? అని ఆయన ప్రశ్నించారు. మృతదేహాన్ని తీసుకెళ్లడానికి ఒక అంబులెన్స్ కూడా ఏర్పాటు చేయలేరా? అని పేర్కొన్నారు. పుట్టెడు దుఃఖంలో భార్య మృతదేహాన్ని బైక్‌పై తీసుకెళ్లాల్సి రావడం ఎంత దయనీయం? ఎంత బాధాకరం? గిరిజనులకు ఎందుకీ దుస్థితి? అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ఘటనపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆ గిరిజన కుటుంబాన్ని ఆదుకోవాలని, చిట్టంపాడుకు రోడ్డు నిర్మాణం సత్వరం చేపట్టాలని కోరారు. గంగులు ఎదుర్కొన్న సంఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మరో ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీకాకుళంలో ఐసిఐసిఐ బ్యాంక్ శాఖ ఏర్పాటు

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో ఐసిఐసిఐ బ్యాంక్ తమ నూతన శాఖను ఏర్పాటు చేసింది. నగరంలో తమకు ఇది మొదటి శాఖ కాగా జిల్లాలో ఆరవ శాఖ అని ఐసిఐసిఐ బ్యాంక్ తెలిపింది. ఇక్కడ వినియోగదారులు 24 గంటలూ నగదు డిపాజిట్, ఉపసంహరణ సేవలను పొందవచ్చని పేర్కొంది. తమ బ్యాంక్‌కు రాష్ట్రంలో 235 శాఖలు, 495 ఎటిఎం కేంద్రాలున్నాయని తెలిపింది.

షీల్డ్‌లను అందుకుంటున్న వాల్తేరు డిఆర్ఎం సౌరభ్‌ప్రసాద్

వాల్తేర్ డివిజన్‌కు 5 సమర్ధత అవార్డులు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ (విశాఖపట్నం)

ఈస్ట్ కోస్ట్ రైల్వే ఆధ్వర్యాన బుధవారం భువనేశ్వర్‌లో నిర్వహించిన 68వ రైల్వే వీక్ అవార్డుల కార్యక్రమంలో వాల్తేర్ డివిజన్ బృందం ఐదు సమర్థతా అవార్డులను సాధించింది. వాల్తేరు డివిజన్ 2023లో 'బెస్ట్ క్లీన్ స్టేషన్ (మేజర్ స్టేషన్ కేటగిరీ), ఎలక్ట్రికల్, సిగ్నల్ అండ్ టెలికాం, ఖుర్దా రోడ్‌తో ఆపరేటింగ్ అండ్ సర్వే, కన్‌స్ట్రక్షన్ సహా వివిధ రంగాలలో అందించిన ఉత్తమ పనితీరుకు ఐదు సమర్థతా షీల్డ్‌లను అందుకుంది. అత్యుత్తమ పనితీరు కనబరిచిన 35 మంది ఉద్యోగులు, రెండు గ్రూపులకు, ముగ్గురు అధికారులకు మెరిట్ అవార్డులు, షీల్డులను అందజేశారు. వాల్తేరు డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ ఆయా శాఖల అధికారులతో కలిసి షీల్డ్‌లను అందుకున్నారు. ఈ సందర్భంగా ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ మనోజ్‌శర్మ మాట్లాడుతూ 2022-23లో అత్యధిక లోడింగ్ జోన్‌గా ఆవిర్భవించి భారతీయ రైల్వేలో చరిత్ర సృష్టించేందుకు అనేక మైలురాళ్లను అధిగమించడంలో దోహదపడిన ఉద్యోగులను అభినందించారు.

జనసేన, టిడిపి పొత్తుపై భగ్గుమన్న అసమ్మతి

- మూడో స్థానంలో ఉన్న నాదెండ్లకు సీటు ఇవ్వొద్దు
- తెనాలిలో ఆలపాటి అనుయాయుల భేటి

ప్రజాశక్తి-తెనాలి (గుంటూరు జిల్లా)

టిడిపి, జనసేన పొత్తులో గుంటూరు జిల్లా తెనాలి అసెంబ్లీ స్థానాన్ని మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్‌కు కేటాయిస్తూ జనసేనాని పవన్ కల్యాణ్ తీసుకున్న నిర్ణయంపై అసమ్మతి స్వరం పెరిగింది. పొత్తులో తెనాలిని టిడిపికే కేటాయించాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అనుయాయులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎన్‌విఆర్ కన్వెన్షన్‌లో తాడిబోయిన హరిప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన అత్యవసర సమావేశంలో తెనాలి అసెంబ్లీ స్థానాన్ని జనసేనకు కేటాయించడాన్ని వ్యతిరేకించారు. తెనాలి సీటు విషయంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ పున:పరిశీలించాలని కోరారు. వైసిపి వ్యతిరేక ఓటు చీలకుండా అధికార మార్పునకు కృషి చేస్తానన్న పవన్‌కల్యాణ్ దానికి అనుగుణంగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. గత ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా పోటీ చేసిన నాదెండ్ల మనోహర్‌కు కేవలం 15 వేల ఓట్లు మాత్రమే వచ్చాయని గుర్తుచేశారు. నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో సర్వే చేయించి నిర్ణయం తీసుకోవాలన్నారు. తెనాలిలో గెలుపు కోసం టిడిపికి అవకాశం ఇవ్వాలని, తెనాలి సీటు కేటాయింపు విషయంలో జనసేన, టిడిపి నాయకత్వాలు పున:పరిశీలించాలని కోరారు. సభలో నన్నపనేని సుధాకర్, వంగా సాంబిరెడ్డి, మంగమూరి యుగంధర్, పెండెల వెంకట్రావ్, కె ఏడుకొండలు, బొబ్బిళ్లపాటి ప్రసాద్, మాదల కోటేశ్వరరావు, తాడిబోయిన శ్రీనివాసరావు, చల్లా పుల్లారావు ప్రసంగించారు.

ఆలపాటికి టిక్కెట్టు ఇవ్వాలని నినాదాలు చేస్తున్న తెలుగు మహిళలు

విద్యార్థినిపై ఉపాధ్యాయుడు అత్యాచారం

- ఆలస్యంగా వెలుగులోకి
- నిందితుడిపై చర్యలు తీసుకోవాలని రాస్తారోకో

ప్రజాశక్తి- పిడుగురాళ్ల (పల్నాడు జిల్లా)

విద్యార్థినిపై ఉపాధ్యాయుడు లైంగిక దాడికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలంలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి పోలీసులకు అందిన ఫిర్యాదు ప్రకారం... బ్రాహ్మణపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు అదే పాఠశాలలోని విద్యార్థినికి జలుబు చేయగా మందులిస్తాననే పేరుతో ఈ నెల 6వ కారులో తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం కొద్ది రోజులుగా బాలికకు మల, మూత్రవిసర్జన సమస్య రావడంతో తల్లిదండ్రులు గ్రామంలోని ఆర్ఎంపి వైద్యుని వద్దకు మంగళవారం తీసుకెళ్లారు. సమస్య తీవ్రంగా ఉందని, అత్యాచారం జరిగి ఉండొచ్చని ఆర్ఎంపి చెప్పడంతో బాధిత విద్యార్థిని తల్లిదండ్రులు పిడుగురాళ్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పోలీసుల సాయంతో వైద్య పరీక్షల నిమిత్తం గుంటూరులోని జిజిహెచ్‌కు బుధవారం తీసుకెళ్లారు. విద్యార్థినిపై పలుమార్లు లైంగిక దాడి జరిగినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ విషయం తెలిసిన బాధిత బాలిక బంధువులు, గ్రామస్తులు న్యాయం కోసం స్థానిక రాష్ట్ర రహదారిపై బుధవారం రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకూ రాస్తారోకో చేశారు. టైర్లు దహనం చేస్తూ ఆందోళనకు దిగారు. సంక్రాంతి సందర్భంగా సొంతూళ్లకు వచ్చి వెళ్లే ప్రయాణికులతో తెలంగాణవైపు వెళ్తున్న వాహనాలతోపాటు ఇతర వాహనాలూ భారీగా నిలిచిపోయాయి. డిఎస్‌పి పల్లపు రాజు రాస్తారోకో వద్దకు వచ్చి ఆందోళనకారులతో మాట్లాడారు. నిందితునిపై చర్యలు తీసుకుంటామని, బాలికకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు రాస్తారోకో విరమించారు.

టైర్లు దహనం చేస్తూ రాస్తారోకో చేస్తున్న ఆందోళనకారులు

సుప్రీం తీర్పు బాబుకు చెంపపెట్టు

- ప్రభుత్వ ఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు తీర్పు మాజీ ముఖ్యమంత్రి, టిడిపి నాయకులు నారా చంద్రబాబునాయుడికి చెంపపెట్టులాంటిదని ప్రభుత్వ ఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి అన్నారు. నెల్లూరులో ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ.. చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు వ్యవహారంలో నిబంధనలు పాటించలేదని తెలిపారు. జిఒ ఎంఎస్ 4కు వ్యతిరేకంగా తప్పుడు పత్రాలు సృష్టించి రూ.371 కోట్ల ప్రజాధనం దోచేశారని ఆరోపించారు. చంద్రబాబు అరెస్ట్ విషయంలో ప్రభుత్వంపై టిడిపి చేస్తోన్న కక్ష సాధింపు చర్యలు అనే ఆరోపణలు సరికాదన్నారు. నోటీసు ఇవ్వలేదనే ఒక చిన్న సాకుచూపి చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారంటూ ప్రజల్లో తప్పుడు ప్రచారం చేశారని తెలిపారు. చంద్రబాబు పట్ల కక్ష సాధింపు లేదుకాబట్టే జైలులో ఆయనకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. కొన్ని వ్యవస్థలను అడ్డుపెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని, చట్టాలను అపహస్యం చేస్తే చివరిగా సామాన్యులు ఇబ్బంది పడతారని గుర్తు చేశారు.

సామ్‌సంగ్ ఫ్యూచర్ ఫెస్ట్ ఆఫర్లు

న్యూఢిల్లీ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ తన టెలివిజన్లపై అద్భుత ఆఫర్లను అందిస్తున్నట్లు తెలిపింది. నియో క్యూఎల్ఇడి 4కె, 8కె, క్యుఎల్ఇడి, క్రిస్టల్ 4కె యుహెచ్‌డి తదితర 55 అంగుళాల పైబడిన పెద్ద టివిలపై క్యాష్‌బ్యాక్‌ను ప్రకటించింది. ఆయా టివిలపై రూ.1,24,999 విలువ గల గెలాక్సీ ఎస్23 అల్ట్రా స్మార్ట్‌ఫోన్, రూ,37,990 విలువ చేసే వైర్‌లెస్ సౌండ్‌బార్‌లను ఉచితంగా ఇస్తోన్నట్లు పేర్కొంది.

ఎమ్మెల్యే వాసుపల్లిపై చర్యలు తీసుకోవాలి

- సీతంరాజు సుధాకర్ డిమాండ్

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)



విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌కు చెందిన రామబాణం కళాశాలలో చట్ట వ్యతిరేకంగా మద్యం, కోడి పంపిణీ జరిగిందని బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్ తెలిపారు. దీనిపై ఎక్సైజ్ పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ నగరంలోని ఒక హోటల్లో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసినా తనకు ఆ పార్టీలో తగిన ప్రాధాన్యత లభించలేదన్నారు. అందుకే ఆ పార్టీని వీడానని, త్వరలోనే మరో పార్టీలో చేరుతానని తెలిపారు. షర్మిల నాయకత్వంలోని కాంగ్రెస్‌లో చేరడంలేదని, రాష్ట్రంలో రెండే ప్రధాన పార్టీలున్నాయని, అందులో ఓ పార్టీలో చేరుతానని చెప్పారు. తనతోపాటు పలువురు కార్పొరేటర్లు, వైసిపిలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులూ చేరుతారని చెప్పారు.

నేటి నుంచి శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల ఏప్రిల్ కోటా విడుదల

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారి ఆర్జిత సేవలు, టికెట్ల దర్శన కోటాను విడుదల చేయనున్నట్లు టిటిడి తెలిపింది. ఏప్రిల్ నెలకు సంబంధించిన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళపాదపద్మారాధన ఆర్జిత సేవల ఆన్‌లైన్ లక్కీడిప్ కోసం జనవరి 18 నుండి 20వ తేదీ ఉదయం పది గంటల వరకు నమోదు చేసుకోవచ్చని పేర్కొంది. లక్కీడిప్‌లో టికెట్లు పొందినవారు 22న మధ్యాహ్నం 12 గంటలలోపు రుసుము చెల్లించి వాటిని ఖరారు చేసుకోవాల్సి సూచించింది. శ్రీవారి వార్షిక వసంతోత్సవం ఏప్రిల్ 21 నుండి 23వ తేదీ వరకు జరగనుందని తెలిపింది.

కరెన్సీల్లో కువైట్ దినార్ టాప్

- 15వ ర్యాంక్‌లో రూపాయి
- ఫోర్బ్స్ బలమైన కరెన్సీల జాబితా వెల్లడి

న్యూఢిల్లీ : ప్రపంచంలో అత్యంత బలమైన కరెన్సీల జాబితాలను ఫోర్బ్స్ విడుదల చేసింది. ఇందులో కువైటీ దినార్ అత్యధిక విలువతో అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఒక్క దినార్ విలువ భారత కరెన్సీలో రూ.270.23కు (3.25 డాలర్లు) సమానంగా ఉండటం విశేషం. 2024 జనవరి 10 నాటికి ఉన్న విలువల ఆధారంగా ఫోర్బ్స్ ఈ జాబితాను రూపొందించింది. భారత కరెన్సీ రూపాయి 15వ స్థానంలో ఉంది. ఒక్క డాలర్‌కు రూ.82.9 సమానంగా ఉంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ 5వ స్థానంలో ఉందని పాలక వర్గాలు గొప్పగా చెబుతున్నప్పటికీ రూపాయి విలువ మాత్రం రెండంకెల స్థాయి ర్యాంకింగ్‌లో ఉండటం గమనార్హం. బహ్రెయినీ దినార్ రూ.220.4 (2.65 డాలర్లు)తో రెండో స్థానంలో ఉంది. ఆ తర్వాత వరుస స్థానాల్లో ఒమన్ రియాల్ (రూ.215.84 లేదా 2.60 డాలర్లు), జోర్డాన్ దినార్ (రూ.117.10 లేదా 1.141 డాలర్లు), జిబ్రాల్టర్ పౌండ్ (రూ.105.52 లేదా 1.27 డాలర్లు), బ్రిటిష్ పౌండ్ (రూ.105.54 లేదా 1.27 డాలర్లు), కేమన్ దీవుల డాలర్ (రూ.99.76 లేదా 1.20 డాలర్లు), స్విస్ ఫ్రాంక్ (రూ.97.54 లేదా 1.17 డాలర్లు), యూరో (రూ.90.80 లేదా 1.09 డాలర్లు), అమెరికన్ డాలర్ (రూ.82.9)గా ఉన్నాయి. 1960 నుంచి కూడా కువైటీ దినార్ ప్రపంచంలోనే అత్యంత విలువైన కరెన్సీగా కొనసాగుతోంది. స్థిరమైన ఆర్థిక వ్యవస్థను కలిగి ఉండటం వల్లనే కువైట్ దినార్ అత్యంత విలువైన కరెన్సీగా కొనసాగుతోందని తెలిసింది. ఐక్యరాజ్యసమితి ప్రపంచంలోని 180 కరెన్సీలను అధికారికంగా గుర్తించింది. ఆయా దేశాల ఎగుమతులు, దిగుమతులు, ఫారెక్స్ రిజర్వులు, బంగారు నిల్వలు, రోజువారీ వాణిజ్యం ఆధారంగా నిత్యం కరెన్సీ విలువ మారుతోంది. ఈ జాబితాలో అమెరికా డాలర్ పదో స్థానంలో ఉండడం గమనార్హం.

కొత్త ఉద్యోగంపై 89 శాతం మంది దృష్టి

- లింక్డ్ ఇన్ అధ్యయనంలో వెల్లడి

న్యూఢిల్లీ : ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో నిపుణులు తమ కెరీర్ భద్రతపై మరింత దృష్టి కేంద్రీకరిస్తున్నారని లింక్డిఇన్ వెల్లడించింది. దేశంలోని ప్రతీ 10 మందిలో దాదాపు 9 మంది (88%) నిపుణులు 2024లో కొత్త ఉద్యోగాన్ని పరిశీలిస్తున్నారని లింక్డ్ఇన్ తాజా 'జాబ్స్ ఆన్ ది రైజ్ లిస్ట్' అధ్యయనంలో పేర్కొంది. ఇది ఏడాదికేడాదితో పోల్చితే 2023లో 4 శాతం పెరిగిందని పేర్కొంది. లింక్డ్ఇన్ డాటా దాని ప్లాట్‌ఫారమ్‌లో జాబ్ సెర్చ్ యాక్టివిటీ 2022తో పోలిస్తే 2023 సంవత్సరంలో 9 శాతం పెరిగిందని పేర్కొంది.

ఎన్‌కోర్-ఆల్కమ్ అత్యాధునిక ప్లాంట్

- దేశంలో తొలి ఆటో రోబోటిక్ కేంద్రం



హైదరాబాద్: అల్యూమినియం డోర్స్, విండోస్ తయారీలో ఉన్న హైదరాబాద్ కంపెనీ ఎన్‌కోర్-ఆల్కమ్ గుజరాత్‌లోని సూరత్ వద్ద 1,80,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక ప్లాంటు నెలకొల్పుతోన్నట్లు ప్రకటించింది. ఈ ప్లాంటు కోసం కంపెనీ సుమారు రూ.60 కోట్లు వెచ్చిస్తోన్నట్లు వెల్లడించింది. అల్యూమినియం డోర్స్, విండోస్ విభాగంలో భారత్‌లో తొలి ఆటో రోబోటిక్ ఫెసిలిటీ ఇదేనని ఎన్‌కోర్-ఆల్కమ్ ఫౌండర్, సిఎండి అవుతు శివ కోటి రెడ్డి తెలిపారు. జర్మనీ సాంకేతికతతో రోజుకు 30వేల చదరపు అడుగుల తయారీ సామర్థ్యంతో మార్చికల్లా ఈ కేంద్రం అందుబాటులోకి రానుందన్నారు. పోటీ కంపెనీలతో పోలిస్తే తమ ఉత్పత్తులు 300 శాతం మెరుగ్గా ఉంటాయన్నారు. తమకు 60 కంపెనీలు క్లయింట్లుగా ఉన్నాయన్నారు. హైదరాబాద్ హెచ్ఐసిసిలో జనవరి 19 నుంచి జరిగే ఏస్‌టెక్ ట్రేడ్ ఫెయిర్‌లో వినూత్న ఉత్తత్తులను ప్రదర్శిస్తామని ఆల్కమ్ డైరెక్టర్ జయంతి భాయ్ మనుభాయ్ తెలిపారు.

సంపాదకీయం

తస్మాత్ ..జాగ్రత్త!

ఆరోగ్యమే మహాభాగ్యం. ఆ ఆరోగ్యాన్ని కాపాడటంలో యాంటిబయాటిక్స్ కీలక పాత్ర పోషిస్తాయి. కానీ, వాటినే మితిమీరి వాడితే, విషగుళికలుగా మారుతాయి. మనుషుల ప్రాణాలు తీస్తాయి. 'అతి సర్వత్ర వర్జయేత్..' అంటారే. అలాగన్నమాట! అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం, అవగాహన లోపం కారణంగా ఏడాదికి ఏడాది వీటి విచ్చలవిడి వినియోగం దేశంలో పెరుగుతూనే ఉంది. దశాబ్దకాలంలో 30శాతం వినియోగం పెరిగినట్టు 2021లో విడుదలైన ప్రపంచ యాంటిబయాటిక్స్ నివేదిక నిర్ధారించింది. ఫలితంగా ఔషధాలను నిరోధించే శక్తి పెరిగిన బ్యాక్టీరియా సోకి (యాంటి మైక్రో బియల్ రెసిస్టెన్స్-ఎఎంఆర్) 2019లో దేశ వ్యాప్తంగా 2,97,000 మంది మరణించారు. మరో 10,42,500 మంది ఎఎంఆర్ సంబంధిత కారణాలతో మృతి చెందారు. ఆ తరువాత సంవత్సరాల్లో కూడా ఈ మరణాల సంఖ్య పెరుగుతూనే ఉంది. నిపుణుల అంచనా ప్రకారం యాంటి మైక్రో బియల్ రెసిస్టెన్స్ కారణంగా 2050 నాటికి ఏటా కోటిమంది మరణిస్తారని అంచనా! మిగిలిన అన్ని కారణాలతో మరణించేవారి అందరి సంఖ్యను కలుపుకున్నా ఎఎంఆర్ మరణాల కన్నా తక్కువగానే ఉంటాయని భావిస్తున్నారు. యాంటిబయాటిక్స్ దుష్ప్రభావం దేశంపై ఏ స్థాయిలో ఉందో, భవిష్యత్తులో ఏ స్థాయిలో ఉండబోతోందో అర్థం చేసుకోవడానికి ఈ గణాంకాలే చాలు! అయినా, కరోనా సమయంలో అజిత్రోమైసిన్‌ను ఇష్టం వచ్చినట్లు వాడేసిన దేశాల్లో మన దేశమూ ఒకటి!

2019లో ది లాన్సెట్ రీజినల్ హెల్త్ సౌత్, ఈస్ట్ ఆసియా ప్రచురించిన అధ్యయన నివేదిక ప్రకారం ప్రపంచంలోనే అత్యధికంగా యాంటిబయాటిక్స్ వాడే దేశాల్లో మన దేశానిదే మొదటి స్థానం. ప్రాణాలను కాపాడే ఈ మందులను సరైన పద్ధతుల్లో వాడకపోవడంలో కూడా మనమే అగ్రస్థానంలో ఉన్నాం. వినియోగంలోనే కాదు. ఉత్పత్తిలో కూడా మన దేశానిది మొదటి స్థానమే. డాక్టర్ చిట్టీ కూడా లేకుండా ఎక్కడబడితే అక్కడ యాంటిబయాటిక్స్‌ను విక్రయించే దేశాల జాబితాలోనూ మన దేశం అగ్రస్థానంలో నిలిచింది. మందుల షాపుల్లోనే కాకుండా సూపర్‌బజార్లలో, కొన్ని చోట్ల చిల్లర దుకాణాల్లో కూడా ఇవి లభిస్తుండటం పట్ల సర్వే బృందం విస్మయం వ్యక్తం చేసింది. ఈ తరహా అమ్మకాల్లో ఒక రాష్ట్రానికి మరో రాష్ట్రానికి వ్యత్యాసం ఉన్నప్పటికీ అన్ని రాష్ట్రాల్లోనూ సరైన పద్ధతుల్లో వీటి వినియోగం జరగడం లేదని నివేదిక పేర్కొంది. 2021 నవంబర్ నుండి ఏప్రిల్ 2022 వరకు నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సిడిసి) దేశ వ్యాప్తంగా 15 రాష్ట్రాల్లోనూ, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని వివిధ ఆస్పత్రుల్లో నిర్వహించిన సర్వేలో దేశవ్యాప్తంగా 55శాతం మంది రోగులకు వ్యాధి నివారణకు కాకుండా. కేవలం ముందుజాగ్రత్త చర్యగా యాంటిబయాటిక్స్‌ను ఇస్తున్నట్లు తేలింది. సర్వే నిర్వహించిన 20 ఆసుపత్రుల్లో పదమూడింటిలో 70 శాతం మంది రోగులకు కనీసం ఒక్క యాంటిబయాటిక్ అయినా వాడుతున్నారు. యాంటిబయాటిక్స్‌ను ఎక్కువగా వాడటం వల్ల బ్యాక్టీరియాలు జన్యుపరిణామం చెంది, మందులను తట్టుకునే శక్తిని పొందుతాయి. దీంతో శక్తివంతమైన యాంటిబయాటిక్స్ వాడాల్సి వస్తుంది. చివరకు వాటిలో కొన్ని ఏ మందులకు లొంగకుండా మనుషుల్ని చంపే శక్తిని కూడా పొందుతాయి. వీటిని 'సూపర్ బగ్స్' అని పిలుస్తున్నారు. ఈ తరహా 'సూపర్ బగ్స్' బారిన పడుతున్న వారి సంఖ్య కూడా మన దేశంలో గణనీయంగానే ఉంది. సాధారణంగా ఐసియుల్లో చికిత్స పొందే ప్రతి పది మంది రోగుల్లో నలుగురికి ఔషధ నిరోధక బ్యాక్టీరియా సోకి ఉంటుందని అంచనా!

1928లో పెన్సిలిన్‌ను కనుగొన్న అలెగ్జాండర్ ఫ్లెమింగ్ 'దీనిని సరైన రీతిలో వాడకపోతే మేలు కన్నా, కీడే ఎక్కువ చేస్తుంది.' అని హెచ్చరించారు. ఆ హెచ్చరిక ఒక్క పెన్సిలిన్‌కే కాదు. అన్ని రకాల యాంటిబయాటిక్స్‌కు వర్తిస్తుంది. సుమారు వంద సంవత్సరాల అనుభవం నేర్పిన పాఠం ఇదే! ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా యాంటిబయాటిక్స్ వినియోగంలో సరైన నియంత్రణ చర్యలు పాటించాలని అనేక సార్లు కేంద్ర ప్రభుత్వానికి సూచించినా చలనం లేకపోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా ఈ దిశలో కఠినమైన, శాశ్వత చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధపడాలి. లేనిపక్షంలో భావి తరాలపై మనం ప్రయోగించే బయో టెర్రరిజమ్‌గా యాంటిబయాటిక్స్ వినియోగం మారే ప్రమాదం ఉంది.

మహనీయుల మాట

మోసం, రాజకీయ బ్లాక్‌మెయిల్, యుద్ధం ఇవే సామ్రాజ్యవాదం తన ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు ప్రయోగించే అస్త్రాలు. కొద్దిపాటి సామ్రాజ్యవాద దేశాలు వర్ధమాన ప్రపంచం లోని మొత్తం ప్రజలను దోచుకోవడమే సామ్రాజ్యవాదం.

- డేవిడ్ ఎస్. పెనా,
అమెరికా లోని మియామీ డేడ్ కాలేజ్ లైబ్రరీ డైరెక్టర్.

మానవాళి విముక్తి పోరాటాల వేగుచుక్క లెనిన్

సందర్భం

సీతారాం ఏచూరి

కేవలం 54 సంవత్సరాల తన జీవితకాలంలో లెనిన్ ప్రపంచ కార్మిక విప్లవ ప్రగతిపై చెరగని ముద్ర వేశాడు. మార్క్సిజం అనే సృజనాత్మక శాస్త్ర సారాన్ని సమగ్రంగా అవగాహన చేసుకుని, దాన్ని సమకాలీన సమాజ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్ది రష్యన్ విప్లవాన్ని విజయపథంవైపు నడిపించాడు. అలా ప్రపంచంలో మొట్టమొదటి సోషలిస్టు దేశంగా సోవియట్ యూనియన్ ఆవిర్భవించింది. మార్క్సిజంపైన జరుగుతున్న అన్ని రకాల వక్రీకరణలకు వ్యతిరేకంగా పోరాడుతూ, విప్లవోద్యమాన్ని పట్టాలు తప్పకుండా కాపాడి మార్క్సిజాన్ని సుసంపన్నం చేశాడు. విప్లవోద్యమ గమనంలో సంభవించే రకరకాల మలుపుల్లో సరైన ఎత్తుగడలను అనుసరించటంలో తనకు తానే సాటి అనిపించుకున్నాడు. ఆయన ఒక మార్క్సిస్టు సిద్ధాంతవేత్త, వ్యూహకర్త, గొప్ప ఎత్తుగడల రూపకర్త. ప్రపంచ వ్యాప్తంగాను, ప్రపంచంలోని ప్రతి దేశంలోను విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకుపోవటానికి ఆయన రచనలను నిరంతరం అధ్యయనం చేయటం అవసరం.

మార్క్సిజం సారంపైన పట్టును సాధించటం

మార్క్సిస్టు ప్రాపంచిక దృక్పథంపైన, దాని సృజనశీలత, శాస్త్రీయతల పైన సమగ్రమైన అవగాహన ఏర్పరచుకుని లెనిన్ ప్రపంచ విప్లవోద్యమాన్ని నడిపించగలిగాడు. మార్క్సిజమనే అపూర్వ భాండాగారానికి ఆయన చేసిన అసమాన సేవలు, పథ నిర్దేశన గురించి లోతుగా అర్థం చేసుకోవటానికి విడివిడిగా అధ్యయనం చేయవలసి ఉంటుంది. "రాజ్యం-విప్లవం", "సోషల్ డెమోక్రసీకి చెందిన రెండు ఎత్తుగడలు", "ఏం చేయాలి?", "సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ వ్యవస్థ అత్యున్నత దశ" వంటి లెనిన్ ప్రముఖ రచనలను చాలామంది అధ్యయనం చేశారు. నిజానికి ఇలా చేయటం చాలా ముఖ్యం. వర్తమాన పరిస్థితులలో మానవాళి విముక్తి కోసం జరిగే పోరాటాలను ముందుకు తీసుకుపోవటానికి ప్రతి విప్లవకారుడు లెనిన్ రచనల సారాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవలసి ఉంటుంది. అయితే ప్రపంచ కార్మికోద్యమం, రష్యన్ విప్లవ పథంలో సంభవించిన వివిధ మలుపుల్లో లెనిన్ ఈ రచనలను ఎందుకు చేయవలసి వచ్చిందనే విషయంపై అవగాహన ఏర్పరచుకోవటం కూడా అంతే ముఖ్యం.

లెనిన్ మార్క్సిజాన్ని ఎంత గొప్పగా అంతర్లీనం చేసుకున్నాడో తెలియాలంటే ఆయన చేసిన రెండు సూత్రీకరణలను ఒక చోటకు చేరిస్తే ఉపయోగకరంగా ఉంటుంది. మొదటగా ఆయన "ప్రజలకు స్నేహితులు ఎవరు?" అనడిగాడు. "లక్షలాది శ్రమజీవులు మార్క్సిజం వైపు ఆకర్షింపబడటానికి కారణం మార్క్సిజం ఏక కాలంలో విప్లవకర, అత్యంత శాస్త్రీయ పార్శ్వాలు కలిగిన ఏకైక తత్వశాస్త్రం కావటమే. మార్క్స్, ఏంగెల్స్ తమ జీవితకాలంలో ఈ రెండింటినీ కలపటం వల్లనే ఇవి కలిసి లేవు. మార్క్సిజం ఈ రెండింటినీ తనలో విడదీయరాని బంధంలో ఉంచుతుంది. రెండవది, నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా విశ్లేషించటం మార్క్సిజానికి అత్యంత కీలకమైనది. అది మార్క్సిజానికి సజీవ ఆత్మ.

మార్క్సిజంలోని విప్లవకర, అత్యంత శాస్త్రీయ పార్శ్వాలను కలిపి వుంచటం ద్వారానే విప్లవ లక్ష్యమైన మానవాళి విమోచన నెరవేరటం సాధ్యం. ఒక పార్శ్వానికి ఎక్కువ, మరొక పార్శ్వానికి తక్కువ ప్రాధాన్యతనిస్తే అది వక్రీకరణలకు దారితీస్తుంది. విప్లవ సాధ్యతను విస్మరించి పరిస్థితిని కేవలం శాస్త్రీయంగా విశ్లేషించటంపైనే దృష్టిని కేంద్రీకరిస్తే అది సంస్కరణ వాద వక్రీకరణకు దారితీస్తుంది. అలాగే పరిస్థితిని శాస్త్రీయంగా విశ్లేషించటాన్ని విస్మరించి విప్లవ నినాదాలను ఇవ్వటానికి పాల్పడితే అది వామపక్ష దుందుడుకు వాద వక్రీకరణకు దారితీస్తుంది. అటువంటి వక్రీకరణలు జరగకుండా చూడాలంటే మార్క్సిజంలోని ఈ రెండు పార్శ్వాలను సరైన రీతిలో కలిపి ఉంచటం అవసరం.

'నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా విశ్లేషించటం' అంటే నిర్దిష్ట పరిస్థితులను వస్తుగతంగా అంచనా వేసి దాని ఆధారంగా సరియైన విప్లవ విశ్లేషణ చేయటం. స్వీయ మానసిక ధోరణితో నిర్దిష్ట పరిస్థితులను తప్పుగా అంచనా వేస్తే అది లోపభూయిష్టమైన, తప్పుడు రాజకీయ విశ్లేషణకు దారితీసి విప్లవోద్యమాన్ని వక్రమార్గం పట్టిస్తుంది. కాబట్టి మార్క్సిజంలోని రెండు పార్శ్వాలను కలిపి వుంచి నిర్దిష్ట పరిస్థితులను విప్లవకారుడు సమర్థవంతంగా వస్తుగతంగా చేసే విశ్లేషణ ఆధారంగానే విప్లవోద్యమం ముందుకు సాగగలుగుతుంది. ఒకవేళ సమగ్ర విశ్లేషణ ఆధారంగా చేసిన అంచనాతో విప్లవోద్యమం సరైన రాజకీయ-ఎత్తుగడల పంథాను రూపొందించి, అనుసరించినా దాని ఫలితం పార్టీ బలంపైనే ఆధారపడి ఉంటుంది. రాజకీయ పంథా నూటికి నూరు శాతం సరైనదైనప్పటికీ దాన్ని ప్రజల వద్దకు తీసుకుపోగలిగే పార్టీ లేనప్పుడు అది ప్రభావవంతంగా ఉండదని స్టాలిన్ లెనినిస్టు అవగాహనతో చెప్పాడు. ఆ విధంగా విప్లవోద్యమం పురోగమించటానికి పార్టీ నిర్మాణం, దాని శక్తిసామర్థ్యాలు (వీటినే లెనిన్ 'వ్యక్తిగత కారకం (సబ్జెక్టివ్ ఫ్యాక్టర్) అన్నాడు) ప్రధానమైన పాత్రను పోషిస్తాయి.



మార్క్స్ తన జీవిత చరమాంకంలో గుత్త పెట్టుబడిదారీ ధోరణులను గమనించాడు. మార్క్స్ మరణానంతరం ఏంగెల్స్ దీన్ని 'పెట్టుబడి' గ్రంథం మూడవ సంపుటిలో పొందుపరిచాడు. గుత్త పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధితో పెట్టుబడి పాలన యావత్ ప్రపంచాన్ని తన ఆధీనంలోకి తీసుకుందని, అది సామ్రాజ్యవాద దశ అని, ఇదే పెట్టుబడిదారీ వ్యవస్థ అత్యున్నత దశ అని 20వ శతాబ్దం ప్రారంభంలో లెనిన్ సూత్రీకరించాడు. సామ్రాజ్యవాదంతో ఆవిర్భవించిన వైరుధ్యాలను సరైన రీతిలో అంచనా వేసి, విశ్లేషించి సామ్రాజ్యవాద దశలో పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రపంచాన్ని గొలుసులతో బంధించిందని లెనిన్ చెప్పాడు. సామ్రాజ్యవాద దేశాల మధ్య వైరుధ్యాలను ఉపయోగించుకుని ఈ సామ్రాజ్యవాద గొలుసులో అత్యంత బలహీనంగా వున్న లింక్‌ని తెగ్గొట్టాలి. ఆనాటి మానవ చరిత్రలో రష్యా అటువంటి బలహీనమైన లింక్‌గా ఉంది. సామ్రాజ్యవాద దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని (కొనసాగుతున్న మొదటి ప్రపంచ యుద్ధాన్ని) అంతర్యుద్ధంగా మార్చాలని...శాంతి, తిండి, భూమి నినాదాన్ని రష్యన్ ప్రజల ముందుంచాలని లెనిన్ పిలుపునిచ్చాడు. అటువంటి నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా చేసిన విశ్లేషణ ఆధారంగా రష్యాలో విప్లవోద్యమానికి ఆయన నాయకత్వం వహించి అంతిమంగా 1917 అక్టోబర్‌లో విప్లవాన్ని విజయ పథంవైపు నడిపాడు.

వీటన్నింటిలో సంస్కరణ, వామపక్ష దుందుడుకువాద (దీన్నే లెనిన్ 'శైశవ రుగ్మత' అన్నాడు) లక్షణాలకు సంబంధించిన అన్నిరకాల వక్రీకరణలపైన లెనిన్ అలుపెరుగని పోరాటం చేశాడు. విప్లవ ప్రగతి కీలక తరుణాలలో వక్రమార్గం పట్టకుండా చూడటానికి వీటికి చెందిన ప్రతి వక్రీకరణను ఎండగట్టి, కార్మికోద్యమ స్పష్టత కోసం లెనిన్ అనేక గొప్ప రచనలను చేశాడు. విప్లవోద్యమానికి సరైన దిశా నిర్దేశం చేయటానికి, అంతిమంగా విజయం సాధించటానికి, భావజాలపరంగా కార్మికోద్యమంలో పేరొందిన అనేకమంది నాయకులతో ఆయన పోరాటం చేయవలసి వచ్చింది.

మార్క్సిజాన్ని తాజాపర్చటం

రష్యన్ విప్లవాన్ని విజయవంతం చేయటం దేశంలోని పరిస్థితులు, వాటి వైరుధ్యాల విశ్లేషణతో పాటు ప్రపంచ పరిస్థితులను, వాటి వైరుధ్యాలను సరైన రీతిలో విశ్లేషించకుండా రష్యా విప్లవంతోసహా ఏ విప్లవమూ విజయవంతం కాజాలదనే విషయాన్ని మార్క్స్‌ని, మార్క్సిజాన్ని సమగ్రంగా అర్థంచేసుకున్న తరువాత లెనిన్ గ్రహించాడు. ప్రపంచ స్థాయి పెట్టుబడిదారీ వ్యవస్థలో వస్తున్న మార్పులను గమనిస్తూ పెట్టుబడిదారీ వ్యవస్థపైన, దానిలోని ధోరణులపైన మార్క్స్ చేసిన సునిశిత విశ్లేషణ ఆధారంగా పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి కొనసాగుతుండగా దానిలో కేంద్రీకరణ, సాంద్రీకరణ ధోరణి నూతన స్థాయికి చేరుకుని గుణాత్మక మార్పుకు లోనైందని లెనిన్ విశ్లేషించాడు. మార్క్స్ తన జీవిత చరమాంకంలో గుత్త పెట్టుబడిదారీ ధోరణులను గమనించాడు. మార్క్స్ మరణానంతరం ఏంగెల్స్ దీన్ని 'పెట్టుబడి' గ్రంథం మూడవ సంపుటిలో పొందుపరిచాడు. గుత్త పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధితో పెట్టుబడి పాలన యావత్ ప్రపంచాన్ని తన ఆధీనంలోకి తీసుకుందని, అది సామ్రాజ్యవాద దశ అని, ఇదే పెట్టుబడిదారీ వ్యవస్థ అత్యున్నత దశ అని 20వ శతాబ్దం ప్రారంభంలో లెనిన్ సూత్రీకరించాడు. సామ్రాజ్యవాదంతో ఆవిర్భవించిన వైరుధ్యాలను సరైన రీతిలో అంచనా వేసి, విశ్లేషించి సామ్రాజ్యవాద దశలో పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రపంచాన్ని గొలుసులతో బంధించిందని లెనిన్ చెప్పాడు. సామ్రాజ్యవాద దేశాల మధ్య వైరుధ్యాలను ఉపయోగించుకుని ఈ సామ్రాజ్యవాద గొలుసులో అత్యంత బలహీనంగా వున్న లింక్‌ని తెగ్గొట్టాలి. ఆనాటి మానవ చరిత్రలో రష్యా అటువంటి బలహీనమైన లింక్‌గా ఉంది. సామ్రాజ్యవాద దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని (కొనసాగుతున్న మొదటి ప్రపంచ యుద్ధాన్ని) అంతర్యుద్ధంగా మార్చాలని, శాంతి, తిండి, భూమి నినాదాన్ని రష్యన్ ప్రజల ముందుంచాలని లెనిన్ పిలుపునిచ్చాడు. అటువంటి నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా చేసిన విశ్లేషణ ఆధారంగా రష్యాలో విప్లవోద్యమానికి ఆయన నాయకత్వం వహించి అంతిమంగా 1917 అక్టోబర్‌లో విప్లవాన్ని విజయ పథంవైపు నడిపాడు.

సామ్రాజ్యవాదం పైన లెనినిస్టు అవగాహన, విశ్లేషణ, సామ్రాజ్యవాద దేశాల మధ్య ఆవిర్భవించిన వైరుధ్యాలు రెండవ ప్రపంచ యుద్ధానికి దారితీశాయి. దీనిలో జర్మనీ పాత్రతో ఒక నూతన ప్రపంచ క్రమం ఏర్పడటానికి దారితీసింది. సామ్రాజ్యవాద దేశాల మధ్య వైరుధ్యాలను ఉపయోగించుకోవటంవల్ల ఫాసిజం ఓటమిపాలైంది. అది తూర్పు ఐరోపా ఖండం విమోచనకు దారితీసింది. తత్ఫలితంగా సోషలిజానికి అనుకూలంగా వర్గ పొందికలో అంతర్జాతీయ స్థాయిలో జరిగిన మార్పుకు ప్రతిస్పందనగా సంక్షేమ రాజ్య భావన అనే ఒక గుణాత్మకమైన నూతన దశలోకి పెట్టుబడిదారీ దేశాలు ప్రవేశించాయి.

నేడు మనం మన పార్టీని మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీగా పిలుచుకుంటు న్నామంటే మనం ఉద్దేశపూర్వకంగా లెనిన్ మార్క్సిజాన్ని అన్ని విధాలుగా సంపద్వంతం చేసిన విషయాన్ని, అన్ని రకాల వక్రీకరణలకు (ముఖ్యంగా సంస్కరణవాద, వామపక్ష దుందుడుకువాద వక్రీకరణలకు) వ్యతిరేకంగా పోరాడిన విషయాన్ని, కార్మిక, కర్షక మైత్రి అక్షం చుట్టూ దోపిడీకి గురౌతున్న వర్గాలను సమీకరించే ఎత్తుగడలను రూపొందించిన విషయాన్ని, మానవాళి విమోచనకు చరిత్ర గమనాన్ని ప్రభావితం చేయగలిగే, విప్లవోద్యమాన్ని ప్రగతి పథంలో సాగేలా చేసే ఎత్తుగడలను రూపొందించే కార్మిక వర్గ పార్టీని నిర్మించిన విషయాన్ని పరిగణనలోకి తీసుకున్నామని అర్థం. లెనినిజం అంటే "సామ్రాజ్యవాద శకంలో మార్క్సిజం" అని స్టాలిన్ నిర్వచించాడు.

ప్రపంచ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం

ప్రపంచ కార్మిక విప్లవానికి లెనిన్ నాయకుడు. రష్యాలో సోషలిజం విజయవంతం కావటం, సోవియట్ యూనియన్ ఏర్పడటం ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న విప్లవ పోరాటాలు ముందుకు సాగటానికి ప్రేరకంగా ఉంటాయని ఆయనకు తెలుసు. ఈ అవగాహనతోనే ప్రపంచంలో దాదాపు అన్ని దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలు తమ తమ దేశాలలో జరుగుతున్న ప్రజాపోరాటాలను సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ స్థాయిలో జరుగుతున్న పోరాటాలతో అనుసంధానం చేశాయి. "జాతీయ, వలస సమస్య"పై లెనిన్ ప్రతిపాదనలు (థీసిస్) అన్ని వలస దేశాలలో కొనసాగుతున్న జాతీయ విమోచన పోరాటాలను సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ స్థాయిలో జరుగుతున్న పోరాటాలతో అనుసంధానం చేయటానికి కావలసిన పునాదిని వేశాయి.

ప్రపంచ వ్యాప్తంగా ఈ థీసిస్ జాతీయ, వలస వ్యతిరేక పోరాటాలపైన బలమైన ప్రభావాన్ని చూపింది. దీని ప్రభావంతో చరిత్రగతినే మార్చేంతగా విప్లవోద్యమం పురోగమించింది. ఆ కాలంలో వియత్నాంలో ఫ్రెంచ్ వలస పాలకులు పాల్పడుతున్న నేరాలపైన ఫ్రాన్స్‌లో నివసిస్తున్న హోచిమిన్ కరపత్రాలను పంచి పెడుతుండేవాడు. లెనిన్ తమను ఎంతగా ప్రభావితం చేశాడో ఆయన మాటల్లోనే- "అప్పట్లో నేను అక్టోబర్ విప్లవ చారిత్రిక ప్రాధాన్యతను తెలుసుకోకముందే స్వభావ రీత్యా దానికి మద్దతు పలికాను. తన దేశ ప్రజలను విముక్తి చేసిన గొప్ప దేశభక్తుడైన లెనిన్ అంటే నాకు చాలా ఇష్టం. అప్పటివరకు నేను ఆయన రచనలను ఏవీ చదవలేదు.....ఆ తరువాత హుమనైట్‌లో ప్రచురింపబడిన లెనిన్ 'థీసిస్ ఆన్ ద నేషనల్ అండ్ కలోనియల్ క్వశ్చన్స్'ను చదవమని ఒక కామ్రేడ్ ఇచ్చాడు. ఆ థీసిస్ లోని రాజకీయ పరిభాషను అర్థం చేసుకోవటం కష్టమనిపించింది. అయితే పదేపదే చదవటం వల్ల అంతిమంగా దాని ప్రధాన భాగాన్ని అర్థం చేసుకోగలిగాను. అది నాలో ఎంతో ఉద్విగ్నతను, ఉత్సాహాన్ని, స్పష్టతను, ఆత్మస్థైర్యాన్ని నింపింది! ఆ సంతోషంలో నా కళ్ళ నుంచి ఆనంద భాష్పాలు రాలాయి. నా గదిలో ఒక్కడినే ఏకాంతంగా కూర్చున్నప్పటికీ ఒక మహాసభలో ప్రసంగిస్తున్నట్టుగా పెద్దగా అరుస్తూ ఇలా మాట్లాడాను: 'ప్రియమైన యోధులారా, నా దేశ వాసులారా! మనకు కావలసింది ఇదే. మన విమోచనకు ఇదే మార్గం!"

తూర్పు దేశాలకు చెందిన శ్రామికుల కోసం లెనిన్ ఒక విశ్వవిద్యాలయాన్ని స్థాపించాడు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల నుంచి ఈ విశ్వ విద్యాలయంలో విద్యను అభ్యసించిన విప్లవకారులు సిద్ధాంతం, ఆచరణలపైన సమగ్రమైన అవగాహనతో విప్లవోద్యమాన్ని బలోపేతం చేయటానికి తమ తమ దేశాలకు తిరిగి వెళ్ళారు. ఆ విధంగా కార్మిక వర్గ ఉద్యమానికి, కమ్యూనిస్టు అంతర్జాతీయతకు అంతర్జాతీయ సంఘీభావాన్ని అందించటానికి లెనిన్ మార్గదర్శక పాత్రను పోషించాడు-'ప్రపంచ కార్మికులారా ఏకం కండి, మీకు పోయేదేమీ లేదు సంకెళ్ళు తప్ప'.

ఆత్మాశ్రయ కారకం

పెట్టుబడిదారీ వ్యవస్థ ఎన్నడూ తనంత తానుగా పతనం కాదు. దాన్ని కూలదోయవలసిందే. పెట్టుబడిదారీ పాలనపైన రాజకీయ దాడిని తీవ్రతరం చేయటానికి ప్రజా పోరాటాలు, వర్గపోరాటాలు ఉధృతం చేయాలి. సమాజంలో బలమైన భౌతిక శక్తిగా కార్మిక వర్గం ఎదిగేదాన్నిబట్టే పెట్టుబడిదారీ వ్యవస్థను కూలదోయటమనే విప్లవ కార్యాచరణ ఆధారపడి ఉంటుంది. ఇటువంటి భౌతిక శక్తిని నిర్మించటంలో 'ఆత్మాశ్రయ కారకం' ముఖ్య భూమిక వహిస్తుంది. 'వస్తుగత కారకం' అనేది సంక్షోభం తాలూకు నిర్దిష్ట పరిస్థితులకు సంబంధించినది. ఇది విప్లవకర శక్తులు ముందుకు సాగడానికి తోడ్పడుతుంది. అయితే ఈ విప్లవకర శక్తుల పురోగమనం అనేది కేవలం వస్తు కారకంతోనే సాధ్యపడదు. దీనికి 'ఆత్మాశ్రయ కారకం' కూడా తోడవ్వాలి. ఈ రెండింటినీ జమిలిగా సమర్థవంతంగా మేళవించడం ద్వారానే ఆ యా దేశాల్లో విప్లవ పరివర్తనను వేగవంతం చేయవచ్చు.

విప్లవ ఎత్తుగడలు

ఈ ప్రక్రియను ముందుకు తీసుకుపోవటానికి తగిన ఎత్తుగడలు అవసరం అవుతాయి. ఇప్పుడు కూడా లెనిన్ కార్యాచరణ, బోధనలు మార్గనిర్దేశం చేస్తాయి. లెనిన్ శత జయంతి సందర్భంగా మాకినేని బసవపున్నయ్య 'పీపుల్స్ డెమోక్రసీ'లో ఒక వ్యాసం రాశారు. ఆ వ్యాసానికి ఆయన పెట్టిన శీర్షిక 'రాజ్యాధికారం కోసం, దాన్ని స్థిరీకరించటం కోసం చేసే పోరాటంలో కార్మిక వర్గ ఎత్తుగడల ప్రవీణుడు'. చాలామంది చాలా తరచుగా లెనిన్ ఎత్తుగడల ప్రావీణ్యతను, రష్యన్ విప్లవం అంతిమంగా విజయం సాధించేవరకు ప్రతి మలుపులో ఆయన వేసిన ఎత్తుగడలు పోషించిన పాత్రను పట్టించుకోరు. ప్రపంచ స్థాయిలో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా విప్లవోద్యమాన్ని ముందుకు నడిపేందుకు అనుసరించవలసిన ఎత్తుగడల గురించి ఆయన దిశా నిర్దేశం చేశాడు.

స్టాలిన్ తన "లెనినిజం పునాదులు" గ్రంథంలో లెనిన్ ఎత్తుగడల నియమాలు మూడు విషయాల మీద ఆధారపడి ఉంటాయని రాశాడు. వాటిని ఆయన ఇలా సంక్షిప్తీకరించాడు (1) జాతీయ ప్రత్యేక లక్షణాలు, స్వభావాలు, (2) విప్లవ పోరాటాన్ని ముందుకు తీసుకుపోవటానికి కార్మిక వర్గానికి మిత్ర పక్షాలను కలిపేందుకు గల అవకాశం ఎంత చిన్నదైనా వదులుకోరాదు. ఈ ప్రయత్నంలో సదరు పక్షాలు తాత్కాలికంగానే కలుస్తాయా, నిలకడ లేకుండా ఉన్నాయా, నమ్మదగినవి కావా అనే విషయాలను పట్టించుకోనవసరం లేదు, (3) ప్రజా సమూహాలకు ఆచరణాత్మకమైన రాజకీయ అనుభవం రావటానికి కావలసిన రాజకీయ శిక్షణకు ప్రచారం, ఉద్యమించటం మాత్రమే సరిపోవు.

వర్తమాన పరిస్థితి

భారతదేశంలో ప్రస్తుతమున్న పరిస్థితిలో ఈ దిశలో ముందుకు పోవాలంటే బిజెపిని ఒంటరిని చేసి ఓడించటం తక్షణ కర్తవ్యంగా ఉండాలి. భారత రాజ్యాంగాన్ని నాశనం చేయటానికి, లౌకిక గణతంత్ర ప్రజాస్వామ్యాన్ని ఆర్.ఎస్.ఎస్ భావజాలానికి అనుగుణంగా ఒక తీవ్ర అసహన, ఫాసిస్టు "హిందుత్వ రాజ్యం"గా పరివర్తించటానికి ఉపయోగిస్తున్న రాజ్యాధికారంపైన బిజెపికి నియంత్రణ లేకుండా చేయాలి. దీన్ని సాధించాలంటే లెనినిస్టు విప్లవ ఎత్తుగడల నియమాల ఆధారంగా సరైన ఎత్తుగడలను అనుసరించి తీరాలి. లెనినిజం వర్ధిల్లాలి!

(వ్యాసకర్త సిపిఎం ప్రధాన కార్యదర్శి)

జిడిపిలో వ్యవసాయం ఎక్కడుంది?

వ్యాఖ్య

మధు నీలకందన్

మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలో బ్యాంకు రుణాలు చెల్లించలేని పది మంది రైతులు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడారు. "తీసుకున్న అప్పు చెల్లించలేకపోవడంతో బ్యాంకులు మాకు నోటీసు ఇచ్చాయి. తిరిగి కట్టడానికి మా దగ్గర ఒక్క పైసా కూడా లేదు. కాబట్టి, అప్పు తీర్చడానికి మేం మా శరీర భాగాలను అమ్మడానికి సిద్ధంగా ఉన్నాం" (ఒక్కో అవయవం ధరను ఇలా ప్రకటించారు: లివర్-రూ.90,000, కిడ్నీ-రూ.70,000, కన్ను-రూ.25,000).

బడా కార్పొరేట్లు పదేళ్లుగా బకాయిపడిన రూ.15 లక్షల కోట్ల మొండి బాకీలను బ్యాంకులు మాఫీ చేసిన దేశంలో పేద రైతులు తమ అవయవాలను అమ్ముకుని అప్పులు తీర్చుకోవడం తప్ప మరో మార్గం లేదని ప్రకటించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైతులు చేసిన ఈ ప్రకటన భారతీయ వ్యవసాయ-గ్రామీణ ఆర్థిక వ్యవస్థ విషాద చిత్రాన్ని వెల్లడిస్తుంది. ఇదిలా ఉండగా, దేశంలో వ్యవసాయ వృద్ధి ఎనిమిదేళ్లలో అత్యంత దారుణంగా క్షీణిస్తున్నదని నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ (ఎన్ఎస్ఓ) గత వారం విడుదల చేసిన అధికారిక గణాంకాలు తెలియచేస్తున్నాయి. ఎన్ఎస్ఓ ప్రాథమిక అంచనా ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) వ్యవసాయ రంగంలో వృద్ధి 1.8 శాతం మాత్రమే. దీనికి ముందు 2015-16లో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. అప్పుడు వృద్ధి 0.6 శాతం మాత్రమే. 2022-23లో 4 శాతం ఉన్న వృద్ధి ఇప్పుడు సగానికి తగ్గింది.

నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ రిపోర్ట్ (జనవరి 6) ప్రచురించిన మరుసటి రోజు వెలువడిన బిజినెస్ స్టాండర్డ్ కథనం, జనవరి 10 'హిందూ' సంపాదకీయం వ్యవసాయంలో క్షీణత గురించి నొక్కిచెప్పాయి. జిడిపి లోనే, వాణిజ్యం, హోటల్, రవాణా, కమ్యూనికేషన్ కూడా గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే క్షీణించాయి. వీటన్నింటిలో గత సంవత్సరం 14 శాతం వృద్ధి ఉంటే, ఈసారి అది 6.3 శాతానికి పడిపోయింది. ఉపాధి అందుబాటులో ఉన్న అన్ని రంగాల్లో వృద్ధి తక్కువగా ఉంది.

దేశంలోని శ్రామిక శక్తిలో 47 శాతం వ్యవసాయ రంగంలో ఉన్నారు. దాదాపు 70 శాతం గ్రామీణ కుటుంబాలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నాయి. మరో అంచనా ప్రకారం జనాభాలో దాదాపు సగం మంది (70 కోట్లు) వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. కానీ ప్రస్తుతం రైతులు వ్యవసాయ కూలీలుగా, కాంట్రాక్టు కూలీలుగా మారుతున్నారు. దేశానికి వెన్నెముకగా ఉన్న వ్యవసాయ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మోడీ పాలన పూర్తిగా విస్మరించిందని పతనానికి సంబంధించిన గణాంకాలు తెలియజేస్తున్నాయి. వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు గాని, ఉత్పత్తి ఖర్చులకు తగిన మద్దతునిచ్చేందుకు గాని ఎలాంటి చర్యలూ లేవు. ఎం.ఎస్.స్వామినాథన్ కమిషన్ సిఫార్సు ప్రకారం ఉత్పత్తి వ్యయంలో యాభై శాతం కలిపితే కనీస మద్దతు ధర. దీన్ని చట్టబద్ధంగా నిర్ధారించాలన్నది ఏడాది పాటు సాగిన రైతాంగ సమ్మె ప్రధాన డిమాండ్. అది ఇంకా అమలు కాలేదు.

2023-24లో వివిధ రంగాలకు మొత్తం బడ్జెట్ కేటాయింపులు రూ.45 లక్షల కోట్లు. ఇందులో వ్యవసాయ రంగానికి రూ.1.25 లక్షల కోట్లు మాత్రమే. మొత్తం బడ్జెట్‌లో 2.8 శాతం మాత్రమే. వ్యవసాయానికి ఇంత తక్కువ కేటాయింపులు జరగడం చూస్తుంటే సామాన్య రైతులు వ్యవసాయాన్ని వదిలేయాలని ప్రభుత్వం ఒత్తిడి చేస్తోందని స్పష్టమవుతోంది. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఒఇసిడి) 54 దేశాలలో నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, వ్యవసాయానికి బడ్జెట్ మద్దతు లేని దేశం భారతదేశం. 1991 నుండి భారతదేశంలో అమలవుతున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాల తీవ్ర ప్రభావం వ్యవసాయంపైన ఉంది. వ్యవసాయ రంగంలో ఎక్కడ చూసినా రుణాలు అందక, తీసుకున్న అప్పులు తీర్చలేక, వడ్డీ వ్యాపారుల వలలో చిక్కుకుని, తమ ఉత్పత్తులకు తగిన ధర లభించక జీవనం సాగిస్తున్న దయనీయ పరిస్థితి మనకు కనిపిస్తుంది. మూడు దశాబ్దాల్లో మూడు లక్షల మంది రైతులు ప్రాణాలు తీసుకున్నారు. 1991 నుంచి 2011 మధ్య కాలంలో కోటిన్నర మంది రైతులు వ్యవసాయాన్ని వదులుకున్నారు. దాదాపు పదేళ్ల నరేంద్ర మోడీ పాలనలోనే 1,00,474 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు (నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో అంచనాలు). 2021లో 10,881 మంది, 2022లో 11,290 మంది ప్రాణాలు కోల్పోయారు.

ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం ప్రయివేటు బీమా కంపెనీలకు కోట్లకు పడగలెత్తే మార్గంగా మారింది. 2019లో ప్రకటించిన పి.ఎం కిసాన్ సమ్మాన్ పథకం, రైతులకు సంవత్సరానికి రూ.6,000 అందజేస్తుంది. ఇది కొంతమందికి మాత్రమే అందుబాటులో ఉంది. భారతదేశ స్థూల దేశీయోత్పత్తిలో వ్యవసాయం వాటా 1991లో 35 శాతం ఉండగా 2022-23 నాటికి 15 శాతానికి తగ్గిందని ప్రభుత్వమే ఇటీవల పార్లమెంటుకు తెలియజేసింది. దీన్నిబట్టి చూస్తే వ్యవసాయానికి తగిన ప్రాధాన్యం లేదని స్పష్టమవుతోంది. ఆర్థిక సర్వే 2016 ప్రకారం, 17 రాష్ట్రాల్లో వ్యవసాయ కుటుంబాల సగటు వార్షిక ఆదాయం రూ.20,000. అంటే నెలకు రూ.1700. రైతుల ఆదాయం వెనక్కు వెళ్లింది తప్ప ఏమాత్రం ముందుకు సాగలేదు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని మోడీ ప్రకటించారు మరి!

వ్యవసాయ రంగంలోని వాస్తవాలను దాచి పెడుతున్నారని, ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటోందని ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిరోజూ ఊదరగొడుతున్నారు. దేశానికి తిండి పెట్టే అట్టడుగు వర్గాల రైతుల పట్ల వారికి దయ, ప్రేమ లేదు. వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఏడాది పాటు సాగిన రైతుల సమ్మెను అనివార్య పరిస్థితులలో ముగించేందుకు గాను కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు. మనందరికీ అన్నం పెట్టే రైతుపై మృత్యుపాశం విసిరేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నించింది. పోరాటమే రైతు ముందున్న ఏకైక మార్గం. గణతంత్ర దినోత్సవమైన జనవరి 26న జిల్లా స్థాయిలో దేశవ్యాప్తంగా చేయనున్న ట్రాక్టర్ ర్యాలీలు కొత్త పోరాటాలకు నాంది కానున్నాయి.

('దేశాభిమాని' సౌజన్యంతో)

కార్పొరేట్లే కారణం

- పేదరికం, అసమానతలపై ఆక్స్‌ఫామ్ నివేదిక
- ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్న సంపన్నుల ఆదాయం
- కడు పేదలవుతున్న అభాగ్యులు

ప్రపంచంలో అత్యంత ధనవంతులైన ఐదుగురి సంపద 2020 నుండి రెట్టింపుకు పైగా పెరిగింది. అదే సమయంలో 4.8 బిలియన్ల మంది... అంటే జనాభాలో 60శాతం మంది మరింత పేదలుగా మారారు. ఈ లెక్కన చూస్తే ప్రపంచంలో ఏ ఒక్కరూ పేదరికంతో బాధపడకుండా ఉండాలంటే 229 సంవత్సరాలు పడుతుంది. ఈ మేరకు ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ ప్రచురించిన నివేదికను దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సు సందర్భంగా విడుదల చేశారు. 'ఈ అంతరాలను మేం గమనిస్తున్నాం. కోవిడ్, ద్రవ్యోల్బణం, యుద్ధం వంటి ప్రతికూల పరిణామాలతో కోట్లాది మంది ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. మరోవైపు బిలయనీర్ల సంపద ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతోంది. అసమానత అనేది యాధృచ్ఛికం కాదు. కార్పొరేట్ సంస్థలు అందరి ప్రయోజనాలను ఫణంగా పెట్టి మరింత సంపదను తమకు అందజేయాలని సంపన్న వర్గం కోరుకుంటుంది' అని ఆక్స్‌ఫామ్ తాత్కాలిక ఎగ్జిక్యుటివ్ డైరెక్టర్ అమితాబ్ బెహర్ ఓ ప్రకటనలో తెలిపారు.

న్యూఢిల్లీ : అభివృద్ధి చెందిన దేశాలకు, వర్ధమాన దేశాలకు మధ్య అసమానతల వ్యత్యాసం గత పాతిక సంవత్సరాల్లో మొదటిసారి పెరిగింది. ప్రపంచ సంపదలో 69శాతం అభివృద్ధి చెందిన దేశాల వద్దే ఉంది. అలాగే బిలియనీర్ల సంపదలో కూడా 74శాతం ఆ దేశాలదే. ఒకప్పుడు సంపద వలసవాద, సామ్రాజ్యవాద దేశాలకే పరిమితమై ఉండేది. అయితే ఇప్పుడు వలసవాదం అంతరించిపోవడంతో వర్ధమాన దేశాలతో నయా వలసవాద సంబంధాలు మొదలయ్యాయి. దీంతో ఆర్థిక అసమానతలు శాశ్వతంగా అలాగే ఉండిపోయాయి. సంపన్న దేశాలకు అనుకూలంగా ఆర్థిక నిబంధనలు రూపొందాయి. బహుళజాతి కార్పొరేట్ సంస్థలు సంపదను సృష్టించి, సంపన్నులకే అందిస్తున్నాయి. ఇదిలా ఉండగా అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం అసమానతలు తిరిగి ప్రారంభమయ్యాయి. అట్టడుగు వర్గాలు, జాతుల సమూహాలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నాయి.

కార్పొరేట్ శక్తుల దురాశే కారణం

కార్పొరేట్ సంస్థల దురాశ అసమానతలకు దారి తీస్తోంది. ప్రపంచంలోని పది అతి పెద్ద కార్పొరేట్ సంస్థల్లో ఏడు సంస్థల సీఈఓలు లేదా ప్రధాన వాటాదారులు బిలియనీర్లే. ఈ కంపెనీల సంపద 10.2 ట్రిలియన్ల డాలర్లు. లాటిన్ అమెరికా, ఆఫ్రికాలోని అన్ని దేశాల సంయుక్త జీడీపీని వీరి సంపద దాటేసింది. వరల్డ్ బెంచ్‌మార్కింగ్ అలయన్స్ సంస్థ నుండి తీసుకున్న సమాచారాన్ని ఆక్స్‌ఫామ్ విశ్లేషించింది.

ప్రపంచంలో అతి పెద్ద 1,600 కంపెనీల్లో కేవలం 0.4శాతం కంపెనీలు మాత్రమే తమ వద్ద పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు చెల్లిస్తున్నాయని ఆ విశ్లేషణలో తేలింది. కార్పొరేట్ సంస్థల్లో వాటాదారులుగా ఉన్న సంపన్నులు తమ హోదా కారణంగా మరింత ఆర్థిక ప్రయోజనం పొందుతున్నారు. అత్యంత సంపన్నులైన ఒక శాతం మంది వాటాదారులకు ప్రపంచ ఆర్థిక ఆస్తుల్లో 43% వాటాలు ఉన్నాయి. పశ్చిమాసియా, మధ్యప్రాచ్య ప్రాంతంలో ఇది 48శాతంగా, ఆసియాలో 50శాతంగా, యూరప్‌లో 47శాతంగా ఉంది. 2022 జూలై, 2023 జూన్ మధ్య కాలంలో 93 బడా కార్పొరేట్ సంస్థలు ఆర్జించిన ప్రతి వంద డాలర్ల లాభంలోనూ 82 డాలర్లు వాటాల బైబ్యాక్, డివిడెంట్ల రూపంలో వాటాదారులకు వెళుతున్నాయి. 2023 జూన్‌తో ముగిసిన 12 నెలల కాలంలో ప్రపంచంలోని 148 బడా కార్పొరేట్ సంస్థలు 1.8 ట్రిలియన్ డాలర్ల లాభాలను మూటకట్టుకున్నాయి. వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ ల్యాబ్ అనే సంస్థ 2022లో తెలిపిన వివరాల ప్రకారం ప్రపంచ జనాభాలో అత్యంత పేదలుగా ఉన్న 50శాతం మంది ప్రపంచ ఆదాయంలో కేవలం 8.5శాతం మాత్రమే పొందగలిగారు.

చాలీచాలని ఆదాయంతో...

ప్రపంచంలో మెజారిటీ ప్రజలు సురక్షితం కాని, అనిశ్చిత పరిస్థితుల్లో గంటల తరబడి పనిచేస్తున్నప్పటికీ చాలీచాలని వేతనాలతో బతుకులు నెట్టుకొస్తున్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా 79.1 కోట్ల మంది కార్మికులు మెరుగైన వేతనాలు పొందలేకపోయారు. గత రెండు సంవత్సరాల కాలంలో వారు 1.5 ట్రిలియన్ డాలర్ల ఆదాయాన్ని కోల్పోయారు. ఇది ప్రతి కార్మికుడికి ఇరవై ఐదు రోజుల వేతనానికి సమానమని ఆక్స్‌ఫామ్ తెలిపింది. ధనికుల సంపద, కార్మికుల వేతనాల మధ్య వ్యత్యాసం బాగా పెరిగిపోతోంది. ఆరోగ్య, సామాజిక రంగాల్లో పనిచేస్తున్న ఓ మహిళా కార్మికురాలు 1,200 సంవత్సరాల్లో సంపాదించే మొత్తాన్ని ఓ ఫార్చ్యూన్ 100 కంపెనీ సీఈఓ కేవలం ఒకే ఒక్క సంవత్సర కాలంలోనే సంపాదిస్తాడు.

ఆ శక్తులదే గుత్తాధిపత్యం

ఆదాయంలో లింగ వ్యత్యాసం కూడా బాగా కన్పిస్తోంది. ఎలాంటి వేతనం లేకుండా ఇంటిపనికే పరిమితమైన మహిళలు ఆర్థిక వ్యవస్థకు 10.8 ట్రిలియన్ డాలర్ల ప్రయోజనం చేకూరుస్తున్నారు. ప్రపంచ టెక్ పరిశ్రమ నుండి లభిస్తున్న మొత్తంతో పోలిస్తే ఇది మూడు రెట్లు అధికం.

ఈ పరిశ్రమ ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాల మద్దతు, సబ్సిడీలతో ప్రయోజనం పొందుతోంది. ప్రపంచంలో అసమానతలు పెరగడానికి గుత్తాధిపత్య కార్పొరేట్ శక్తులు కారణమవుతున్నాయి. ఈ శక్తులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను, ప్రభుత్వాలను తమ గుప్పిట్లో పెట్టుకొని వాటిని ప్రభావితం చేస్తున్నాయి. కార్మిక చట్టాలు, విధానాలను సైతం అవే రూపొందిస్తున్నాయి.

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ జరిపిన ఓ అధ్యయనాన్ని కూడా ఆక్స్‌ఫామ్ తన నివేదికలో ఉటంకించింది. అమెరికాలోని ఉత్పాదక రంగంలో కార్మికుల వాటా 76శాతం మేర పడిపోవడానికి ఈ కార్పొరేట్ శక్తులే కారణమవుతున్నాయి. ఈ శక్తులు కార్మికులు, చిన్న వ్యాపారులను అణచివేస్తున్నాయి. ఉదాహరణకు 1995-2015 మధ్యకాలంలో 60 ఔషధ తయారీ కంపెనీలు పది బడా ఫార్మా సంస్థల్లో విలీనం అయ్యాయి. 1975-2019 మధ్య అనేక సంస్థలు రికార్డు స్థాయిలో లాభాలు ఆర్జించినప్పటికీ కార్పొరేట్ పన్ను రేటు 23% నుండి 17%కి తగ్గింది.

భూగర్భ జలం కలుషితమయం

- హర్యానా18 జిల్లాల్లో అధికస్థాయిలో ఆర్సెనిక్, ఫ్లోరైడ్

చండీగఢ్ : బిజెపి పాలిత రాష్ట్రం హర్యానాలో స్వచ్ఛమైన నీరు దొరకటమే కష్టంగా మారుతున్నది. ప్రమాదకర మూలకాల కారణంగా ఇక్కడి భూగర్భ జలాలు విషపూరితంగా మారుతున్నాయి. హర్యానాలోని 18 జిల్లాల్లోని 51 ఆవాసాలలో భూగర్భ జలాలు ఆర్సెనిక్‌తో కలుషితమైనట్టు నిర్ధారణ అయింది. ఉండాల్సిన స్థాయి కంటే అనేక రెట్లు అధికంగా విషపూరిత మూలకాలు ఉన్నట్టు వెల్లడైంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ఆర్సెనిక్‌ను విషపూరిత మూలకంగా గుర్తించింది. తాగునీటిలో అధిక ఆర్సెనిక్ స్థాయిలు.. క్యాన్సర్, చర్మ గాయాలు, హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహంతో ముడిపడి ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక హర్యానాలోని 20 జిల్లాల్లోని 136 ప్రాంతాలు ఫ్లోరైడ్-కలుషితమైన భూగర్భజలాలతో ఇబ్బంది పడుతున్నాయి. ఫ్లోరైడ్ స్థాయిలు కూడా అనుమతించిన స్థాయిలకు మించి అనేక రెట్లు అధికంగా ఉన్నాయి. పరిస్థితి తీవ్రతను గుర్తించిన నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) అనేక రాష్ట్రాల్లో భూగర్భ జలాల్లో ఆర్సెనిక్, ఫ్లోరైడ్ కలుషితానికి సంబంధించిన చర్యలను ప్రారంభించింది. గతేడాది డిసెంబర్ 20న ట్రిబ్యునల్ ప్రధాన కార్యదర్శి ద్వారా హర్యానాకు నోటీసు జారీ అయింది. దీనిపై ప్రతిస్పందనను డిమాండ్ చేసింది. ప్రతిస్పందనగా.. హర్యానా జలవనరుల అథారిటీ చైర్‌పర్సన్ కేష్ని ఆనంద్ అరోరా జనవరి 18న ముఖ్యమంత్రితో సమావేశాన్ని ప్రకటించారు. అరోరా తాగునీటి నాణ్యతను పర్యవేక్షించటం ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఈ పరిస్థితి ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు కలిగిస్తుందని, హర్యానాలో నీటి కాలుష్య సంక్షోభాన్ని పరిష్కరించడానికి తక్షణ చర్యలు అవసరమని సామాజికవేత్తలు అంటున్నారు.

'మహా' ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు

- స్పీకర్‌తో పాటు 14 మందికి

ముంబయి : మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌తోపాటు ఉద్ధవ్ థాక్రే వర్గానికి చెందిన 14 మంది ఎమ్మెల్యేలకు బాంబే హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయస్థానం ఈ నోటీసులు పంపింది. మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నార్వేకర్‌తో పాటు ఉద్ధవ్ థాక్రే వర్గానికి చెందిన 14 మంది ఎమ్మెల్యేలు నోటీసులు అందుకున్నవారిలో ఉన్నారు. థాక్రే వర్గం ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయకూడదన్న నార్వేకర్ నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ పిటిషన్లు దాఖలయ్యాయి. పిటిషన్ల విచారణ సందర్భంగా న్యాయమూర్తులు జస్టిస్. గిరీష్ కులకర్ణి, జస్టిస్ ఫిర్దోష్ పూనివాలాలతో కూడిన డివిజన్ బెంచ్ మహారాష్ట్ర లెజిస్లేచర్ సెక్రెటేరియట్‌కు కూడా నోటీసు జారీ చేసింది.

హర్యానా మాజీ సిఎంను విచారించిన ఇడి

చండీగఢ్ : హర్యానా మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత భూపేంద్ర సింగ్ హుడాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారించింది. 2004 -2007 మధ్య మానేసర్‌లో భూసేకరణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఇడి బుధవారం ఆయనను విచారించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

'బుల్లెట్' ట్రైన్ రానుంది..!

- చెన్నయ్-మైసూర్ దూరం తగ్గనుంది
- ప్రత్యేక రైల్వేట్రాక్‌కు భూసేకరణ
- పనులు చేపట్టేలా ఎల్అండ్ టి యత్నం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

ఉమ్మడి చిత్తూరు జిల్లా రైల్వే పరంగా ఎంతో వెనకబడి ఉంది. జిల్లాల విభజన తరువాత ఈ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఈ నేపథ్యంలో చిత్తూరు మీదుగా బుల్లెట్ ట్రైన్ రానుందనేది ఈ ప్రాంతవాసులకు శుభవార్తే. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం గాంధీనగర్ నుంచి ముంబాయికి బుల్లెట్ ట్రైన్ పనులు జరుగుతున్నాయి. ఇది దేశంలో మొట్టమొదటి బుల్లెట్ ట్రైన్ అవుతుంది. అలాగే చెన్నై నుంచి మైసూర్‌కు బుల్లెట్ ట్రైన్ నడపాలని కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. చెన్నై నుంచి బెంగళూరు వయా మైసూరు వెళ్లాలంటే సుమారు పది గంటలు సమయం పడుతుంది. బుల్లెట్ ట్రైన్ పనులు పూర్తయితే చెన్నై నుంచి మైసూర్‌కు సుమారు రెండు నుంచి రెండున్నర గంట సమయం పడుతుంది. ఉమ్మడి చిత్తూరు జిల్లా మీదుగా ఈ బుల్లెట్ ట్రైన్ నడపడానికి రైల్వే ఉన్నతాధికారులు ప్రణాళికను రచించారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లా ఇటు కర్ణాటక అటు తమిళనాడు సరిహద్దు కావడంతో ఇటు వ్యాపారంగా అటు విద్య, వైద్య ఎంతోమంది చిత్తూరు జిల్లా వాసులకు బుల్లెట్ ట్రైన్ రావడంతో ఎంతో సమయం కలిసి రానుంది. చెన్నై హార్డ్‌వేర్ రంగంలో అభివద్ధి చెందగా, మైసూరు సాఫ్ట్‌వేర్ రంగంలో అభివద్ధి చెందింది. ఈ రెండు రాష్ట్రాల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులు ఎంతోమంది విద్య వైద్య పరంగాప్రయాణం సాగిస్తూ ఉంటారు. సరైన రవాణా వ్యవస్థ లేకపోవడంతో ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులు ఇబ్బందులు అన్ని ఎన్ని కావు. గత రైల్వే బడ్జెట్లో చెన్నై మైసూర్ మధ్య బుల్లెట్ ట్రైన్ నడపాలని కేంద్ర బడ్జెట్లో ప్రతిపాదనలు తయారు చేశారు. అందుకు అనుగుణంగా ఈ పనులు సాగుతున్నాయి. బుల్లెట్ ట్రైన్ కు ప్రత్యేక రైల్వే ట్రాక్ ఏర్పాటు చేయాలని అందుకు తగ్గట్టుగా ప్రణాళికను రచిస్తున్నారు.

ఈ పనులు దక్కించుకోవడానికి ఎల్ అండ్ టి సంస్థ ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. చెన్నై మైసూర్ మధ్య బుల్లెట్ ట్రైన్ పనులు ఐదేళ్ల లోపు పూర్తి చేయాలని కేంద్రం భావిస్తుంది. బుల్లెట్ ట్రైన్ చిత్తూరు మీదుగా వెళ్లడం వల్ల ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.మూడు రాష్ట్రాల మీదుగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకను కలుపుతూ 340 గ్రామాల మీదుగా బుల్లెట్ ట్రైన్ రాకపోకలు సాగించేలా అధికారులు డీపీఆర్ రూపొందించారు. సాధారణంగా చెన్నై నుంచి మైసూర్‌కు రైలులో వెళ్లాలంటే దాదాపు 10 గంటల సమయం పడుతుంది. అదే బుల్లెట్ ట్రైన్‌లో అయితే కేవలం 2 గంటల్లోనే గమ్యం చేరుకోవచ్చు. ఈ ట్రైన్‌కు చిత్తూరులో స్టాపింగ్ ఇవ్వడంతో జిల్లావాసులకు సైతం సేవలందించనుంది.

చిత్తూరు స్టాపింగ్ మీదుగా...

జిల్లాలోని 41 గ్రామాల మీదుగా బుల్లెట్ ట్రైన్ ప్రయాణించనుంది. ఈ మేరకు 435 కిలోమీటర్ల వరకు 18 మీటర్ల వెడల్పుతో ఫ్లైఓవర్ నిర్మించేందుకు డిజైన్ రూపొందించారు. హైదరాబాద్‌కు చెందిన ఓ సంస్థ ఇప్పటికే శాటిలైట్, ల్యాండ్ సర్వే పూర్తి చేసింది. 750 మంది ప్రయాణికులతో గంటకు 250 నుంచి 350 కిలోమీటర్ల వేగంతో బుల్లెట్ ట్రైన్ వెళ్లేందుకు వీలుగా ఫ్లైఓవర్‌ను నిర్మించనున్నారు. గుడిపాల మండలంలోని 189 కొత్తపల్లె వద్ద చిత్తూరు స్టాపింగ్ ఏర్పాటు చేస్తున్నారు.

రైతులకు ఐదు రెట్లు పరిహారం

ఎన్‌హెచ్ఎస్ఆర్‌సీఎల్ అధికారులు భూసేకరణలో భాగంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నారు.. 41 గ్రామాలకు గాను 30 గ్రామాలకు చెందిన రైతులతో ఇప్పటికే సమావేశాలు పూర్తి చేశారు. వారి అభిప్రాయాలను పకడ్బందీగా సేకరిస్తున్నారు. భూములు ఇచ్చిన వారి కుటుంబంలో చదువుకున్న వారికి ఏదో ఒకవిధంగా ఉద్యోగావకాశం కల్పిస్తామని అధికారులు హామీ ఇస్తున్నారు. దీనిపై పలువురు రైతులు సుముఖత వ్యక్తం చేసినట్లు అధికారులు వెల్లడిస్తున్నారు.బుల్లెట్ ట్రైన్‌లో ప్రయాణం సౌకర్యవంతంగా ఉంటుంది.

కేవలం రెండు గంటల్లోనే చైన్నె నుంచి మైసూర్‌కు వెళ్లిపోవచ్చు. మొత్తం ఫ్లైఓవర్ మీద వేసిన ట్రాక్‌పైనే రైలు వెళుతుంది. ఇందుకోసం భూసేకరణ చేపట్టాం. రైతులకు మార్కెట్ ధర కంటే ఐదు రెట్లు పరిహారం ఇవ్వాలని నిర్ణయించారు.

ఆర్మీ ఉద్యోగి అదృశ్యం

ప్రజాశక్తి-కొమరోలు (ప్రకాశం జిల్లా)

ప్రకాశం జిల్లా కొమరోలు మండలం ఎర్రపల్లెకు చెందిన ఆర్మీ ఉద్యోగి అదృశ్యమైన ఘటన బుధవారం ఆలస్యంగా వెలుగు చూసింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్రపల్లెకు చెందిన వీరబ్రహ్మానందరెడ్డి ఆర్మీ ఉద్యోగిగా కోల్‌కత్తాలోని బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల సెలవుపై స్వగ్రామం వచ్చారు. సెలవుల అనంతరం తిరిగి విధులకు వెళ్లేందుకు ఈ నెల 8న కొమరోలు వద్ద రైలు ఎక్కారు. కోల్‌కత్తా చేరుకున్నారు. అనంతరం అక్కడ ఆయన ఆటో ఎక్కారు. అప్పటి నుంచి కనిపించడం లేదు. విధులకు హాజరు కాకపోవడంతో ఆర్మీ అధికారులు కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. వీరబ్రహ్మానందరెడ్డికి ఫోన్ చేసినా స్పందన లేకపోవడంతో కుటుంబ సభ్యులు కోల్‌కత్తా వెళ్లి అక్కడి పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. పోలీసులు పుటేజిలను పరిశీలించగా.. కోల్‌కత్తా రైల్వేస్టేషన్ వద్ద ఈ నెల 10న ఆటో ఎక్కినట్లు కనపడింది. వీరబ్రహ్మానందరెడ్డికి భార్య, తల్లిదండ్రులు ఉన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాణాసంచా కర్మాగారంలో భారీ పేలుడు..

- 20 మంది మృతి

థాయ్‌లాండ్ : థాయ్‌లాండ్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. సెంట్రల్ సుఫాన్ బురి ప్రావిన్స్‌లో గల సాలా ఖావో టౌన్‌షిప్ సమీపంలోని ఓ బాణాసంచా కర్మాగారంలో భారీ పేలుడు సంభవించడంతో 20 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని పోలీసు అధికారులు తెలిపారు.

సిఆర్‌పిఎఫ్ క్యాంపులపై మావోయిస్టుల దాడి

- తొమ్మిది మంది జవాన్లకు గాయాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని మూడు బేస్ క్యాంపులపై మావోయిస్టులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో తొమ్మిది మంది జవాన్లకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటన బీజాపూర్ జిల్లా పామేడు పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. సిఆర్‌పిఎఫ్ ఉన్నతాధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పామేడులో ఉన్న మూడు సిఆర్‌పిఎఫ్ క్యాంపులను మూడు వైపుల నుంచి మావోయిలు చుట్టుముట్టారు. ఒకేసారి రాకెట్ లాంచర్‌లతో మెరుపు దాడులు చేశారు. వెంటనే అప్రమత్తమైన సిఆర్‌పిఎఫ్ జవాన్లు మావోయిస్టుల కాల్పులను తిప్పికొట్టారు. మావోయిస్టులు మూడు క్యాంపులను చుట్టుముట్టి కాల్పులు జరపడంతో పామేడు పోలీసు స్టేషన్ సిబ్బంది చీకట్లో బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. సుమారు తొమ్మిదిమంది జవాన్లకు స్వల్ప గాయాలయ్యాయని తెలిసింది. ధర్మారం గ్రామంలో సిఆర్‌పిఎఫ్ క్యాంపుల నిర్మాణానికి నిరసనగా ఈ కాల్పులు జరిగినట్లు తెలుస్తోంది. సుమారు 300 మంది మావోయిస్టులతోపాటు పెద్దఎత్తున సానుభూతిపరులు, కొరియర్లు ఈ దాడిలో పాల్గొన్నట్టు సమాచారం.

HDFC BANK We understand your world

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, ఇ.నం.21/25, హెడ్ పోస్టు ఆఫీసు ఎదురుగా, బ్యాంక్ స్ట్రీట్, నూజివీడ్-521201, ఆంధ్రప్రదేశ్.

సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

1. మెసర్స్ మురళీధర రావు పౌల్ట్రి ఫారం, ఆర్.ఎస్.నం.66-3, వెంకటాయపాలెం, నూజివీడ్ మండలం, కృష్ణా జిల్లా-521201 **(దరఖాస్తుదారు), 2. శ్రీ తిరువూరు మురళీధర రావు,** తండ్రి/భర్త శ్రీరాములు తిరువూరు, డోర్ నం.14-47, పటమట, నూజివీడ్ మండలం, కృష్ణా జిల్లా-521180 **(సహ-అభ్యర్థి), 3. శ్రీ తిరువూరు శంకర రావు,** తండ్రి/భర్త మురళీధర రావు తిరువూరు, డోర్ నం.14-47, పటమట, నూజివీడ్ మండలం, కృష్ణా జిల్లా-521180 **(సహ-అభ్యర్థి), 4. శ్రీ తిరువూరు కనక దుర్గ,** తండ్రి/భర్త మురళీధర రావు తిరువూరు, డోర్ నం.14-47, పటమట, నూజివీడ్ మండలం, కృష్ణా జిల్లా-521180 **(హామీదారు)** అనువారు మా **నూజివీడ్ శాఖ** నుండి రుణసదుపాయం పొందియున్నారు. సదరు రుణగ్రహీతలు రుణంను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, వారి ఖాతా **23.7.2023న** ఎన్‌పిఏ గా వర్గీకరించబడినవి, ఈ దృష్ట్యా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద, వారి గతంలో తెలిసిన చిరునామాకు తేది **19.12.2023** నాటి డిమాండ్ నోటీసు జారీచేయబడి, **రూ.3,17,47,446.86 పై.లు (రూపాయలు మూడు కోట్ల పదిహేడు లక్షల నలభై ఏడు వేల నాలుగు వందల నలభై ఆరు మరియు ఎనభై ఆరు పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. అయితే, అది పోస్టల్ అధికారులచేత డెలివర్ కాకుండానే వెనుదిరిగినది. అదుకుగాను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1) యొక్క నియమాలలో, 60 రోజుల్లోగా **రూ.3,17,47,446.86 పై.లు (రూపాయలు మూడు కోట్ల పదిహేడు లక్షల నలభై ఏడు వేల నాలుగు వందల నలభై ఆరు మరియు ఎనభై ఆరు పైసలు మాత్రమే)**లను మరియు **19.12.2023** నుండి తదుపరి వడ్డీతో మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా పై సదరు రుణగ్రహీతలను కోరుతూ ఈ ప్రచురణ ప్రచురించబడుచున్నది. లేని పిమ్మట, సదరు చట్టంతో అనుసరించి మరియు దాని క్రింద రూపొందించిన రూల్స్‌తో అనుసరించి, ఇందు దిగువ వివరించిన మరిన్ని వివరాలననుసరించి, స్వాధీనంచేసుకునుటకు, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అదికారాలను బ్యాంకు వినియోగించుకొంటుంది.

ఆస్తుల షెడ్యూలు

ఐటెం నం.1: ఎస్ఆర్ఓ నూజివీడ్ యొక్క పత్రం నం.327/2011 ద్వారా కవరుచేయబడు షెడ్యూలు
తిరువూరు మురళీధర రావు పేరున ఉన్న కృష్ణా జిల్లా, నూజివీడ్ ఎస్ఆర్ఓ, నూజివీడ్ మండలం, వెంకటాయపాలెం గ్రామం యొక్క ఆర్ఎస్ నం.66/3 లో ఎక.3.60సెంట్లు (17424చ.గ.లు) విస్తీర్ణపు ఆస్తి. సరిహద్దులు: తూర్పు: డొంక, దక్షిణం: వెండర్స్ ల్యాండ్, పడమర: వాగు, ఉత్తరం: డొంక బాట. (అందులో పౌల్ట్రి షెడ్స్ యొక్క నిర్మాణంతోపాటు)

ఐటెం నం.2: ఎస్ఆర్ఓ నూజివీడ్ యొక్క పత్రం నం.244/2007 ద్వారా కవరుచేయబడు షెడ్యూలు
తిరువూరు మురళీధర రావు పేరున ఉన్న కృష్ణా జిల్లా, నూజివీడ్ ఎస్ఆర్ఓ, నూజివీడ్ మండలం, నూజివీడ్ గ్రామం యొక్క ఆర్ఎస్ నం.859/7 లో ఎక.0.94సెంట్లు (4549.60చ.గ.లు) విస్తీర్ణపు ఆస్తి. సరిహద్దులు: తూర్పు: ఆటో నగర్ యొక్క ల్యాండ్, దక్షిణం: ఆటో నగర్ & టి. సుశీల యొక్క ల్యాండ్, పడమర: టి. మురళీధర రావు & సిహెచ్.శోభ్నాచలం ల లాండ్, ఉత్తరం: బి. పార్వతి సింగ్& ఇతరుల ల్యాండ్. (అందులో పౌల్ట్రి యొక్క కోడిపిల్లలు& గ్రోవర్స్ షెడ్స్ యొక్క నిర్మాణంతోపాటు).

ఐటెం నం.3: ఎస్ఆర్ఓ నూజివీడ్ యొక్క పత్రం నం.244/2007 ద్వారా కవరుచేయబడు షెడ్యూలు
తిరువూరు మురళీధర రావు పేరున ఉన్న కృష్ణా జిల్లా, నూజివీడ్ ఎస్ఆర్ఓ, నూజివీడ్ మండలం, నూజివీడ్ పట్టణం యొక్క ఆర్ఎస్ నం.463/1 లో 767.50చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి. సరిహద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు& కె. వెంకట దాసు సైటు, దక్షిణం: కొంత విస్తీర్ణంతో కె. వెంకట దాసు సైటు మరియు కొంత విస్తీర్ణంతో కె. సత్యనారాయణ సైటు, పడమర:డి. పాపు రావుచే విక్రయించిన సైటు, ఉత్తరం: కొంత విస్తీర్ణంతో ఎస్‌కె సర్దార్ సైటు & కొంత విస్తీర్ణంతో ఎస్. శంకర రావు యొక్క ప్రహరీగోడ. (అందులో డోర్ నం.14-47తో పౌల్ట్రి షెడ్స్ యొక్క నిర్మాణంతోపాటు)

ఐటెం నం.4: ఎస్ఆర్ఓ నూజివీడ్ యొక్క పత్రం నం.380/1996 ద్వారా కవరుచేయబడు షెడ్యూలు
తిరువూరు మురళీధర రావు పేరున ఉన్న కృష్ణా జిల్లా, నూజివీడ్ ఎస్ఆర్ఓ, నూజివీడ్ మండలం, నూజివీడ్ మున్సిపాలిటీ, నూజివీడ్ పట్టణం యొక్క ఆర్ఎస్ నం.863 లో ఎక.0.70సెంట్లు (3388చ.గ.)ల విస్తీర్ణపు ఆస్తి. సరిహద్దులు: తూర్పు: టి. సావిత్రమ్మ ల్యాండ్, దక్షిణం: టిఎల్‌వి అనసూయమ్మ ల్యాండ్, పడమర: ఎస్. నాగేంద్ర రావు యొక్క ల్యాండ్, ఉత్తరం: టి. కోట్వేర రావు రావు ల్యాండ్. (అందులో పౌల్ట్రి కోడిపిల్లలు& గ్రోవర్స్ పౌల్ట్రి షెడ్స్ యొక్క నిర్మాణంతోపాటు)

ఐటెం నం.5: ఎస్ఆర్ఓ నూజివీడ్ యొక్క పత్రం నం.4055/1987 ద్వారా కవరుచేయబడు షెడ్యూలు
తిరువూరు కనక దుర్గ పేరున ఉన్న కృష్ణా జిల్లా, నూజివీడ్ ఎస్ఆర్ఓ, నూజివీడ్ మండలం, నూజివీడ్ మున్సిపాలిటీ, నూజివీడ్ పట్టణం యొక్క ఆర్ఎస్ నం.407/2 లో 403.75చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి. సరిహద్దులు: తూర్పు: వ్యవసాయ కాలువ, దక్షిణం: టి. జయమ్మ ల్యాండ్, పడమర: ఉమ్మడి బాట& వ్యవసాయ కాలువ, ఉత్తరం: వెండర్స్ ల్యాండ్ (అందులో డోర్ నం.24-75/6తో ఆర్‌సిసి రూఫ్డ్ భవనముతోపాటు)
ఈ నోటీసు క్రింద డిమాండ్‌తో దయచేసి గమనించగలరు మరియు అన్ని అవిజ్ఞప్తులను నివారించండి. ఇందు తదుపరి అవసర చర్యలును అనుసరించనట్లైతే, అన్ని ఖర్చులు& బాధ్యతల కొరకు మీరు బాధ్యులగు ఆస్కారం ఉంటుంది.

తేది: 17.01.2024 అధీకృత అధికారి,
ప్రదేశం: నూజివీడ్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరపున

APCOB

ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
(గవర్నమెంట్ పార్ట్‌నర్డ్ షెడ్యూల్డ్ బ్యాంక్)
హెడ్ ఆఫీస్: 27-29-28, ఎన్.టి.ఆర్. సహకార భవన్, గవర్నర్ పేట, విజయవాడ-520002,
ఫోన్ : 95817 14280, 85004 84152

బహిరంగ వేలము

(డిప్యూటీ రిజిస్ట్రార్, సహకార సంఘములు / ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ, ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ వారి ఉత్తర్వుల మేరకు)

డిక్రీదారు బ్యాంకు : ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, గవర్నర్‌పేట బ్రాంచ్
ARC No.191/SOD-FITL/Vijayawada/2022, dt.20.10.2022 EP No.1430/915/58/Governorpet/2023
తీర్పు ఋణగ్రస్తులు : శ్రీమతి డి. భద్రమ్మ & శ్రీ డి. రాజు

పైన తెలుపబడిన తీర్పు ఋణగ్రస్తుల నుండి బకాయి మొత్తం **తేది.19.12.2023 నాటికి రూ.16,75,072/- (అక్షరాల పదహారు లక్షల డెబ్బై ఐదు వేల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే)** మరియు ఎఫ్ఐటిఎల్ బకాయి **రూ.2,78,522/- (అక్షరాల రెండు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఐదు వందల ఇరవైరెండు రూపాయలు మాత్రమే)** + తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
పైన తెలుపబడిన తీర్పు ఋణగ్రస్తులు చెల్లించకపోయినందున ఈ దిగువ తెలుపబడిన స్థిరాస్తి **APCOB, గవర్నర్‌పేట బ్రాంచ్, విజయవాడ** ఆవరణములో **తేది.23-01-2024 న ఉ॥ గం॥ 11.30 ని.లకు** బహిరంగ వేలము ద్వారా విక్రయించబడును.

స్థిరాస్తి వివరములు

బకాయిదారు పేరు/ చిరునామా	ప్రాంతము/ మండలం	సర్వే నెం. విస్తీర్ణము	షెడ్యూల్ సరిహద్దులు	ధరావత్తు
1) శ్రీమతి డి. భద్రమ్మ, డి.నెం.41-28/6-84, రాణిగారితోట, కృష్ణలంక, విజయవాడ-520013 2) శ్రీ డి. రాజు, డి.నెం.41-28/6-84, రాణిగారితోట, కృష్ణలంక, విజయవాడ-520013	విజయవాడ, కృష్ణలంక, రాణిగారి తోట	ఎన్.టి.ఎస్.నెం.368/3 & 391/1, ఎల్.పి.నెం.11/85, ప్లాట్ నెం.66బి మరియు బ్లాక్ నెం.11, రెవెన్యూ వార్డు నెం.10, డోర్ నెం.41-28/6-84, 48 చ॥గ॥లు లేదా 40.13 చ॥మీ॥లు. **అమ్మకం దస్తావేజు నెం. 180/2019, తేది.07.01.2019**	**తూర్పు :** కొల్లిపర సురేష్ కుమార్ గారికి అమ్మిన ఆస్తి **పడమర :** రోడ్డు **ఉత్తరం :** మారేడు వెంకటేశ్వరమ్మ గారి ఆస్తి **దక్షిణం:** రోడ్డు	రూ. 10,000/- మాత్రమే

పైన తెలుపబడిన స్థిరాస్తుల బహిరంగ వేలములో పాల్గొనదలచినవారు ధరావత్తు రూపేణా చూపబడిన మొత్తము **రూ.10,000/-** లు నగదు రూపముగా **సేల్ ఆఫీసర్, O/o డిప్యూటీ రిజిస్ట్రారు / ఓ.యస్.డి, ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్, గవర్నర్‌పేట, విజయవాడ** వేలము ముందురోజు కాని లేదా వేలము రోజు **ఉ॥ గం॥ 11.00 లకు** జమ చేయవలయును.

గమనిక :
1. వేలములో నిర్ణయించిన పాట మొత్తములో 15% వెనువెంటనే సేల్ ఆఫీసర్ ఖాతాలో జమ చేయవలెను. లేని యెడల పాటదారుడు తాను చెల్లించిన ధరావత్తు తిరిగి ఇవ్వబడదు.
2. మిగిలిన సొమ్ము పాట తేది నుండి 15 రోజులలోగా జమ చేయవలెను. లేని యెడల పాటదారుడు తాను చెల్లించిన మొత్తము సొమ్ము తిరిగి ఇవ్వబడదు.
3. పాటదారుడు పాట సొమ్ము మొత్తముతో పాటు రాష్ట్ర ప్రభుత్వము వారు నిర్ణయించిన స్టాంపు డ్యూటీని కూడా జమచేయవలెను.
4. పై విధముగా చెల్లించని యెడల మళ్ళీ తిరిగి బహిరంగ వేలము ద్వారా అమ్మబడును. దీనికి అగు ఖర్చులకు మరియు ఏర్పడే ఇబ్బందులకు మొదటి పాటదారుడే బాధ్యత వహించవలెను.
5. వేలములో పాల్గొన్నవారు ఇతరుల తరపున అయితే వారి నుంచి వ్రాత పూర్వకముగా ఒక ఆమోదిత ఉత్తరమును దాఖలు చేయవలెను. లేని యెడల వేలము తిరస్కరించబడును.
6. వేలము తేది నుంచి 30 రోజుల తర్వాత, సేల్ కన్ఫర్మేషన్ సర్టిఫికేట్ రిజిస్ట్రారు గారిచే జారీ చేయబడును.
7. అత్యధిక పాటదారుడు మినహా ధరావత్తు సొమ్మును మిగతా పాటదారులందరికీ పాట అనంతరము అనగా సా॥ గం.5.00 లకు తిరిగి ఇవ్వబడును.
8. వేలము ఏ నిమిషములోనైనను ఎట్టి కారణము తెలుపకుండా నిలిపివేయుటకు, వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు సేల్ ఆఫీసర్ గారికి సర్వహక్కులు గలవు.
9. బకాయి దారుడు పాట ముందురోజు సూర్యాస్తమయము లోపల తన ఋణమును పూర్తి పరిష్కారము కావించినచో పాట నిలిపి వేయబడును. ఆసక్తి కలిగిన పాటదారులు ఇతర వివరములకు **సేల్ ఆఫీసర్, O/o డిప్యూటీ రిజిస్ట్రారు / ఓ.యస్.డి, ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు లి., గవర్నర్‌పేట, విజయవాడ, ఫోన్ : 85004 84152** మరియు **బ్రాంచ్ మేనేజర్ గవర్నర్‌పేట, ఫోన్ : 95817 14280** వారి కార్యాలయ సమయములో సంప్రదించవచ్చును.

స్థలము : విజయవాడ
తేది : 17.01.2024
సం/- సేల్ ఆఫీసర్, O/o డిప్యూటీ రిజిస్ట్రార్ / ఓ.యస్.డి.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు లి., గవర్నర్‌పేట, విజయవాడ

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
IDFC FIRST Bank
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) I CIN : L65110TN2014PLC097792
రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హర్రింగ్టన్ రోడ్, చెట్‌పేట్, చెన్నై-600031.
Tel : +91 44 4564 4000 1 Fax: +91 44 4564 4022

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

దిగువ రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** నుండి దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ రుణాలను పొంది యున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల రుణాలకు వారి సంబంధించిన ఆస్తుల తాకట్టు ద్వారా హామీగా చూపబడినవి. ఆ విధంగా వారు సంబంధిత రుణ ఒప్పందాల నియమ& నిబంధనలు పాటించుటలో ఇర్రెగులర్ అయినందున, వారి రుణాలు ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం ఎన్‌పిఏగా వర్గీకరించబడినవి. **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)**కి వారిచే బాకీయున్న మొత్తాలు దిగువ పట్టికలో మరింత స్పష్టంగా వివరించబడిన సదరు నోటీసుల ప్రకారం పేర్కొనబడినవి మరియు సదరు మొత్తాలను తదుపరి వడ్డీతో వర్తించబడును మరియు దానిని వారి సదరు తేదిల నుండి వర్తించు ఒప్పంద రేటు ప్రకారం చెల్లించవలెను.

క్ర. సం.	రుణ ఖాతా నెం.	రుణం రకం	రుణగ్రహీతలు మరియు సహ- రుణగ్రహీతల పేరు	సెక్షన్ 13(2) నోటీసు తేది	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బాకీపడిన మొత్తం	ఆస్తి చిరునామా
1	68766858	ఆస్తి పై రుణం	1) రాజా పెయింట్స్ 2) జయరాజు మురికిపూడి 3) మురికిపూడి సుశీల	30.09.2023	INR 66,78,388.93/-	బ్లాక్ నెం.21, ఫేజ్ 4, ఆటోనగర్, ఆగతవరపాడు గ్రామం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522509 వద్దగల సర్వే నెంబరె 185లోని 267.02 చ.మీ.లు అనగా 319.36చ.గ.ల ల విస్తీర్ణపు ప్లాట్ నెంబరు 20 యొక్క మొత్తంభాగం మరియు సరిహద్దులు: **తూర్పు: 20'-0" వెడల్పు రోడ్ (6.40మీ.లు), పడమర: ప్లాట్ నెం.లు 18& 19 (22.55 మీ.లు), ఉత్తరం: ప్లాట్ నెం.21 (18.28మీ.లు), దక్షిణం: 40'-0" వెడల్పు రోడ్ (24.38మీ.లు)**

మిమ్మలను ఇందుమూలంగా కోరబడునది ఏమనగా, ఈ ప్రకటన తేది నుండి 60 రోజుల్లోగా వారి సంబంధిత తేదీల నుండి దానిపై ఒప్పంద రేటుతో వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీలు మొ॥న వాటితో పై పట్టికలో చూపిన వివరాల ప్రకారం **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** వారికి బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడుచున్నది, విఫలం చెందినచో, క్రింది సంతకందారు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** వారికి బకాయి మొత్తాలను రాబట్టుటకు ఇందు పై పేర్కొన్న తాకట్టుపెట్టిన ఆస్తులపై, SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 క్రింద ప్రొసీడింగ్ ప్రారంభించెదరు. తదుపరి మీరు, అమ్మకం/ లీజు లేదా ఇతర రూపాల ద్వారా గాని సదరు సెక్యూర్డ్ అసెట్‌ను బదిలీచేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద మీరు నిషేధింపబడినారు.

సం/- అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)
తేది: 18-01-2024
ప్రదేశం: గుంటూరు, ఆంధ్రప్రదేశ్

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS + DEPOSITS Translating Dreams into Reality
CIN No.L85110KA1987PLC008699

కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
గుంటూరు బ్రాంచ్, డి.నెం.4-1-1, గాయత్రి ప్లాజా, 1వ అంతస్తు, కొరిటెపాడు మెయిన్ రోడ్, గుంటూరు-522007, ఫోన్: 0863-2333064, సెల్: 76250 79146, e-mail: guntur@canfinhomes.com

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

క్రింది సంతకందారుడు **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** కు అధీకృత అధికారి. సదరు అధికారివారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 2002 యొక్క 54) మరియు 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల 2002 లోని నిబంధన 3తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని దిగువ పేర్కొన్న ఋణగ్రహీత /సహ-ఋణగ్రహీత / హామీదారులకు నోటీసులో తెలిపిన బకాయి నోటీసు అందిన 60రోజుల లోగా చెల్లించమని కోరుతూ ఈ దిగువ తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు ఇవ్వడమైనది.

సదరు బకాయి మొత్తాన్ని ఋణగ్రహీతలు చెల్లించనందు వలన క్రింద వివరించిన ఆస్తిని సదరు నిబంధనలులోని నిబంధన 8 తో చదువుకొనే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని ఈ దిగువ తెలిపిన తేదీన క్రింది సంతకందారుడు **స్వాధీనం** చేసుకొన్నారని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

S. No	ఋణగ్రహీతలు మరియు హామీదారుల పేర్లు	స్థిరాస్తి వివరములు	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తం	స్వాధీనత తేది
1)	**ఋణగ్రహీత:1. శ్రీ గోగన జవహర్ బాబు, తండ్రి : సూర్యనారాయణ. సహ-ఋణగ్రహీత: 2. శ్రీమతి గోగన శ్రీదేవి, భర్త : జవహర్ బాబు.**	గుంటూరు జిల్లా, గుంటూరు సిటీ, కొరిటిపాడు రిజిస్ట్రేషన్, అమరావతి రోడ్, పోస్టల్ కాలనీ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, డి.నెం.4-15-116/బి మరియు డి.నెం. 174/సి, 175/ఎ, యుఎల్‌సి డి.నెం.174/సి సర్వే ప్రకారం, లేఅవుట్ ఆమోదిత ప్లాన్ నెం. 7/66 లో గుంటూరు ప్లాట్ నెం.14 వద్ద **"హోలీ హోమ్స్"** నందలి 378 చ॥గ॥లు లేదా 316.04 చ॥మీ॥ల వీస్తీర్ణం గల స్థలం మరియు ఆర్.సి.సి. నివాస అపార్ట్‌మెంట్ భవనం యావత్తు ఆస్తినకు **హద్దులు: తూర్పు:** ఎన్ డేవిడ్ కనకవల్లి గారి ప్లాట్ నెం.13, **దక్షిణం :** ప్లాట్ నెం.19, **పడమర:** పి వరప్రసాద్ గారి ప్లాట్ నెం.15 **ఉత్తరం :** 30 అ॥ల వెడల్పు మున్సిపల్ కార్పొరేషన్ రోడ్. పైన తెలిపిన షెడ్యూలు ఆస్తి నందలి మొత్తము 378 చ॥గ॥లు లేదా 316.04 చ॥మీ॥ల వీస్తీర్ణంలో 47.25 చ॥గ॥లు లేదా 39.507 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్ధేష్యపు వాటా గల స్థలం నందలి **"హోలీ హోమ్స్"** నివాస అపార్ట్‌మెంట్ భవనం వద్ద గ్రౌండ్ ఫ్లోర్ లో గల ఫ్లాట్ నెం.101, విస్తీర్ణం 1100 చ॥అ॥లు, అన్ని ఉమ్మడి ఏరియాలు మరియు కార్ పార్కింగ్ మరియు అన్ని ఉమ్మడి సౌకర్యాలు, ఉమ్మడి హక్కులు మరియు ఉమ్మడి అనుభోక్త హక్కులతో సహా. **హద్దులు: తూర్పు :** గ్రౌండ్ లో ఖాళీ ఏరియా, **దక్షిణం:** గ్రౌండ్ లో ఖాళీ ఏరియా, **పడమర:** గ్రౌండ్ లో ఖాళీ ఏరియా, **ఉత్తరం :** ఉమ్మడి మెట్లు, ఉమ్మడి వరండా మరియు ఓపెన్ టు స్కై. పైన తెలిపిన హద్దులలో గ్రౌండ్ ఫ్లోర్‌లో గల ఫ్లాట్ నెం.101 ప్లింత్ ఏరియా 1100 చ॥అ॥లు అందుగల అన్ని ఉమ్మడి మరియు ఉమ్మడి హక్కులు, అనుభోక్త హక్కులతో సహా.	01.11.2023	తేది. 01.11.2023 నాటికి రూ. 43,46,465/- (అక్షరాల నలభై మూడు లక్షల నలభై ఆరు వేల నాలుగు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీ	17-01-2024
2)	**ఋణగ్రహీత: శ్రీమతి గోగన విద్యశ్రీ, తండ్రి : జవహర్ బాబు సహ-ఋణగ్రహీత: 2. శ్రీమతి గోగన శ్రీదేవి, భర్త : జవహర్ బాబు,**	గుంటూరు జిల్లా, తెనాలి, తెనాలి సబ్ జిల్లా, తెనాలి టౌన్, తెనాలి మున్సిపల్ పరిధిలో, వార్డు నెం.8, బ్లాక్ నెం.10, సమీప డోర్ నెం.1-38-30, టి ఎస్ నెం.527/1, 527/2, 527/3, 527/4 మరియు 527/5 తో **"శ్రీ సూర్య ఎన్‌క్లేవ్"** నందలి 750 చ॥గ॥లు లేదా 627.07 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం మరియు ఆర్.సి.సి. నివాస అపార్ట్‌మెంట్ భవనం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :**యదులిరి ఆదినారాయణ శర్మ మరియు ఇతరుల ఆస్తి, **దక్షిణం :** పుట్టా భాస్కరరావు గారి మిగిలిన ఆస్తి, **పడమర :** రాజభత్తుని ధర్మరాజరావు మరియు ఇతరుల ఆస్తి **ఉత్తరం :** 30 అ॥ల వెడల్పు రోడ్. పైన తెలిపిన షెడ్యూలు ఆస్తి నందలి మొత్తము 750 చ॥గ॥లు లేదా 627.07 చ॥మీ॥ల వీస్తీర్ణంలో 50 చ॥గ॥లు లేదా 41.80 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్ధేష్యపు వాటా గల స్థలం నందలి **"శ్రీ సూర్య ఎన్‌క్లేవ్"** నివాస అపార్ట్‌మెంట్ భవనం వద్ద నాల్గవ అంతస్తులో గల ఫ్లాట్ నెం.501, విస్తీర్ణం 1000 చ॥అ॥లు అందుగల అన్ని ఉమ్మడి ఏరియాలు మరియు కార్ పార్కింగ్ మరియు అన్ని ఉమ్మడి సౌకర్యాలు, ఉమ్మడి హక్కులు మరియు ఉమ్మడి అనుభోక్త హక్కులతో సహా. **హద్దులు: తూర్పు :** ఓపెన్ స్పేస్, **దక్షిణం :** ఉమ్మడి వరండా మరియు మెట్లు, **పడమర :** ఓపెన్ స్పేస్, **ఉత్తరం :** ఓపెన్ స్పేస్. పైన తెలిపిన హద్దులలో 4వ అంతస్తులోగల ఫ్లాట్ నెం.501, ప్లింత్ ఏరియా 1000 చ॥అ॥లు అందుగల అన్ని ఉమ్మడి మరియు ఉమ్మడి హక్కులు, అనుభోక్త హక్కులతో సహా.	01.11.2023	తేది. 01.11.2023 నాటికి రూ. 27,68,168/- (అక్షరాల ఇరవై ఏడు లక్షల అరవై ఎనిమిది వేల నూట అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు వడ్డీ	17-01-2024

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను. సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన బకాయి మరియు వడ్డీ **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి చార్జీకి లోబడి ఉంటాయి.

తేది : 17.01.2024, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

అయోధ్య ఆహ్వానాన్ని తిరస్కరించిన అంబేద్కర్ మనవడు

ముంబయి : అయోధ్యలో ఈ నెల 22న జరగబోయే రామాలయ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి రావాల్సిందిగా వచ్చిన ఆహ్వానాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మనవడు, మాజీ ఎంపి, ప్రముఖ న్యాయవాది ప్రకాష్ అంబేద్కర్ తిరస్కరించారు. ఇది బిజెపి - ఆర్ఎస్ఎస్ కార్యక్రమమైనందున ఈ కార్యక్రమానికి తాను హాజరు కాలేనని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మత సంబంధమైన కార్యక్రమాన్ని రాజకీయ ప్రచారంగా మార్చారని ఆయన వ్యాఖ్యానించారు. దురాశ, స్వప్రయోజనాలు దేశ ప్రయోజనాల కన్నా మిన్న అని పార్టీలు భావించిన పక్షంలో మన స్వాతంత్ర్యం మరోసారి ప్రమాదంలో పడుతుందని, బహుశా శాశ్వతంగా కోల్పోయే ప్రమాదం కూడా వుంటుందని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆనాడే హెచ్చరించారని గుర్తు చేశారు. తన తాతగారు వ్యక్తం చేసిన భయాందోళనలు ఈనాడు నిజమయ్యాయని అన్నారు.

సీట్ల సర్దుబాటులో సమస్యలు లేవు

- ఆర్‌జెడి, జెడియు ప్రకటన

పాట్నా : బీహార్‌లో అధికారంలో ఉన్న మహా కూటమిలోని సంకీర్ణ భాగస్వామ్య పక్షాల మధ్య సీట్ల సర్దుబాటు విషయంలో ఎలాంటి విభేదాలు, సమస్యలు లేవని ఆర్‌జెడి, జెడియు పార్టీల నేతలు స్పష్టం చేశారు. ఈ రెండు పార్టీలు జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో భాగస్వాములుగా ఉన్న విషయం తెలిసిందే. ఆర్‌జెడి నేత, ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్, జెడియు సీనియర్ నేత, రాష్ట్ర మంత్రి విజయ్ కుమార్ చౌదరి మాట్లాడుతూ తమ పార్టీల మధ్య విభేదాలు లేవని ప్రకటించారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుకు సంబంధించి ఆర్‌జెడి, జెడియు మధ్య విభేదాలు పెరిగాయంటూ మీడియాలో వార్తలు వస్తున్నాయి. 'ఈ కథనాలు, ఊహాగానాలు అన్నీ మీడియా సృష్టే. ఎలాంటి సమస్యలు లేవు' అని సిఎం నితీష్ కుమార్‌కు సన్నిహితుడు అయిన చౌదరి వ్యాఖ్యానించారు.

రబీ బెంగ..!

- రెండు జిల్లాల్లోనూ పూర్తికాని నాట్లు
- ఇప్పటివరకూ 40 శాతం నాట్లు మాత్రమే పూర్తి
- దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం
- ఆందోళనలో రెండు జిల్లాల్లోని రైతాంగం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

రబీ సాగుపై రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. నాట్లు పూర్తయ్యేసరికి మరో మూడు వారాలు పట్టే అవకాశం కనిపిస్తోంది. సాగుకు అదును తప్పే పరిస్థితి ఏర్పడింది. దీంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉండడంతో రైతులకు ఏంచేయాలో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది.

ప్రస్తుత రబీలో పశ్చిమగోదావరి జిల్లాలో 2.25 లక్షల ఎకరాల్లో, ఏలూరు జిల్లాలో 98,726 ఎకరాల్లో రైతులు వరిసాగు చేస్తున్నారు. గడిచిన డిసెంబర్ నెలాఖరుకు రబీనాట్లు పూర్తిచేయాలని అధికారులు ప్రణాళికలు వేశారు. డిసెంబర్ మొదటివారంలో మిచౌంగ్ తుపాను విరుచుకు పడడంతో రబీ పరిస్థితి మొత్తం తారుమారైంది. ఖరీఫ్ మాసూలు పూర్తయ్యేసరికి సమయమంతా గడిచిపోయింది. దీంతో నారుమడులు వేయడంలో తీవ్ర ఆలస్యం నెలకొంది. జనవరి 20వ తేదీ వచ్చినా ఇప్పటి వరకూ పశ్చిమ, ఏలూరు జిల్లాల్లో 40 శాతం మాత్రమే నాట్లు పూర్తయ్యాయి. ఇంకా 60 శాతం నాట్లు పూర్తికావాల్సి ఉంది. ఏలూరు జిల్లాలో 98.726 ఎకరాలకు గాను, 40 వేల ఎకరాల్లో మాత్రమే నాట్లు నాటిన పరిస్థితి నెలకొంది. నిడమర్రు, భీమడోలు వంటి పలు మండలాల్లో కొల్లేరుకు ఆనుకుని ఉన్న సాగుకు సంబంధించి నారుమడులు వేసి రెండు, మూడురోజులు మాత్రమే అవుతోంది. దీంతో ఫిబ్రవరి రెండోవారం వరకూ నాట్లు పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. గడిచిన ఖరీఫ్‌లో తుపాను ప్రభావంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూశారు. ధాన్యం తడిసిపోయి, రంగుమారడంతో అయినకాడికి అమ్ముకోవాల్సి న పరిస్థితి కొనసాగింది. వర్షాలకు తడిసిపోవడంతో పెట్టుబడి ఖర్చులయ్యాయి. దీంతో ఖరీఫ్‌లో దిగుబడులు కొంతమేరగ్గా వచ్చినప్పటికీ రైతులకు నష్టాలే మిగిలాయి.

ఆశలన్నీ రబీపైనే..

ఖరీఫ్‌లో తీవ్ర నష్టాలు మూటగట్టుకున్న రైతులు రబీసాగుపై ఆశలన్నీ పెట్టుకున్నారు. అయితే క్షేత్రస్థాయి పరిస్థితి మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. సంక్రాంతి తర్వాత నాట్లు నాటితే దిగుబడిపై తీవ్ర ప్రభావం పడనుందని రైతులు గత అనుభవాలను గుర్తుచేసుకుంటున్నారు. ఈ ఏడాది మరింత దారుణంగా రబీ పరిస్థితి ఉంది. పెట్టుబడులు పెట్టి సాగుచేసిన తర్వాత దిగుబడి రాకపోతే పరిస్థితి ఏంటన్న భయం రైతులకు నిద్రలేకుండా చేస్తోంది. రెండు జిల్లాల రైతుల్లోనూ రబీసాగుపై తీవ్ర ఆందోళన నెలకొంది. రెండు జిల్లాల్లో సాగుతున్న సాగులో 70 శాతంపైగా కౌలురైతులే చేస్తున్నారు. ఖరీఫ్‌లో కౌలురైతులు తీవ్రంగా నష్టపోయినా నష్టపరిహారం జాబితాలో మాత్రం భూయజమానుల పేర్లే నమోదయ్యాయి. బ్యాంకుల్లో పంటరుణం తీసుకున్న రైతులకే బీమా వర్తిస్తోంది. దీంతో పంటనష్టం గానీ, బీమా గానీ కౌలురైతులకు అందే పరిస్థితి లేకుండా పోయింది. రబీలోనూ నష్టాలు చవిచూస్తే కౌలురైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారనుంది. మరోపక్క సాగునీటి సమస్యపైనా రైతుల్లో తీవ్ర గుబులు నెలకొంది. ఈ ఏడాది సాగునీరు తక్కువగా ఉండడంతో వంతులవారీ విధానంలో రబీకి సాగునీరు అందించేందుకు నిర్ణయించారు. ఫిబ్రవరి రెండోవారం వరకూ నాట్లు సాగితే ఏప్రిల్ నెలాఖరు వరకూ సాగునీరు సరఫరా చేయాల్సి ఉంటుంది. సాగునీటి సమస్య ఏర్పడితే పొలాలు ఎండిపోయే ప్రమాదం ఉంది. దీనికి అదును తప్పడంతో ముందుముందు పరిస్థితి ఏవిధంగా ఉంటుందో అన్న భయం అన్నదాతను వెంటాడుతోంది. రబీసాగుకు అదునుతప్పడంతో వెదజల్లే పద్ధతి అవలంబించాలని అధికారులు రైతులను కోరుతున్నారు. దీంతో ఏలూరు జిల్లాలో వెదజల్లే ప్రక్రియ పలుచోట్ల కొనసాగుతోంది. సాగునీటి సరఫరాపై అధికారులు ఇప్పటినుంచే సరైన ప్రణాళికలు రూపొందించకపోతే రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారనుంది.

మణిపూర్‌లో కాల్పులు.. ఇద్దరు పోలీస్ కమాండోల మృతి

ఇంఫాల్ : మణిపూర్‌లోని టెంగ్నౌపాల్ జిల్లా సరిహద్దు పట్టణం మోరేలో భద్రతా బలగాలు, కుకీల మధ్య బుధవారం జరిగిన కాల్పుల్లో ఇద్దరు పోలీసు కమాండోలు మరణించారు. కమాండోలు సోమోర్జిత్, శైలేశ్వర్ మరణించినట్లు అధికారులు ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరు కమాండోలను చికిత్స నిమిత్తం ఇంఫాల్‌కు తరలించారు. బుధవారం ఉదయం నుంచి ఘర్షణ మొదలైంది. దుండగులు సెక్యూరిటీ పోస్ట్‌పై బాంబు విసిరి కాల్పులు జరిపారు. ఓ పోలీసు అధికారి మృతికి సంబంధించి ఇద్దరు గిరిజనులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ కుకీ విభాగం చేపట్టిన నిరసనలో ఘర్షణ చోటుచేసుకుంది. అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలంటూ వందలాదిమంది మోరేలో రహదారులపై ఆందోళన చేశారు. మోరే సహా తెంగనౌపల్ జిల్లాలో పోలీసులు కర్ఫ్యూ ప్రకటించారు. మోరేలో భద్రతా బలగాలను పెంచాలని డిమాండ్ చేస్తూ ఇంఫాల్‌లోని ప్రధాన మార్కెట్ ఖైరాంబంద్ కీతల్‌లో మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. సిఎం బంగ్లా వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
విజయవాడ మెయిన్ బ్రాంచి : రిషబ్ టవర్స్, కాన్వెంట్ వీధి, విజయవాడ - 520001

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయవాడ మెయిన్ బ్రాంచి**, రిషబ్ టవర్స్, కాన్వెంట్ వీధి, విజయవాడ - 520001 యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు 1) శ్రీమతి రెంటపల్లి ప్రకాశమ్మ**, భర్త: సుబ్బారావు, డి.నెం. 1-3/20-6, తనుకువారివీధి, విద్యాధరపురం, విజయవాడ. 2) శ్రీ రెంటపల్లి రవికుమార్ (సహ ఋణగ్రహీత), తండ్రి : సుబ్బారావు, డి.నెం. 1-3/20-6, తనుకువారివీధి, విద్యాధరపురం, విజయవాడ. 3) శ్రీ గొర్ల ఇజ్రాయెల్, డి.నెం. 1-3/245, రామమందిరం సెంటర్, విద్యాధరపురం, విజయవాడ వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 4,59,670.12/- (అక్షరాలా నాలుగు లక్షల యాభై తొమ్మిది వేల ఆరు వందల డెబ్బై రూపాయల పన్నెండు పైసలు మాత్రమే)** నోటీసు అందిన తేది నుండి వడ్డీతోపాటు 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 06-02-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ నందు రూలు 8 ప్రకారము **తేది. 12-01-2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,54,898/-** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

కృష్ణా జిల్లా, వి.యం.సి. విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ పరిధి, విద్యాధరపురం, కె.కె. నగర్, డి.నెం. 1-3/20-6, కొత్త నెం. 6882, అసిస్ట్ నెం. పాత 643జి/1ఎ, ఎన్‌టిఎస్ నెం. 10, రెవిన్యూ వార్డు నెం. 1, మున్సిపల్ వార్డు నెం. 1 వద్ద 202.7/9 చ॥గ॥లు లేదా 168.293 చ॥మీ॥ల విస్తీర్ణంలోని నివాస స్థలము అందలి ఆర్‌సిసి రూఫ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ బిల్డింగ్ మరియు దానికి పొడిగించే ప్రతిపాదనలతో అన్ని ఫిక్చర్స్ మరియు ఫిట్టింగ్స్‌తో సహా. **భూమికి హద్దులు : ఉత్తరం :** రోడ్డు - 40 అ॥, **దక్షిణం :** కె. రాజ్యం గారి ఆస్తి - 40 అ॥, **తూర్పు :** రోడ్డు - 40 అ॥, **పడమర :** ప్లాట్ నెం. 46 - 45.3 అ॥.

తేది : 12-01-2024 సం/- అధీకృత అధికారి,
స్థలం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆన్‌లైన్‌లో జోరుగా టికెట్ల విక్రయాలు

భారత్, ఇంగ్లాండ్ రెండో క్రికెట్ టెస్ట్‌మ్యాచ్‌కు

- రోజుకు రెండు వేలమంది చొప్పున విద్యార్థులకు ఫ్రీ ఎంట్రీ
- ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గోపినాథ్‌రెడ్డి

ప్రజాశక్తి- పిఎం పాలెం (విశాఖపట్నం)

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు సిరీస్‌లో భాగంగా విశాఖపట్నం ఎసిఎ విడిసిఎ క్రికెట్ స్టేడియం వేదికగా వచ్చే నెల 2 నుంచి 6వ తేదీ వరకు జరగనున్న భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య 2వ అంతర్జాతీయ క్రికెట్ టెస్టు మ్యాచ్ కోసం అన్ని రకాల టికెట్లు ఆన్‌లైన్‌లో ఉంచినట్లు ఎసిఎ కార్యదర్శి ఎస్ఆర్.గోపినాథ్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 26 నుంచి ఆఫ్‌లైన్‌లోనూ అందుబాటులో ఉంటాయని, ప్రేక్షకులు, క్రికెట్ అభిమానులు ఆందోళన చెందవద్దని అన్నారు. ఈ నెల 15 నుంచి పేటిఎం యాప్, insider.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో టికెట్లు విక్రయం ప్రారంభించిన రెండు రోజుల్లో మూడు వేల టికెట్లు అమ్ముడుపోయాయన్నారు. క్రికెట్ టెస్ట్ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఒక రోజు మ్యాచ్‌కు రూ.100, రూ.200, రూ.300, రూ.500 విలువ చేసే టికెట్లు, ఐదు రోజులకు కలిపి రూ.400, రూ.800, రూ.1,000 విలువ చేసే టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రూ.1,500 టికెట్లు ఆన్‌లైన్‌లో అయిపోయినప్పటికీ ఆఫ్‌లైన్ ద్వారా విక్రయించే కౌంటర్లలో కొనుగోలు చేయొచ్చని సూచించారు. ఆన్‌లైన్‌లో టికెట్లు కొనుగోలు చేసేవారు insider.in అనే వెబ్‌సైట్ ఓపెన్ చేస్తే అందులో సీజన్ పాస్, 'డే' (రోజు వారీ) టికెట్లకు సంబంధించి రెండు ఆప్షన్లు కన్పిస్తాయని, ప్రేక్షకులకు తమకు నచ్చిన ఆప్షన్‌ను ఎంచుకుని టికెట్‌ను పొందవచ్చని తెలిపారు.

క్రికెట్ క్లబ్ క్రీడాకారులకు రాయితీపై టికెట్లు

రాష్ట్రంలోని 2,850 మంది క్రికెట్ క్లబ్ క్రీడాకారులకు రాయితీపై రూ.250కు ఐదు రోజుల పాటు మ్యాచ్‌ను తిలకించే అవకాశం కల్పిస్తామని గోపినాథ్‌రెడ్డి తెలిపారు.

ఎస్‌కెయు, జెఎన్‌టియుకు నూతన విసిల నియామకం

ప్రజాశక్తి-అనంతపురం

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ, అనంతపురం జెఎన్‌టియుకు నూతన విసిలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. అనంతపురం శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా ఎస్‌కెయు కెమిస్ట్రీ విభాగం ఆచార్యులు కె.హుస్సేన్ రెడ్డి, అనంతపురం జెఎన్‌టియు నూతన ఉపకులపతిగా విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ సివిల్ ఇంజినీరింగ్ ఆచార్యులు జివిఆర్.శ్రీనివాసరావును నియమిస్తూ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ బుధవారం ఉత్తర్వులు వెలువరించారు. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ ప్రధాన కార్యదర్శి జె.శ్యామలారావు జీవో 6, 8 ద్వారా ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. గత నెలలో ఎస్‌కెయు ఉపకులపతి మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి పదవీకాలం ముగిసింది. అప్పటి నుంచి ఇన్‌ఛార్జి ఉపకులపతిగా యోగి వేమన యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య సుధాకర్ కొనసాగుతున్నారు. సెర్చ్ కమిటీ ప్రతిపాదన మేరకు ఎస్‌కెయు కెమిస్ట్రీ విభాగం సీనియర్ ఆచార్యులు కె.హుస్సేన్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ ఉపకులపతిగా నియమించింది. ఇక జెఎన్‌టియుకు సంబంధించి విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ సివిల్ ఇంజినీరింగ్ ఆచార్యులు జివిఆర్.శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఉన్న ఆచార్య రంగజనార్ధన పదవీకాలం బుధవారంతో ముగిసింది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ ఉపకులపతిగా జివిఆర్.శ్రీనివాసరావును నియమించింది.

సిపిఆర్ సంస్థ ఎఫ్‌సిఆర్ఎ రిజిస్ట్రేషన్ రద్దు

కేంద్ర హోం శాఖ నిర్ణయం

తప్పుపట్టిన విద్యావేత్తలు, పరిశోధకులు

న్యూఢిల్లీ : సెంటర్ ఫర్ పాలసీ రిజిస్ట్రేషన్ (సిపిఆర్) సంస్థకు గతంలో మంజూరు చేసిన విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సిఆర్ఎ) రిజిస్ట్రేషన్‌ను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అధికారికంగా రద్దు చేసింది. సిపిఆర్ సంస్థకు చెందిన ఎఫ్‌సిఆర్ఎ రిజిస్ట్రేషన్‌ను గత సంవత్సరం ఫిబ్రవరిలోనే సస్పెండ్ చేశారు. ఇప్పుడు రిజిస్ట్రేషన్‌ను రద్దు చేశామని ఈ నెల 10న సిపిఆర్‌కు సమాచారం అందింది. ఈ విషయంలో తగిన న్యాయం పొందేందుకు చట్టపరమైన అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నామని సిపిఆర్ అధ్యక్షులు యామినీ అయ్యర్ తెలిపారు. 2022 సెప్టెంబరులో సిపిఆర్, ఆక్స్‌ఫామ్ ఇండియా సహా పలు ఎన్జీఓల కార్యాలయాలపై ఆదాయపన్ను శాఖ అధికారులు దాడులు చేశారు. సోదాల తర్వాత తనకు అందిన నోటీసులన్నింటికీ తగిన రీతిలో స్పందించానని సిపిఆర్ తెలిపింది. విద్యా కార్యక్రమాల కోసం విదేశీ నిధులు పొందేందుకు సిపిఆర్‌ను అనుమతించామని, కానీ ఎఫ్‌సిఆర్ఎ నిధులను ఆ సంస్థ దుర్వినియోగం చేసిందని గత సంవత్సరం ఫిబ్రవరి 27న కేంద్ర హోం శాఖ ఆరోపించింది. ఈ వ్యవహారంలో న్యాయపరమైన పోరాటాలు చేస్తున్నప్పటికీ సిపిఆర్‌పై కేంద్ర ప్రభుత్వం చర్యలకు దిగడాన్ని ప్రపంచవ్యాప్తంగా పలువురు విద్యావేత్తలు, పరిశోధకులు తప్పుపట్టారు. ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన, విశ్వసనీయమైన విధాన పరిశోధనా సంస్థల్లో సిపిఆర్ ఒకటని వారు గుర్తు చేశారు. సిపిఆర్‌కు వ్యతిరేకంగా ఆదాయపన్ను శాఖ చేపట్టిన చర్యలపై గతంలో జోక్యం చేసుకున్న ఢిల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టు వాటిని తాత్కాలికంగా నిలిపివేశాయి. ఐటి శాఖ ఆదేశాలకు వ్యతిరేకంగా సిపిఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రస్తుతం ఢిల్లీ హైకోర్ట్ విచారణ జరుపుతోంది.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
గవర్నర్‌పేట బ్రాంచి, W 27-18-85 కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ - 520002

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీత : 1) శ్రీమతి రావి సబిత, భర్త : అంజయ్య, రామాలయం దగ్గర, హెచ్.నెం. 23-146, గంగానమ్మ గుడి దగ్గర, పశ్చిమ ఇబ్రహీంపట్నం, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్- 521456. **2) శ్రీ రావి ధీరజ్ కుమార్**, తండ్రి: అంజయ్య, రామాలయం దగ్గర, హెచ్.నెం. 23-146, గంగానమ్మ గుడి దగ్గర, పశ్చిమ ఇబ్రహీంపట్నం, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్- 521456.

నేచర్ ఆఫ్ లిమిట్	ఋణ మంజూరు (లక్షల్లో)	ది. 01-01-2024 నాటికి బకాయి మొత్తము (రూ.)
ABPTL 129630100025680	Rs. 44,00,000/-	Rs. 36,90,150/-

ప్రాథమిక హామీ : ఆంధ్రప్రదేశ్, ఎన్‌టిఆర్ జిల్లా, పశ్చిమ ఇబ్రహీంపట్నం, రామాలయం, గంగానమ్మ గుడి దగ్గర, ఆర్.ఎస్.నెం. 89, అసెస్‌మెంట్ నెం. 3694, డి.నెం. 23-146 వద్ద గల నివాస ఇల్లు. **హద్దులు : తూర్పు :** రామినేని తిరుపతమ్మ గారి ఆస్తి, **దక్షిణం :** బజారు, **పడమర :** మురళీకృష్ణ ప్రసాద్ గారి ఆస్తి, **ఉత్తరం :** కోగంటి నరసింహారావు మరియు ఇతరుల ఆస్తి.

అమ్మా / అయ్యా,

విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **హౌసింగ్‌లోన్ ఖాతా మరియు ఎ.బి.పి.టి.ఎల్ లోన్ క్రింద మా గవర్నర్‌పేట బ్రాంచి** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమై నందున మీ **ఖాతాను ది. 01-01-2024 న నిరర్థక ఆస్తిగా (NPA)** వర్గీకరించబడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆర్డినెన్స్, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది 01-01-2024 నుండి తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించ వలసి ఉంటుందని తెలియజేయడమైనది.

1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.

3) **SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.**

తేది : 02-01-2024 సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

శ్రీకాంత్‌కు నిరాశ

ఇండియా ఓపెన్ తొలి రౌండ్‌లోనే ఓటమి

న్యూఢిల్లీ: మాజీ నంబర్‌వన్ ఆటగాడు కిదాంబి శ్రీకాంత్ ఆటతీరు మారలేదు. భారత్ వేదికగా జరుగుతున్న ఇండియా ఓపెన్ సూపర్-750 టోర్నమెంట్‌లో శ్రీకాంత్ 22-24, 13-21 తేడాతో హాంకాంగ్‌కు చెందిన లీ చెక్ యూ చేతిలో వరుససెట్లలో ఓడాడు. తొలి సెట్‌లో పోటాపోటీగా ఆడిన శ్రీకాంత్.. 18వ ర్యాంకర్ లీ చెక్‌తో నువ్వా నేనా అన్నట్టుగా పోరాడాడు. ఒకదశలో ఇరువురు 17-17తో సమంగా ఉన్నా లీ మూడు గేమ్ పాయింట్స్ సాధించడంతో అతడు పైచేయి సాధించాడు. తర్వాత శ్రీకాంత్ పుంజుకున్నా రెండు పాయింట్ల ఆధిక్యంతో లీ.. తొలి సెట్‌ను సొంతం చేసుకున్నాడు. రెండో సెట్‌లో మరింత రెచ్చిపోయిన హాంకాంగ్ ప్లేయర్.. సెట్‌తో పాటు గేమ్‌నూ సొంతం చేసుకున్నాడు. మరో ఆటగాడు లక్ష్యసేన్ కూడా మంగళవారం తొలి రౌండ్‌లోనే ఇంటిముఖం పట్టిన సంగతి తెలిసిందే. ఇక పురుషుల డబుల్స్‌లో భారత ఆటగాళ్లు ప్రతీక్-కృష్ణ ప్రసాద్‌ల ద్వయం 14-21, 11-21 తేడాతో ఒకమురా-మిస్తుహాషి(జపాన్) జోడీ చేతిలో, మహిళల డబుల్స్‌లో అయూష్ భట్-శ్రీరామ్ గౌతమ్‌ల జంట 12-21, 3-21 తేడాతో సౌత్ కొరియన్ జోడీ కిమ్-కాంగ్‌ల చేతిలో ఓడారు. మరో పోరులో భారత స్టార్ ద్వయం తనీషా క్రాస్టో- అశ్విని పొన్నప్ప 5-21, 21- 18, 11-21 తేడాతో రవీండా- కిటితరకుల్ చేతిలో ఓడారు.

అలెన్ సెంచరీ

మూడో టి20లో పాక్‌పై గెలుపు

సిరీస్ 3-0తో కైవసం

డునెడిన్: పాకిస్తాన్‌తో జరిగిన మూడో టి20లోనూ ఆతిథ్య న్యూజిలాండ్ జట్టు ఘన విజయం సాధించింది. తొలుత న్యూజిలాండ్ ఓపెనర్ ఫిన్ అలెన్ 62 బంతుల్లో 137 పరుగులతో కదం తొక్కడంతో ఆ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 224పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. ఛేదనలో పాక్ జట్టు నిర్ణీత ఓవర్లు పూర్తయ్యేసరికి 7వికెట్లు కోల్పోయి 179పరుగులే చేయగల్గింది. దీంతో 45పరుగుల తేడాతో నెగ్గిన న్యూజిలాండ్ జట్టు మరో రెండు టి20లు మిగిలి ఉండగానే సిరీస్‌ను 3-0తో కైవసం చేసుకుంది. ఇక అలెన్ ఈ మ్యాచ్‌లో 16 సిక్సర్లు కొట్టి గతంలో ఆఫ్ఘన్ బ్యాటర్ హజ్రతుల్లా బాదిన అత్యధిక సిక్సర్ల రికార్డును సమం చేశాడు. కివీస్ ఇన్నింగ్స్‌లో సీఫర్ట్ 31, ఫిలిప్స్ 19 పరుగులు చేశారు. పాక్ బౌలర్లలో హారీశ్ రౌఫ్ రెండు వికెట్లు దక్కాయి. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్ వరుసగా వికెట్లను కోల్పోయింది. మాజీ కెప్టెన్ బాబర్ ఆజమ్(58) అర్ధ సెంచరీ నమోదు చేశాడు. టిమ్ సౌథీ రెండు వికెట్లు తీసుకున్నాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అలెన్‌కు లభించింది.

వెస్టిండీస్ 188ఆలౌట్

ఆస్ట్రేలియాతో తొలిటెస్ట్

అడిలైడ్: వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలిటెస్ట్‌లో ఆసీస్ బౌలర్లు కదం తొక్కారు. హేజిల్‌వుడ్, కెప్టెన్ కమిన్స్ నిప్పులు చెరిగే బంతులకు విండీస్ జట్టు 62.1 ఓవర్లలో 188 పరుగులకే కుప్పకూల్చింది. ఆసీస్ బౌలర్లలో సారథి పాట్ కమిన్స్, జోష్ హెజిల్‌వుడ్‌లు తలా నాలుగు వికెట్లతో చెలరేగారు. విండీస్ జట్టులో క్రిక్ మెకంజీ(50) అర్ధ సెంచరీతో రాణించాడు. డేవిడ్ వార్నర్ రిటైర్మెంట్ తర్వాత తొలిసారి ఉస్మాన్ ఖవాజాతో కలిసి ఇన్నింగ్స్ ఆరంభించిన స్టీవ్ స్మిత్.. ఆకట్టుకోలేదు. ఈ మ్యాచ్‌లో మొదట టాస్ ఓడి బ్యాటింగ్‌కు వచ్చిన విండీస్.. ఆసీస్ బౌలర్ల ముందు నిలవలేకపోయింది. కమిన్స్ వేసిన పదో ఓవర్లో ఆ జట్టు ఓపెనర్ చందర్‌పాల్ (6) వికెట్‌ను కోల్పోయింది. అప్పట్నుంచి క్రమం తప్పకుండా వికెట్లను నష్టపోయింది. టాపార్డర్, మిడిలార్డర్‌లలో మెకంజీ మినహా ఏ ఒక్కరూ 20 పరుగులు కూడా చేయలేకపోయాయరు. ఆఖరి వరుస బ్యాటర్ షెమర్ జోసెఫ్.. 41 బంతుల్లో 36 పరుగులు చేయడంతో విండీస్.. 188 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం ఫస్ట్ ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన ఆసీస్.. 25 పరుగుల వద్ద తొలి వికెట్‌ను కోల్పోయింది. వార్నర్ పొజిషన్‌ను భర్తీ చేస్తున్న స్మిత్.. కొత్త కుర్రాడు సెమర్ జోసెఫ్ వేసిన తొలి ఓవర్ (ఆసీస్ ఇన్నింగ్స్‌లో 9వ ఓవర్)లో మొదటి బంతికే అతడిని పెవిలియన్‌కు పంపాడు. షెమర్ కు ఇదే తొలి టెస్టు కావడం గమనార్హం. అనంతరం షెమర్.. లబూషేన్ (10)నూ ఔట్ చేశాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్.. 21 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 59 పరుగులు చేసింది. ప్రస్తుతం ఉస్మాన్ ఖవాజా (30 నాటౌట్), కామెరూన్ గ్రీన్ (6)లు క్రీజులో ఉన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
విజయవాడ మెయిన్ బ్రాంచి : రిషబ్ టవర్స్, కాన్వెంట్ వీధి, విజయవాడ - 520001

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయవాడ మెయిన్ బ్రాంచి**, రిషబ్ టవర్స్, కాన్వెంట్ వీధి, విజయవాడ - 520001 యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత మిస్. అచ్యుత వెంకట లక్ష్మి**, డి.నెం. 76-4/2, భగత్‌సింగ్ రోడ్డు, భవానీపురం, విజయవాడ-520012 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 19,91,011.28/- (అక్షరాలా పంథొమ్మిది లక్షల తొంభై ఒక్క వేయి పదకొండు రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే)** నోటిసు అందిన తేది నుండి వడ్డీతోపాటు 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 06-02-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ నందు రూలు 8 ప్రకారము **తేది. 12-01-2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 19,91,011.28/-** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, విజయవాడ, భవానీపురం, డి.నెం. 76-7-6 మరియు 76-7-6/1, మున్సిపల్ వార్డు నెం. 31సి, ఆర్.ఎస్.నెం. 65/ఎ వద్ద మొత్తం 625.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలం నందు అవిభక్తవాట 65 చ॥గ॥లతో కలిపి కార్తీక్ టవర్స్ నందు రెండవ అంతస్తులోని ఉత్తరం పైపున గల ఫ్లాట్. రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 5599/2014, తేది : 09-06-2014. **భూమికి హద్దులు : ఉత్తరం :** శ్రీ కె.ఆర్. రాజేంద్రన్ & కె.ఆర్. మణీంద్రన్ గార్ల ఆస్తి, **దక్షిణం :** శ్రీ కె.ఆర్. సత్యేంద్రన్ గారు ఇతరుకు విక్రయించిన ఆస్తి, **తూర్పు :** 30 అ॥ వెడల్పు గల మున్సిపల్ రోడ్డు, **పడమర :** 10 అ॥ వెడల్పు రోడ్డు, **ఫ్లాట్ కి హద్దులు : ఉత్తరం :** శూన్యాకాశము, **దక్షిణం :** కారిడార్, కామన్ మెట్లు & లిఫ్ట్, **తూర్పు :** శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము.

తేది : 12-01-2024 సం/- అధీకృత అధికారి,
స్థలం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మూడోరౌండ్‌కు గాఫ్, సబలెంక

జబీర్, ఫెర్నాండెజ్ ఔట్.. ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్





మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల సింగిల్స్ మూడోరౌండ్‌లోకి 2వ సీడ్, రష్యాకు చెందిన సబలెంకా, 4వ సీడ్, అమెరికాకు చెందిన కోకా గాఫ్ ప్రవేశించారు. బుధవారం జరిగిన రెండోరౌండ్ పోటీల్లో సబలెంక 6-3, 6-2తో ఫ్రుట్చికోవా(చెక్)ను చిత్తుచేసింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన అరీనా సబలెంక.. చెక్ టెన్నిస్ ప్లేయర్ బ్రెండా ఫ్రువ్హిర్టోవాపై అలవోక విజయం సాధించింది. ప్రత్యర్థి నుంచి ఏమాత్రం ప్రతిఘటన లేకుండానే సబలెంక మూడోరౌండ్‌కు దూసుకెళ్లింది. 2018 నుంచి ఆస్ట్రేలియా ఓపెన్ ఆడుతున్న సబలెంకాకు ఇది 17వ విజయం. 2020లో మాత్రమే ఆమె తొలి రౌండ్‌లో ఓడింది. ఇక అమెరికా సంచలనం కోకా గాఫ్ 7-6(7-2), 6-2తో సహచర క్రీడాకారిణి డోలెహైడ్‌ను చిత్తుచేయగా.. 6వ సీడ్ జబీర్(ట్యునీషియా) 0-6, 2-6తో ఆండ్రావా(రష్యా) చేతిలో, 32వ సీడ్ ఫెర్నాండెజ్(కెనడా) 5-7, 4-6తో పార్క్స్(అమెరికా) చేతిలో వరుససెట్లలో పరాజయాన్ని చవిచూశారు. ఈ మ్యాచ్ 54 నిమిషాలలోనే ముగిసినా.. జబేర్ నుంచి ప్రత్యర్థికి ఏమాత్రం ప్రతిఘటన ఎదురుకాలేదు. ఇక మాజీ నంబర్‌వన్ క్రీడాకారిణి వోజ్నియాకి 6-1, 4-6, 1-6 తేడాతో రష్యాకే చెందిన మారియా టిమోఫియా చేతిలో ఓడింది. 20ఏళ్ల టిమోఫియాకు ఇదే తొలి గ్రాండ్ స్లామ్ టోర్నీ కావడం గమనార్హం. తొలి టోర్నీలోనే ఆమె.. 2018లో ఆస్ట్రేలియా ఓపెన్ నెగ్గిన వోజ్నియాకిని ఝలక్ ఇచ్చింది.

జకో, రుబ్లేవ్ జోరు..

పురుషుల సింగిల్స్‌లో టాప్‌సీడ్, సెర్బియాకు చెందిన నొవాక్ జకోవిచ్, రుబ్లేవ్(రష్యా) సునాయాసంగా ప్రత్యర్థులను చిత్తుచేసి మూడోరౌండ్‌కు చేరారు. బుధవారం జరిగిన రెండోరౌండ్ పోటీలో జకోవిచ్ 6-3, 4-6, 7-6(7-4), 6-3తో పాపిరిన్(ఆస్ట్రేలియా)ను, 5వ సీడ్ రుబ్లేవ్ 6-4, 6-4, 6-4తో యుబాంక్స్(అమెరికా)ను ఓడించారు. ఇతర పోటీల్లో 7వ సీడ్ సిట్సిపాస్(గ్రీక్) 4-6, 7-6(8-6), 6-2, 7-6(7-4)తో థాంప్సన్(ఆస్ట్రేలియా), 15వ సీడ్ ఖచనోవ్(రష్యా) 6-4, 6-3, 4-6, 6-3తో కోవాసెవిక్(అమెరికా)ను ఓడించారు. మరో ఐదుసెట్ల హోరాహోరీ పోరులో మసెట్టి.. సహచర అన్‌సీడెడ్ ఆటగాని చేతిలో ఓడాడు. మసెట్టి 3-6, 6-3, 7-6(7-5), 3-6, 0-6తో వాన్ అప్సె చేతిలో ఓడాడు. ఇతర పోటీల్లో 4వ సీడ్ సిన్నర్(పోలండ్), 10వ సీడ్ డిమినార్ ప్రత్యర్థులను చిత్తుచేసి మూడోరౌండ్‌కు చేరారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
ఎడ్లపాడు బ్రాంచి (19221) డి.నెం.4-53/1, ఆంధ్రాబ్యాంక్ కాంప్లెక్స్, మెయిన్‌రోడ్, ఎడ్లపాడు-522233. ☎ 08647-276108

రూల్ 8(1) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (సెకండ్) యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎడ్లపాడు బ్రాంచి** (E-AB) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ పోపూరి పుల్లారావు, తండ్రి: పోలయ్య** వారు చెల్లించవలసిన బకాయిమొత్తం **రూ.10,58,339/- (అక్షరాల పది లక్షల యాభై ఎనిమిది వేల మూడు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే)** + వడ్డీ + బ్యాంక్ ఛార్జీలు సదరు నోటీసు తేదీనుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.24.10.2023న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూలు 8 ప్రకారము **12 జనవరి 2024 తేదీన** దిగువ పేర్కొన్న **ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ముఖ్యంగా ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తులతో జరిపే ఏ లావాదేవీలైనా **చెల్లించవలసిన బకాయిమొత్తం రూ.10,58,339/- (అక్షరాల పది లక్షల యాభై ఎనిమిది వేల మూడు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీ మొ॥ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు.

చర / స్థిరాస్తుల యొక్క వివరములు

ఎ) పల్నాడు జిల్లా, ఎడ్లపాడు మండలం, జగ్గాపురం రోడ్డు, నారాయణ స్కూల్ దగ్గర, ఎడ్లపాడు గ్రామము, డి.నెం. 287/3,287/2 & 301/2/B నందు **శ్రీ పోపూరి పుల్లారావు, తండ్రి: పోలయ్య పేరునగల (ఐటమ్ నెం.1:** 142.12 చ॥గ॥, **ఐటమ్ నెం.2:** 40.65 చ॥గ॥, **ఐటమ్ నెం.3:** 247.43 చ॥గ॥, **ఐటమ్ నెం.4:** 25.77 చ॥గ॥) **455.97 చ॥గ॥** విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి.

ఐటమ్ నెం.1: ఎడ్లపాడు గ్రామము డి.నెం.287/2 నందు 142.12 చ॥గ॥కు హద్దులు: తూర్పు: సి షెడ్యూలు, పోపూరి రామారావు యొక్క స్థలము-74 లింకులు; **దక్షిణం:** చుండి ముత్తయ్య యొక్క స్థలము-40 లింకులు; **పడమర:** బజారు-71 లింకులు; **ఉత్తరం:** 15 లింకులు వెడల్పుగల ఉమ్మడి గల్లీ బజారు-41 లింకులు.

ఐటమ్ నెం.2: ఎడ్లపాడు గ్రామము డి.నెం.287/2 నందు 40.65 చ॥గ॥కు హద్దులు: తూర్పు: సర్కారు డొంక; **దక్షిణం:** చుండి ముత్తయ్య యొక్క స్థలము; **పడమర:** 'డి' షెడ్యూలు పోపూరి సదాశివరావు యొక్క స్థలము; **ఉత్తరం:** 'డి' షెడ్యూలు పోపూరి సదాశివరావు యొక్క స్థలము.

ఐటమ్ నెం.3: ఎడ్లపాడు గ్రామము డి.నెం.301/2/బి నందు 247.43 చ॥గ॥కు హద్దులు: తూర్పు: 'సి' షెడ్యూలు, పోపూరి రామారావు యొక్క స్థలము-71 లింకులు; **దక్షిణం:** కల్లూరి నగేష్ యొక్క స్థలము-72 లింకులు; **పడమర:** ఐటమ్ నెం.4 మరియు 'సి' షెడ్యూలు పోపూరి రామారావు యొక్క స్థలము-71 లింకులు; **ఉత్తరం:** 15 లింకుల వెడల్పుగల ఉమ్మడి గల్లీ బజారు-72 లింకులు.

ఐటమ్ నెం.4: ఎడ్లపాడు గ్రామము డి.నెం.301/2/బి నందు 25.77 చ॥గ॥కు హద్దులు: తూర్పు: ఐటమ్ నెం.3 ఆస్తి; **దక్షిణం:** కల్లూరి నగేష్ యొక్క స్థలము; **పడమర:** సర్కారు డొంక; **ఉత్తరం:** 'సి' షెడ్యూలు పోపూరి రామారావు.

తేది : 12.01.2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశము : ఎడ్లపాడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విద్యుత్ ఒప్పందాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి

- జమ్ముకాశ్మీర్ పాలనా యంత్రాంగానికి సిపిఎం డిమాండ్

శ్రీనగర్ : రాజస్థాన్ ఉర్జా వికాస్ అండ్ ఐటి సర్వీసెస్ లిమిటెడ్‌తో రాటిల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్, జమ్మూ కాశ్మీర్ విద్యుత్ అభివృద్ధి కార్పొరేషన్లు ఇటీవల కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని సిపిఎం నేత మహ్మద్ యూసుఫ్ తరిగామి తీవ్రంగా వ్యతిరేకించారు. 40ఏళ్లపాటు విద్యుత్‌ను తీసుకోవడానికి కుదిరిన ఈ ఒప్పందం ఎంతమాత్రమూ సమర్ధనీయం కాదని పేర్కొన్నారు. పైగా జమ్మూ కాశ్మీర్ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ఈ ఒప్పందం వ్యతిరేకంగా వుందన్నారు. తీవ్ర విద్యుత్ కొరతతో జమ్ముకాశ్మీర్ ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఈ ఒప్పందం కుదిరింది. టారిఫ్‌లు భరించలేని విధంగా పెరగడంతో ప్రజల ఇబ్బందులు మరింత పెరిగాయని తరిగామి పేర్కొన్నారు. నష్టాలను తగ్గించడానికి బదులుగా, మన వనరులను ఇతర రాష్ట్రాలకు అప్పగించడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. జమ్ముకాశ్మీర్ పాలనా యంత్రాంగం తీసుకున్న ఈ నిర్ణయం అన్యాయమైనదని అన్నారు. ప్రజలను మరింత కష్టాల పాల్జేసేలా ఈ ఒప్పందం కుదుర్చుకున్నారని విమర్శించారు. తక్షణమే ఈ ఒప్పందాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించి రాసిన లేఖను విద్యుత్ శాఖ మంత్రిత్వశాఖకు అందజేశారు.

సామాజిక న్యాయానికి ప్రతీక డాక్టర్ బిఆర్ అంబేద్కర్

(మొదటి పేజీ తరువాయి)

30మీటర్ల పైల్‌లోతు, షీర్ గోడలు, 50 డిగ్రీల వంపుతిరిగిన ఆర్‌సిసి స్లాబ్‌లు, బీములతో 539 పైల్స్‌తో తయారు చేశారు. పెడస్టల్ బిల్డింగ్ మొత్తం 11,140 కమ్ కాంక్రీట్ 1445 ఎంటి టిఎంటితో తయారు చేశారు. రాజస్థాన్ నుంచి పింక్ శాండ్‌స్టోన్‌తో క్లాడింగ్ చేపట్టారు. స్మారక చిహ్నం ముందు భాగంలో 6 జలధారలతో ప్రకృతిని ఆలింగనం చేస్తుంది. సెంటర్ మ్యూజికల్ వాంటర్ ఫౌంటెన్ పీఠం భవనం, గ్రీనరీ కోసం మూడు వైపుల జలధార ఉండే విధంగా ఏర్పాటు చేశారు. కన్వెన్షన్ సెంటర్ బేస్‌మెంట్ జిప్లస్‌తో నిర్మించారు. 6340చదరపు మీటర్ల పునాది ప్రాంతం,సిటింగ్ కెపాసిటీ 200మంది వరకు పాల్గొనవచ్చు. వాహనాల పార్కింగ్ కోసం తూర్పు పడమర వైపున 95 ఫోర్ వీలర్స్, 84టూ వీలర్స్ నిలుపుకునే అవకాశం ఉంది. మల్టీ లేయర్ గ్రాఫిక్స్, లేయర్ గ్రాఫిక్స్ విత్ ఎంబెడెడ్ డిస్‌ప్లేలు, సెట్ డిజైన్లతో అంబేద్కర్ జీవిత కథతో లోతుగా కనెక్ట్ అవ్వడానికి వీలుగా ఏర్పాటు చేశారు , అంతేకాకుండా ఈ ప్రాంగణంలో ఫుడ్‌కోర్టు , కన్వెన్షన్ అంబేద్కర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేశారు.

'నిరవధిక' దీక్షలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షులు కె.పోలారి, సిఐటియు మధ్యాహ్న భోజన పథకం రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి, ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి రవిచంద్ర, ఎపి శ్రామిక మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మీ, పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు మద్దతుగా 20న రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకోలు:

న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధికదీక్షలకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ట్రేడ్ యూనియన్ల అనుబంధ సంఘాలు ఆధ్వర్యంలో ఈనెల 20న అన్ని జిల్లాల్లో ఒక గంటపాటు రాస్తారోకోలు నిర్వహించనున్నారు. ఈ మేరకు విజయవాడలోని భేటీ అయిన కార్మిక సంఘాలు నిర్ణయం తీసుకున్నాయి. రాస్తారోకో కార్యక్రమంలో అనుబంధసంఘాలు, ప్రజాసంఘాలను కూడా భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. ఈ భేటీలో పాల్గొన్న వారిలో ఎఐటియుసి నాయకులు ఓబులేషు, సిఐటియు నాయకులు సిహెచ్ నరసింగరావు, ఐఎఫ్‌టియు నాయకులు కె పోలారి, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, ఐఎఫ్‌టియు నాయకులు పి ప్రసాద్ ఉన్నారు.

ఫిబ్రవరి 16 ఆందోళనకు భారీ సమీకరణ

- ఎస్‌కెఎం, కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త పిలుపు

మీడియా సమావేశానికి హాజరైన ఎస్‌కెఎం, కేంద్ర కార్మిక సంఘాల నాయకులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఫిబ్రవరి 16న రైల్ రోకో, రాస్తారోకో, జైల్ భరో, గ్రామీణ్ బంద్, ప్రదర్శనలు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ముందు పికెటింగ్‌ల రూపంలో దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులను భారీగా సమీకరించాలని ఎస్‌కెఎం, కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్తంగా పిలుపునిచ్చాయి. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం), కేంద్ర కార్మిక సంఘాలు, ఫెడరేషన్లు, అసోసియేషన్ల ఉమ్మడి వేదిక ఆధ్వర్యాన ఇక్కడి ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా (పిసిఐ)లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్ సేన్, హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి హర్భజన్ సిద్ధూ, ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి అమర్జీత్ కౌర్, ఐఎన్‌టియుసి ఉపాధ్యక్షులు అశోక్ సింగ్, ఎఐకెఎస్ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్, ఎఐకెఎంఎస్ నేత సత్యవాన్, ఎఐకెఎం నేత ప్రేమ్‌సింగ్ గెహ్లావత్, ఎస్‌కెఎం నేత సునీలం మాట్లాడారు. దేశంలో కార్మిక సమ్మెలతో సహా రంగాలవారీ ఉద్యమాలు, ఆందోళనలు కొనసాగుతున్నాయని, కార్మిక సంఘాలు, ఎస్‌కెఎం ఐక్యంగా ఆమోదించిన ఫిబ్రవరి 16 దేశవ్యాప్త ఆందోళనతో తమ ఆందోళనలను అనుసంధానం చేయాలని అభ్యర్థిస్తున్నామని అన్నారు. విద్యార్థులు, యువకులు, ఉపాధ్యాయులు, మహిళలు, సామాజిక ఉద్యమాలు, కళా, సాంస్కృతిక, సాహిత్య రంగాలలో ఉన్నవారు కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఉమ్మడి ప్రచారానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

కార్పొరేట్, మతోన్మాద బంధం విధ్వంసక, విభజన, నిరంకుశ విధానాలను ప్రతిఘటించాలని, ఓడించాలని, వాటి స్థానంలో కార్మిక అనుకూల, రైతు, ప్రజాపక్ష విధానాలను తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రజల నిజమైన జీవనోపాధి సమస్యలను జాతీయ ఎజెండాలోకి తీసుకురావడానికి క్రూరమైన మతపరమైన మతోన్మాదం, జింగోయిజాన్ని ఎదుర్కోనాలన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రజాస్వామ్యం, సమాఖ్యవాదం, లౌకికవాదం, సోషలిజం ప్రాథమిక సూత్రాలను కాపాడాలని పిలుపునిచ్చారు.

"ఈ ప్రభుత్వం శ్రమిస్తున్న ప్రజల జీవితాలపై, జీవనోపాధిపై దాడులను నిరంతరం కొనసాగిస్తోంది. వివిధ చట్టాలు, కార్యనిర్వాహక ఉత్తర్వులు, విధానపరమైన డ్రైవ్‌లతో కార్మిక, రైతు వ్యతిరేక, ప్రజా వ్యతిరేక చర్యలను తీవ్రంగా కొనసాగిస్తోంది. ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాలరాస్తోంది. వివిధ వర్గాల ప్రజల అన్ని ప్రజాస్వామ్య వాదనలను, అన్ని అసమ్మతి స్వరాలను అణిచివేస్తోంది. పరిపాలనా అధికారాలు, ఏజెన్సీలను పూర్తిగా దుర్వినియోగం చేయడం, రాజకీయాలను, రాజ్యాంగ సంస్థలను వర్గీకరించే ప్రమాదకరమైన గేమ్ ప్లాన్‌తో కొనసాగుతోంది. కేంద్ర ప్రభుత్వం మీడియా స్వేచ్ఛపై దాడి చేస్తుంది. లైంగిక వేధింపులకు పాల్పడిన వారిని, నేరస్తులను రక్షిస్తుంది. శాంతిభద్రతలపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీస్తుంది" అని విమర్శించారు.

జనవరి 26న జిల్లా కేంద్రాల్లో ట్రాక్టర్, వాహన కవాతు కోసం ఎస్‌కెఎం ఇప్పటికే ఇచ్చిన పిలుపునకు మద్దతు ఇస్తున్నామని, కార్మికులు తమ వాహనాలతో అందులో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలను రక్షించడానికి, ప్రజాస్వామ్యాన్ని, మన దేశాన్ని రక్షించడానికి ఈ పోరాటానికి మద్దతు ఇవ్వాలని అన్ని లౌకిక, ప్రజాస్వామ్య శక్తులను కోరారు.

ఇతర ప్రాంతాలు ఎంతో ఈశాన్యమూ అంతే : రాహుల్

- నాగాలాండ్‌లో కొనసాగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర

కోహిమా : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర బుధవారం నాలుగో రోజుకు చేరింది. నాగాలాండ్‌లోని మోకాక్‌ఛంగ్ జిల్లాలో ఆయన పర్యటించారు. వాహనదారులతో ముచ్చటించారు. అక్కడ జరిగిన బహిరంగ సభలో రాహుల్ ప్రసంగిస్తూ దేశంలోని ఇతర ప్రాంతాలకు ఎంత ప్రాధాన్యత ఉన్నదో ఈశాన్య ప్రాంతానికీ అంతే ప్రాధాన్యత ఉన్నదన్న సంకేతాన్ని పంపడమే తన ఉద్దేశమని చెప్పారు. జనాభా తక్కువే అయినప్పటికీ దాని ప్రాధాన్యత మాత్రం ఒకేలా ఉంటుందని తెలిపారు. మతాన్ని అవకాశంగా తీసుకోవాలని తాను ప్రయత్నించడం లేదని, తన మత సిద్ధాంతాలకు అనుగుణంగా జీవించేందుకు కృషి చేస్తానని అన్నారు. 'నేను ప్రజలను గౌరవిస్తాను. అహంకారంతో మాట్లాడను. విద్వేషాలను వ్యాప్తి చేయను. నాకు సంబంధించినంత వరకూ ఇదే హిందూయిజం' అని చెప్పారు.

నాగాల సమస్యకు పరిష్కారం సాధించాల్సిన అవసరం ఉన్నదని రాహుల్ తెలిపారు. 'దీనిపై సంప్రదింపులు జరగడం లేదు. పరిష్కారం లభించాలంటే ఒకరు చెప్పినది మరొకరు వినాలి. సమస్య పరిష్కారానికి కృషి చేయాలి. ఈ విషయంలో ప్రధాని ఎలాంటి చొరవ చూపడం లేదు' అని అన్నారు. ప్రధాని మోడీ ఆలోచించకుండానే హామీలు ఇస్తుంటారని, అందుకే ప్రజల్లో ప్రధాని పట్ల ఉన్న విశ్వసనీయత సడలిపోతోందని చెప్పారు. 'దేశంలోని యువతకు ఆయన ఎన్నో హామీలు ఇచ్చారు. విద్య, ఉపాధిపై భరోసా ఇచ్చారు. గడచిన తొమ్మిది సంవత్సరాల్లో ఏమీ జరగకపోవడంతో ప్రధాని విశ్వసనీయత తగ్గిపోతోంది' అని రాహుల్ అన్నారు.



పుస్తకావిష్కరణ
విప్లవ సారథి లెనిన్ జీవితం - కృషి
కామ్రేడ్ లెనిన్
శత వర్ధంతి
సందర్భంగా
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
ప్రజాశక్తి బుక్‌హౌస్ సంయుక్తంగా
వెల : 150/-
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ప్రజాశక్తి బుక్‌హౌస్
వివరాలకు : 8331012030, 9490099057

క్యాలండర్ ఆవిష్కరణ


1924 జనవరి 21
2024 జనవరి 21
కామ్రేడ్ లెనిన్
శత వర్ధంతి
సందర్భంగా
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
ప్రజాశక్తి బుక్‌హౌస్ సంయుక్తంగా
క్యాలండర్ ఆవిష్కరణ
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ప్రజాశక్తి బుక్‌హౌస్
వివరాలకు : 8331012030, 9490099057
PSBH

స్టార్టప్ డెవలప్‌మెంట్‌లో కేరళ, కర్నాటక, తమిళనాడు, హిమాచల్, గుజరాత్ భేష్

- రాష్ట్రాల స్టార్టప్ ర్యాంకింగ్-2022 నాలుగో ఎడిషన్ వెల్లడి

న్యూఢిల్లీ: రాష్ట్రాల స్టార్టప్ ర్యాంకింగ్ (2022) నాలుగో ఎడిషన్‌లో కేరళ, కర్నాటక, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్‌లు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాయి. వర్ధమాన వ్యాపారవేత్తలను ప్రోత్సహించటం కోసం స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయటానికి వారి(రాష్ట్రాల) చొరవలపై ర్యాంకింగ్ ఆధారపడి ఉంటుంది. 'బెస్ట్ పెర్ఫార్మర్' అనేది టాప్ మోస్ట్ స్టార్టప్ ర్యాంకింగ్ స్థాయి. ఆ తర్వాత స్థానం 'టాప్ పెర్ఫార్మర్' టైటిల్‌ది.

బెస్ట్ పెర్ఫార్మర్ జాబితాలో గుజరాత్ నాలుగోసారి, కర్ణాటక వరుసగా రెండో ఏడాది ఆ స్థానాన్ని గెలుచుకున్నాయి. కేరళ గత మూడేళ్లుగా 'టాప్ పెర్ఫార్మర్' టైటిల్‌ను గెలుచుకుంటోంది. తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్ 'టాప్ పెర్ఫార్మర్' రాష్ట్రాల జాబితాలో ఉన్నాయి.

ఇది గర్వకారణం : కేరళ సీఎం

నాలుగో ఎడిషన్‌లో కేరళ అగ్రస్థానంలో నిలవటం గర్వకారణమని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. స్టార్టప్ మిషన్ కింద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించటంలో కేరళ తిరుగులేని నిబద్ధతకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. ఇది నాలెడ్జ్ ఎకానమీగా మారే మా అవకాశాలను ప్రోత్సహిస్తుందని సిఎం వివరించారు. ఆధునిక సాంకేతికత, విధాన మద్దతుతో శక్తివంతమైన పర్యావరణ వ్యవస్థ, ఇంక్యుబేషన్ సిస్టమ్‌ను కొనసాగించటానికి కట్టుబడి ఉన్న చర్యలను అనుసరించి రాష్ట్రం ఈ ఫలితాన్ని సాధించిందని కేరళ స్టార్టప్ మిషన్ (కెఎస్‌యుఎం) చీఫ్ ఎగ్జిక్యూటివ్ అనూప్ అంబికా అన్నారు. కేరళ కెఎస్‌యుఎం కింద 5,000 స్టార్టప్‌లను నమోదు చేసింది. వాటిలో 250 మార్కెట్‌లోకి ప్రవేశించాయి. 100కి పైగా మహిళా పారిశ్రామికవేత్తలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 50 ఇంక్యుబేటర్లను కలిగి ఉన్నది. పెట్టుబడులను సమీకరించటానికి అవగాహన కార్యక్రమాలు, ప్రాజెక్టులను చురుకుగా ప్రోత్సహిస్తున్నది.

ఎలక్ట్రానిక్ ఆధారాల ప్రతులు ఇవ్వరేం ?

- భీమా కోరేగావ్ కేసులో ఎన్ఐఎపై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ : భీమా కోరేగావ్ కేసులో నిందితుడైన మానవ హక్కుల కార్యకర్త గౌతమ్ నవ్‌లాఖాకు ఎలక్ట్రానిక్ ఆధారాలకు సంబంధించిన ప్రతులను ఎందుకు ఇవ్వడం లేదని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ)ను సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఆ పత్రాల ఆధారంగానే ఎన్ఐఎ దర్యాప్తు జరుపుతోందని, అయితే వాటి ప్రతులను నిందితుడికి అందజేయడంలో ఆ సంస్థ విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు అనేక ఆదేశాలు జారీ చేసినప్పటికీ సిఆర్‌పిసిలోని సెక్షన్ 207ను దర్యాప్తు సంస్థ ఖాతరు చేయడం లేదని ప్రత్యేక న్యాయమూర్తి రాజేష్ కటారియా తప్పుపట్టారు. ప్రాసిక్యూషన్ ఏ ఆధారాలను బట్టి విచారణ జరుపుతోందో వాటి ప్రతులను నిందితులకు అందజేయాలని ఈ సెక్షన్ నిర్దేశిస్తోంది. పూనే సమీపంలోని ఓ గ్రామంలో 2018లో జరిగిన కుల ఘర్షణల కేసులో (భీమా కోరేగావ్ కేసు) నవ్‌లాఖాసహా 16 మందిని చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద అరెస్ట్ చేశారు. గత సంవత్సరం డిసెంబర్ 19న బాంబే హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసినప్పటికీ దానిపై స్టే ఇచ్చింది. విచారణ అధికారులు తన వద్ద నుండి స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ పరికరాలకు సంబంధించిన ఆధారాల ప్రతులను తనకు అందజేసేలా ఎన్ఐఎను ఆదేశించాలని నవ్‌లాఖా కోర్టును అభ్యర్థించారు. దీనిపై న్యాయస్థానంలో విచారణ జరుగుతోంది. ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ నుండి ఎలక్ట్రానిక్ ఆధారాలకు సంబంధించిన రెండు సెట్ల కాపీలు మాత్రమే అందాయని, వాటిలో ఒక కాపీని కోర్టుకు అందజేశానని, మరొకటి ప్రాసిక్యూషన్ వద్ద ఉన్నదని ఎన్ఐఎ చెబుతోంది.

అంత ప్రతికూలత ఎందుకు?

- విద్వేష ప్రసంగాల నిరోధంపై ప్రశ్నించిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ : విద్వేష ప్రసంగాలు పునరావృతం కాకుండా నిలువరించేందుకు పోలీసులు, స్థానిక అధికారులు తీసుకునే చర్యలను ఎందుకు అంత ప్రతికూలంగా చూస్తున్నారో చెప్పాలంటూ సుప్రీం కోర్టు బుధవారం పిటిషనర్లను కోరింది. షహీన్ అబ్దుల్లా తరపున వాదనలు వినిపిస్తున్న సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ మాట్లాడుతూ, సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలతో విద్వేష ప్రసంగాలు ఆగలేదన్నారు. అలా మాట్లాడిన వారు ఎలాంటి శిక్షలు లేకుండా తప్పించుకుంటున్నారన్నారు. చాలా కేసుల్లో పోలీసు అధికారులు మౌన ప్రేక్షకుల్లా చూస్తూ వూరుకుండిపోతున్నారన్నారు. ఈ విషయంలో తక్షణమే సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని కోరారు. గతంలో విద్వేష ప్రసంగాలపై అధికారులు చర్యలు తీసుకున్నారని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన బెంచ్ పేర్కొంది.

కోర్టు జారీ చేసిన ఆదేశాలతో పరిస్థితులు కొంత మారాయన్నారు. దాన్ని ఎందుకు ప్రతికూలంగా చూస్తున్నారని కోర్టు ప్రశ్నించింది. "మేం దాన్ని వ్యతిరేకంగా చూడడం లేదని, భవిష్యత్ గురించి ఆందోళన చెందుతున్నాం" అని సిబల్ చెప్పారు. సిబల్ క్లయింట్ దాఖలు చేసిన పిటిషన్‌పై బెంచ్ విచారణ జరిపింది. హిందూ జనజాగృతి సమితి నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల్లో వక్తలు బహిరంగంగానే ముస్లింలను చెడ్డగా చిత్రీకరిస్తూ,, వారిని బహిష్కరించాల్సిందిగా పిలుపిస్తున్నారని ఆ పిటిషన్ పేర్కొంది. చివరగా జనవరి 3వ తేదీన మహారాష్ట్ర షోలాపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ముస్లింలను లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు చేశారని సిబల్ పేర్కొన్నారు. హిందూ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలనే పిలుపుతో తిరిగి జనవరి 7వ తేదీన కూడా అదే సంస్థ అనేక కార్యక్రమాలను నిర్వహించిందన్నారు. ముస్లింలు లవ్ జిహాద్‌లకు పాల్పడుతున్నారంటూ ప్రజల్లో ప్రచారం కల్పించాలనే పేరుతో అనేక పుస్తకాలను ప్రచురించారన్నారు. గురువారం (18న) మహారాష్ట్రలోని యవత్మాల్‌లో బహిరంగ కార్యక్రమాలు నిర్వహించాలని కూడా ఈ సంస్థ ప్రణాళిక వేసిందని సిబల్ పేర్కొన్నారు. అటువంటి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వకుండా రాష్ట్రాల్లోని అధికారులను ఆదేశించాలని ఆయన సుప్రీం కోర్టును కోరారు. పిటిషన్‌లో పేర్కొన్న వ్యక్తులు సుప్రీం కోర్టులో పక్షాలుగా హాజరయ్యారా అని జస్టిస్ దత్తా, సిబల్‌ను ప్రశ్నించారు. 'వారిని విచారించకుండానే మేం ఆదేశాలు జారీ చేయాలని మీరనుకుంటున్నారా? విచారణకు కూడా కొన్ని ప్రాథమిక సూత్రాలుంటాయి.' అని అన్నారు. రక్షణ కల్పించాల్సిన ప్రాథమిక హక్కులు కూడా వుంటాయని సిబల్ అన్నారు.



లెనిన్ శత వర్ధంతి
సందర్భంగా
ప్రజాశక్తి ప్రచురించిన గ్రంథాలు 30% తో ప్రత్యేక తగ్గింపు
జనవరి 21 నుండి ఫిబ్రవరి 21 వరకు

1. మహిళల ఉద్ధరణ - వి.ఐ.లెనిన్ 80/-
2. మార్క్సిజం - మూడు మూలాధారాలు - మూడు భాగాలు - వి.ఐ.లెనిన్ 50/-
3. సామ్రాజ్యవాదం - పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ - వి.ఐ.లెనిన్ 60/-
(ప్రభాత్ పట్నాయక్ ముందుమాటతో)
4. రష్యన్ సోషల్ డెమాక్రాట్ల కర్తవ్యాలు - వి.ఐ.లెనిన్ 20/-
5. 1905: రష్యా తొలి విప్లవం - రక్తసిక్త ఆదివారం - వి.ఐ.లెనిన్ 25/-
6. లెనిన్ సంకలిత రచనలు - 8 భాగాలు ఒక్కో సంపుటం 50/-
7. నీలం నోట్‌బుక్ (లెనిన్ ప్రవాస జీవితం) - ఇమ్మాన్యూల్ కజకేవిచ్ 150/-
8. లెనిన్ కావ్యం - మయకోవస్కి (అనువాదం : మహాకవి శ్రీశ్రీ) 30/-
9. రెడ్ అక్టోబర్ - రష్యన్ విప్లవం - ఇర్ఫాన్ హబీబ్ తదితరులు 150/-
(అక్టోబర్ విప్లవం శతజయంతి సందర్భంగా)
10. విముక్తికి బాటలు వేసిన విప్లవం - ఐజాజ్ అహ్మద్ తదితరులు 75/-
(అక్టోబర్ విప్లవం శతజయంతి సందర్భంగా)
11. లెనినిజం - పునాదులు - స్టాలిన్ 130/-
12. బోల్షివిక్ పార్టీ సంగ్రహ చరిత్ర 250/-
(1938లో సిపిఎస్‌యు ఆమోదించింది)
13. సిపిఐ (ఎం) దృష్టిలో స్టాలిన్ పాత్ర 75/-
14. గతితార్కిక - చారిత్రక భౌతికవాదం - స్టాలిన్ 30/-
15. స్టాలిన్ యుగం - అన్నా లూయీ స్ట్రాంగ్ 40/-
16. రష్యన్ విప్లవం - అదెలా జరిగింది? 80/-
17. విప్లవ సందేశం - ప్రిన్స్ క్రోపాట్కిన్ 25/-
18. సోషలిజం కోసం ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం - ఓ విహంగ వీక్షణం - ఆర్. అరుణ్ కుమార్ 80/-
19. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం దాని పరిణామం - చంద్రపుల్లారెడ్డి, మానికొండ సుబ్బారావు 250/-

PSBH ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీల్లో
వివరాలకు : 9490099057, 9490099061

ప్రజాస్వామ్యం, లౌకికతత్వం భారత్ బలం

(మొదటి పేజీ తరువాయి)

చర్యలకు ఉపక్రమిస్తుంది" అని విమర్శించారు. యుఎపిఎ, ఇడి, సిబిఐలను వ్యతిరేకిస్తే ఎంపిలను సస్పెండ్ చేస్తున్నారని విమర్శించారు. మహ్మద్ సలీం మాట్లాడుతూ ప్రస్తుతం విద్య, చరిత్రపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా పరిశోధనల కోసం ఈ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రం వివిధ సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై పని చేస్తుందని ఆయన చెప్పారు. కేంద్రం, రాష్ట్రాలు రెండూ ఏకకేంద్ర పాలనా వ్యవస్థకు అనుకూలంగా ఉన్నాయని విమర్శించారు. కేంద్రీకరణను వ్యతిరేకిస్తూ, వికేంద్రీకరణ ధ్యేయంగా జ్యోతిబసు నాయకత్వంలో రాష్ట్రం నడిచిందని గుర్తు చేశారు.

సభకు హాజరైన ప్రజలు (ఇన్‌సెట్‌లో) మాట్లాడుతున్న సీతారాం ఏచూరి

రాజ్యాంగ సంస్థల పరిరక్షణలో జ్యోతిబసు కీలక పాత్ర : పినరయి విజయన్

శంకుస్థాపన అనంతరం ట్రస్టు చైర్మన్ బిమన్ బసు అధ్యక్షతన సభ జరిగింది. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పంపిన సందేశాన్ని బిమన్‌బసు చదివి వినిపించారు. ప్రధాని కేరళ పర్యటన కారణంగా విజయన్ కార్యక్రమానికి రాలేకపోయారని తెలిపారు. విజయన్ తన సందేశంలో జ్యోతిబసు రాజకీయ జీవితం నుండి పాఠాలు నేర్చుకోవాలని, వర్తమానానికి దిశానిర్దేశం చేయాలని పేర్కొన్నారు.

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్య, బాబ్రీ మసీదు కూల్చివేత తరువాత బెంగాల్‌లో మతపరమైన హింసాత్మక సంఘటనలు జరగకుండా నిరోధించడంలో జ్యోతిబసు పోషించిన కీలక పాత్రను వివరించారు. ఇందిరాగాంధీ మరణానంతరం దేశమంతా అల్లర్లు చెలరేగినప్పుడు, బాబ్రీ విధ్వంసం తరువాత దేశమంతటా మతోన్మాద విషం వ్యాపించినప్పుడు బెంగాల్ ముఖ్యమంత్రి జ్యోతిబసు వాటిని అడ్డుకున్నారని కేరళ సిఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక్క మతపరమైన హింసాత్మక ఘటన కూడా జరగకుండా కృషి చేశారని గుర్తు చేశారు. రాజ్యాంగ సంస్థలను పరిరక్షించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు.

జ్యోతిబసు మాకు రోల్ మోడల్: నితీష్ కుమార్

అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీమ్ బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ సందేశాన్ని చదివి వినిపించారు. గురుగోవింద్ సింగ్ జయంతి వేడుకల నేపథ్యంలో ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోతున్నామని నితీష్ తన సందేశంలో పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లో జ్యోతిబసు నాయకత్వంలో పంచాయతీరాజ్, వెనుకబడిన ప్రజల సాధికారత గురించి ఆయన తన సందేశంలో ప్రస్తావించారు. నితీష్ కుమార్ పంచాయతీల వ్యవస్థను ప్రస్తావించారు. బెంగాల్ ముఖ్యమంత్రిగా జ్యోతిబసు గ్రామాల అభివృద్ధికి, పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేసి యావద్దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. జ్యోతిబసు తమకు రోల్ మోడల్ అని అన్నారు. నోబెల్ బహుమతి గ్రహీత ఆర్థికవేత్త అభిజిత్ బెనర్జీ, ఆర్థికవేత్తలు అమియా బాగ్చి, ప్రభాత్ పట్నాయక్, జర్నలిస్టు పి సాయినాథ్ పంపిన సందేశాలను సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు దేబాషిస్ చక్రవర్తి చదివి వినిపించారు.

మీ కోసం

దోసెలపిండిలో ఒక కప్పు సగ్గుబియ్యం కూడా వేసి రుబ్బితే, దోసెలు పల్చగా వస్తాయి. రుచిగా ఉంటాయి.

జీవన సౌరభం

సామర్థ్యంతో పాటు కష్టించి పనిచేస్తేనే విజయాల్ని పొందగలం.

మా పిల్లి

పిల్లీ పిల్లీ రావమ్మా
మ్యావ్ మ్యావ్ అంటూ రావమ్మా
పులి పిల్లల్లే రావమ్మా
రాజసంగా నడువమ్మా

పిల్లీ పిల్లీ రావమ్మా
రారాజల్లే బతుకమ్మా
ఇల్లంతటా వెతుకమ్మా
ఎలుకనే పట్టుకోవమ్మా

పిల్లీ పిల్లీ రావమ్మా
పాలూ పెరుగే పెడతాను
చికెన్ ముక్కలే ఇస్తాను
చక్కగా నిన్ను చూస్తాను

పిల్లీ పిల్లీ రావమ్మా
ఎండు చేపలే ఇస్తాను
నీడ పట్టునే ఉంచుతాను
ఎడబాయక నేను ఉంటాను

పిల్లీ పిల్లీ రావమ్మా
మెల మెల్లగ దిగి రావమ్మా
నా పక్కన బజ్జోవమ్మా
మా నేస్తంగా మెలుగమ్మా ...

- గుండాల నరేంద్ర బాబు,
94932 35992.

సరిచేసి రాయండి

పిల్లలూ, ఇక్కడ తికమకగా ఉన్న అక్షరాలను సరిచేసి రాస్తే అర్థవంతమైన పదాలు వస్తాయి. ట్రై చేయండి చూద్దాం.

1 రాచెట్టువి ______
2 ఊమర్రిడ ______
3 గరంల్లివ ______
4 రెగంగిద్దు ______
5 గిభోళ్లుప ______

నేను గీసిన బొమ్మ

చెన్నూరి అక్షద,
3వ తరగతి,
సియాటల్ ప్రైమరీ స్కూల్,
యు.ఎస్.ఏ.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మంచుకురిసే వేళలో ...

'మంచు కురిసే వేళలో
మల్లె విరిసేదెందుకో
మల్లె విరిసే మంచులో
మనసు మురిసేదెందుకో...'

అంటూ 'అభినందన' సినిమాలో ఆచార్య ఆత్రేయ రచించిన గీతాన్ని గాయకులు ఎస్‌పి బాలు, ఎస్.జానకి ఎంతో హృద్యంగా ఆలపించారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న మంచుతో పల్లెల్లో ప్రకృతి తెరలు వేసుకున్నట్టు కనిపిస్తోంది. ఇలాంటి తరుణంలో ప్రకృతి అందాలను చూడటం ఎంతైనా సరికొత్త అనుభూతే. అయితే ఈ ఆనందాన్ని ఆస్వాదిస్తూనే పండుగకు సొంతూళ్లకు వచ్చిన వారు తిరుగు ప్రయాణంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

దేశవ్యాప్తంగా రోజురోజుకూ ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో దట్టమైన పొగమంచుతో పరిసరాలు కమ్ముకుపోతున్నాయి. పండగ ప్రయాణాలు చేసేవారి వాహనాలతో రహదారులు రద్దీగా ఉంటున్నాయి. ఎదురుగా ఎవరున్నారనేది కూడా కనిపించనంతగా పొగమంచు కురుస్తోంది.

విపరీతంగా మంచు కురుస్తుంటే డ్రైవింగ్ చేయటం చాలాకష్టం. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదం జరగొచ్చు.

కాబట్టి తగు జాగ్రత్తలు పాటించాలి.

లో బీమ్ లైట్లే ఉపయోగకరం : ఎక్కువ కాంతిని ఇస్తాయనే భావనతో చాలామంది వావాహనాలకు హైబీమ్ లైట్లను వాడుతుంటారు. పొగమంచులో ఈ కాంతి కలిసిపోతుంది. లో బీమ్ లైట్లను వినియోగిస్తే ఎదురుగా వస్తున్న వాహనాల డ్రైవర్లకు మీ వాహనం ఎక్కడుందో తెలిసి అప్రమత్తం అవుతారు. మీ వాహనంలో ఫాగ్‌లైట్లు ఉంటే వాటిని ఆన్‌లైన్‌లో ఉంచటం మేలు.

ఆన్‌లో వార్నింగ్ లైట్ : వార్నింగ్ లైట్‌ను ఆన్ చేసుకుని ప్రయాణించటం మేలు. వాటివల్ల మనకు ఎదురుగా, వెనుక వైపు వచ్చే వాహనదారులు మన వాహనం డైరెక్షన్‌ను గుర్తించే అవకాశం ఉంటుంది.

డ్రైవింగ్ నెమ్మదిగా చేయాలి : అతివేగం చాలా ప్రమాదకరం. ఎందుకంటే తక్కువ విజిబులిటీ కారణంగా ఏదైనా వాహనం ఒక్కసారిగా మీ ముందు కనిపించే అవకాశం ఉంది. దాంతో ప్రమాదం చోటు చేసుకోవచ్చు. వీలైనంత నెమ్మదిగా డ్రైవింగ్ చేయటం మేలు.

హెచ్చరికలను పాటించాలి : రాష్ట్ర, జాతీయ రహదారులపై రేడియం లైట్లు అందుబాటులో ఉంటున్నాయి. ఇవి రోడ్లను రెండుగా విభజిస్తున్న విషయాన్ని గమనించాలి. బ్రిడ్జి, ఇరుకైన రోడ్ల వద్ద అదనపు రేడియం లైటింగ్, తెలుపు, పసుపు రంగుల్లో వార్నింగ్ బోర్డులు ఏర్పాటు చేసినందున వాటిని సరిగా అనుసరించాలి.

డీఫాగర్‌ను వాడాలి : వాహనాల అద్దాలపై మంచును కరిగించేందుకు డీ ఫాగర్‌ను వాడాలి. కారు ముందు, వెనుక అద్దాలపై తెల్లగా పేరుకుపోయిన మంచును ఆటోమేటిక్‌గా వేడెక్కేలా చేసి మంచును కరిగించేందుకు ఇవి దోహదపడతాయి.

స్పీకర్లు, బ్లూటూత్‌లు తగ్గించాలి : చాలామంది పాటలు వింటూ డ్రైవింగ్ చేసే అలవాటు ఉంటుంది. మ్యూజిక్ సిస్టమ్ సౌండ్‌ను వీలైనంత తక్కువగా ఉంచాలి. అవసరమైతే పూర్తిగా సౌండ్ ఆఫ్ చేసినా మంచిదే.

తగిన దూరం పాటించాలి : డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ముందున్న వాహనాలకు తగినంత దూరాన్ని పాటించాలి. ముందున్న వాహనం హఠాత్తుగా ఆగితే వెంటనే అప్రమత్తమయ్యేందుకు తగిన సమయం దొరుకుతుంది. మంచు వేళలో రోడ్లు, టైర్లు జారటానికి అవకాశం ఎక్కువ. టెయిల్ లైట్లు, బ్రేక్ లైట్ల ద్వారా ముందున్న వాహనాలను అనుసరించండి.

హెడ్‌లైట్లు చెక్ చేసుకోండి : రాత్రి వేళలో ప్రయాణం చేయాల్సివచ్చినప్పుడు వాహనం హెడ్‌లైట్ల పనితీరును ఒకసారి చెక్ చేసుకోవాలి. ఒక లైట్ మాత్రమే పనిచేస్తుంటే ప్రయాణాన్ని వాయిదా వేసుకోవటమే మంచిది. ఎందుకంటే సింగిల్ హెడ్‌లైట్ కారణంగా వాహనాన్ని టూ వీలర్ అని పొరపాటు పడే ప్రమాదం ఉంది. దాంతో ప్రమాదాలు చోటుచేసుకోవచ్చు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

అలాగే, మంచు కురిసే చలికాలం ఆరోగ్యానికి హాని చేస్తుంది. వృద్ధులు, చిన్నారులు, బాలింతలు ఎక్కువగా అనారోగ్యానికి గురౌతుంటారు. వీరంతా మంచు సమయంలో బయట తిరగకపోవటం మంచిది. చలికాలంలో టైఫాయిడ్, డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా తదితర వ్యాధులు చుట్టుముడుతుంటాయి. చెవులు, ముక్కుకు చలిగాలి వెళ్లకుండా చూసుకోవాలి.

ఈ జాగ్రత్తలు అవసరం

మంచులో ఎక్కువగా బయట తిరగొద్దు
వీధుల్లో దొరికే ఆహారాలు తినొద్దు
ఇంట్లో ఏసీలు, కూలర్లు వాడొద్దు
ఫ్యాన్లు తగ్గించుకుని వాడటం మేలు
జలుబు, దగ్గు, జ్వరం వస్తే డాక్టరును సంప్రదించాలి
వేడి వేడి ఆహార పదార్థాలనే తీసుకోవాలి
దోమలు కుట్టకుండా చూసుకోవాలి
కూల్‌డ్రింక్స్, ఐస్‌క్రీములకు దూరంగా ఉండాలి
బైక్‌పై వెళ్తే గ్లౌజులు, స్కార్ఫ్, జర్కిన్, హెల్మెట్ వంటివి వాడాలి

పౌష్టికాహారం తీసుకోవాలి
రోగ నిరోధక శక్తిని పెంచే ఫుడ్స్‌ను ఎంచుకోవాలి
ప్రతిరోజూ వ్యాయామం చేయాలి.

**– డాక్టర్ బి.ప్రతిభ,
సామాజిక ఆరోగ్య కేంద్రం,
పొందూరు, శ్రీకాకుళం జిల్లా**

26న తెలుగులో 'అయలాన్' విడుదల

రిపబ్లిక్ డే సందర్భంగా శివ కార్తికేయన్ హీరోగా, రకుల్‌ప్రీత్‌సింగ్ హీరోయిన్‌గా నటించిన సినిమా 'అయలాన్' ఈనెల 26న తెలుగులో విడుదల కానుంది. ఆర్.రవికుమార్ దర్శకత్వం వహించారు. కోటపాడి జె.రాజేష్ నిర్మించారు. ఎఆర్ రెహమాన్ సంగీతాన్ని అందించారు. సంక్రాంతి పండుగకు తమిళనాడులో ఈనెల 12న ఈ సినిమా విడుదలైన విషయం తెలిసిందే. ఈ నెల 12న సంక్రాంతి కానుకగా తమిళనాడులో విడుదలైంది. తెలుగు రాష్ట్రాల్లో గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై కెజెఆర్ స్టూడియోస్ పతాకంపై ఈ సినిమా విడుదల కానుంది.

ఆ నిర్ణయం సరైంది కాదు : వెట్రిమారన్

నయనతార 75వ చిత్రంగా తెరకెక్కిన 'అన్నపూరణి'ని నెట్‌ఫ్లిక్స్ నుంచి తొలగించడంపై తమిళ దర్శకుడు వెట్రిమారన్ తీవ్రంగా ఖండించారు. ఈ చిత్రానికి తాను మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు. 'నెట్‌ఫ్లిక్స్ నిర్ణయం సరైనది కాదు. ఇలా వ్యవహరించడం చిత్ర పరిశ్రమకు మంచిది కాదు. ఒక సినిమాను అనుమతించడానికైనా.. తొలగించడానికైనా సెన్సార్ బోర్డుకు మాత్రమే అధికారం ఉంది. ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్ తీసుకున్న నిర్ణయం.. బోర్డు అధికారాన్ని ప్రశ్నించేలా ఉంది' అని వెట్రిమారన్ వ్యాఖ్యానించారు. సాంప్రదాయ కుటుంబంలో జన్మించిన ఓ అమ్మాయి.. మాంసాహార వంటలకు సంబంధించిన హెూటల్ పెట్టుకోవాలనుకున్న తన కలను ఎలా నెరవేర్చుకుంది అనే కథతో 'అన్నపూరణి' తెరకెక్కింది.

హనుమాన్‌కు ప్రశంసలు

సంక్రాంతికి హిట్ సినిమాగా నిలిచిన హనుమాన్‌పై టాలీవుడ్‌తోపాటుగా కన్నడ స్టార్ హీరోలు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా ఈ సినిమాను తెరకెక్కించిన విషయం తెలిసిందే. నటీనటులంతా నూరుశాతం తమ పాత్రలకు న్యాయం చేశారనీ, వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రత్యేక ఆకర్షణగా నిలచారని కన్నడ హీరో శివరాజ్‌కుమార్ పేర్కొన్నారు. రిషబ్‌శెట్టి కూడా తన ఎక్స్‌లో ప్రత్యేకంగా అభినందించారు. హీరోయిన్ సమంత కూడా 'మీరు అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకున్నారు' అని ప్రశంసించారు. హీరో బాలకృష్ణ ఈ చిత్రాన్ని స్వయంగా చూసి అభినందించారు.

ఫియర్ షూటింగ్ ప్రారంభం



అరవింద్‌కృష్ణ, వేదిక లీడ్‌రోల్‌లో నటిస్తున్న 'ఫియర్' సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. సినీ నటులు ఎం.మురళీమోహన్ స్క్రిప్ట్ అందించగా, డైరెక్టర్ కరుణాకరన్ క్లాప్ నిచ్చారు. దత్తాత్రేయ మీడియా బ్యానర్‌పై ప్రొడ్యూసర్ ఎఆర్ అభి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సుజాతరెడ్డి కో ప్రొడ్యూసర్‌గా, దర్శకురాలుగా హరిత గోగినేని వ్యవహరిస్తున్నారు. డైరెక్టర్ తేజ కాకుమాను, హీరో సోహైల్ తదితరులు అతిథులుగా హాజరయ్యారు. హరిత గోగినేని మాట్లాడుతూ దత్తాత్రేయ మీడియా నా ఫ్యామిలీ బ్యానర్ లాంటిది. ఖచ్చితంగా ప్రేక్షకులకు నచ్చేలా స్క్రిప్ట్ తయారుచేశానన్నారు. ఎఆర్ అభి మాట్లాడుతూ తన సతీమణి అయిన హరిత చాలా చక్కగా స్క్రిప్ట్ చేశారన్నారు. ఈ సినిమాలో పవిత్ర లోకేష్, అనీష్ కురువిల్ల, సాయాజి షిండే, సత్య కృష్ణ, సాహితి దాసరి, షాని తదితరులు నటిస్తున్నారు.

విజయ్ దేవరకొండ మరో చిత్రం

విజయ్ దేవరకొండ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఒక చిత్రం రానుంది. తాజాగా ఈ చిత్రం షూటింగ్‌పై ఓ అప్డేట్ బయటికి వచ్చింది. విజయ్ దేవరకొండ ప్రస్తుతం చేస్తున్న 'ఫ్యామిలీ స్టార్' చిత్రం పూర్తి అయిన తర్వాత మార్చి 2024 నుండి ఈ చిత్రం షూటింగ్ మొదలు పెట్టనున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ స్పై థ్రిల్లర్‌లో శ్రీ లీల హీరోయిన్‌గా నటిస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచంద్రన్ సంగీతాన్ని అందిస్తున్నారు.

'ఆపరేషన్... ' నుండి వందేమాతరం ప్రోమో

సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్ బ్యానర్‌లో వరుణ్ తేజ్, మానుషి చిల్లర్ జంటగా నటించిన చిత్రం 'ఆపరేషన్ వాలంటైన్'. ఈ చిత్రం నుండి తాజాగా 'వందేమాతరం' సాంగ్ ప్రోమోని మేకర్స్ విడుదల చేశారు. సుఖ్వీందర్ సింగ్ పాడిన ఈ పాటను వాఘా సరిహద్దులో విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా వాఘా బార్డర్‌లో భారత్, పాక్ సైనికుల కవాతు నిర్వహిస్తారు. ఈ వేడుకలో పాల్గొనున్న చిత్రబందం, అక్కడే ఈ పాటను విడుదల చేయనున్నారు. మిక్కి జే మేయర్ ఈ పాటను స్వరపరిచారు. తెలుగులో అనురాగ్ కులకర్ణి పాడగా, హిందీలో సుఖ్వీందర్ సింగ్ పాడారు. ఎయిర్ ఫోర్స్ ఆపరేషన్స్‌కు సంబంధించిన స్టోరీతో ఈ మూవీ రూపొందుతోంది. తెలుగు, హిందీ భాషల్లో నిర్మితమవుతోంది. ఫిబ్రవరి 16, 2024న ఈ సినిమా విడుదల కానుంది.



టీమిండియా సూపరో.. సూపర్..

- రెండో సూపర్ ఓవర్‌లో ఆఫ్ఘన్‌పై భారత్ గెలుపు
- రోహిత్ సెంచరీ, రింకు అర్ధసెంచరీ
- టి20 సిరీస్ క్లీన్‌స్వీప్

బెంగళూరు: చిన్నస్వామి స్టేడియంలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మూడో టీ20 ఉత్కంఠభరితంగా సాగింది. రెండు సూపర్ ఓవర్లకు దారితీసిన ఈ మ్యాచ్‌లో భారతజట్టు ఆఫ్ఘన్‌పై గెలిచి ఊపిరి పీల్చుకుంది. తొలుత భారత్ నిర్దేశించిన 213పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆఫ్ఘనిస్థాన్ 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 212పరుగులు చేసింది. దీంతో ఈ మ్యాచ్ టైగా ముగియగా.. తొలి సూపర్ ఓవర్లో ఆఫ్ఘన్ 6బంతుల్లో వికెట్ నష్టానికి 16పరుగులు చేస్తే.. భారత్ కూడా వికెట్ నష్టపోయి 16పరుగులే చేసింది. దీంతో తొలి సూపర్ ఓవర్ టై అయ్యింది. ఇక రెండో ఓవర్‌లో టీమిండియా 11పరుగులకు ఆలౌట్ కాగా.. ఛేదనలో ఆఫ్ఘన్ ఒక్క పరుగుకే రెండు వికెట్లు కోల్పోయి పరాజయం పాలైంది. దీంతో టి20 చరిత్రలో ఓ మరుపురానిమ్యాచ్‌కు చిన్నస్వామి స్టేడియం వేదికైంది.

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన భారత్‌కు ఫరీద్ అహ్మద్ మూడో ఓవర్లోనే షాక్ ఇచ్చాడు. మూడో బంతికి యశస్వి జైస్వాల్(4), కోహ్లి(0), శివమ్ దూబే(1), సంజూ శాంసన్(0) ఇలా వచ్చి అలా వెళ్లారు. దీంతో భారత్ 22 పరుగులకే 4వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాలో పడింది. ఆ దశలో కెప్టెన్ రోహిత్ శర్మ సెంచరీకి తోడు, రింకూ సింగ్ అర్ధసెంచరీ తోడవ్వడంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 212పరుగులు చేసింది. తొలుత టాపార్డర్ విఫలమైనా రోహిత్ శర్మ (121నాటౌట్; 69బంతుల్లో 11ఫోర్లు, 8సిక్సర్లు) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. ఆరంభంలో ఆచితూచి ఆడిన హిట్ మ్యాన్.. ఆఖరి ఓవర్లలో తన మార్కు ఆట ఆడి శతకం బాదాడు. 64 బంతుల్లోనే సెంచరీ చేసిన రోహిత్‌కు ఇది టి20లలో ఐదో శతకం. రోహిత్‌కు తోడుగా నయా ఫినిషర్ రింకూ సింగ్ (69నాటౌట్, 39బంతుల్లో, 2ఫోర్లు, 6సిక్సర్లు) తోడైంది. ఇన్నింగ్స్ చివరి 12బంతుల్లో రోహిత్-రింకూ సింగ్ కలిసి 58పరుగులు రాబట్టారు. అదే క్రమంలో వీరిద్దరూ కలిసి టి20ల్లో ఓ వికెట్‌కు అత్యధిక పరుగుల భాగస్వామ్యం(190పరుగులు) రికార్డు నెలకొల్పారు. అంతకుముందు ఇదిసంజు-హుడా(176పరుగులు) పేరిట ఉండగా.. తాజాగా ఆ రికార్డును బ్రేక్ చేశారు. ఆఫ్ఘన్ పేసర్ ఫరీద్ అహ్మద్‌కు మూడు వికెట్లు దక్కాయి.

ఆ తర్వాత 213 పరుగుల లక్ష్యఛేదనలో ఆఫ్ఘన్ జట్టు అద్భుతంగా పోరాడింది. ఆ జట్టు బ్యాటర్లు పోరాటపటిమ చూపడంతో కొండంత స్కోరు కూడా కరిగిపోయింది. చివరి ఓవర్లో ఆఫ్ఘనిస్థాన్ విజయానికి 19 పరుగులు అవసరం కాగా... 18పరుగులే చేయడంతో స్కోర్లు సమం అయ్యాయి. ఆ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు సరిగ్గా 212 పరుగులు చేసింది. ఆఫ్ఘన్ ఇన్నింగ్స్ లో రహ్మనుల్లా గుర్బాజ్ 50, కెప్టెన్ ఇబ్రహీం జాద్రాన్ 50 పరుగులతో రాణించారు. వీరిద్దరూ తొలి వికెట్ కు 93 పరుగులు జోడించి శుభారంభం అందించారు. ఆ తర్వాత గుల్బదిన్ నాయబ్, మహ్మద్ నబీ జోడీ భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొంది. నాయబ్ 23 బంతుల్లోనే 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 55 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. నబీ 16 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులతో 34 పరుగులు సాధించాడు. టీమిండియా బౌలర్లలో వాషింగ్టన్ సుందర్‌కు మూడు, అవేష్ ఖాన్, కుల్దీప్ యాదవ్ ఒక్కో వికెట్ తీశారు. ఇక ఈ మ్యాచ్ ఫలితం సూపర్ ఓవర్ ద్వారా తేలనుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రోహిత్‌కు సిరీస్ దూబేకు దక్కాయి.

స్కోర్‌బోర్డు..

ఇండియా ఇన్నింగ్స్: జైస్వాల్ (సి)నబి (బి)ఫరీద్ అహ్మద్ 4, రోహిత్ శర్మ (నాటౌట్) 121, కోహ్లి (సి)ఇబ్రహీం (బి)ఫరీద్ 0, దూబే (సి)గుర్బాజ్ (బి)అజ్మతుల్లా 1, సంజు శాంసన్ (సి)నబి (బి)ఫరీద్ అహ్మద్ 0, రింకు సింగ్ (నాటౌట్) 69, అదనం 17. (20ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 212పరుగులు. **వికెట్ల పతనం:** 1/18, 2/18, 3/21, 4/22 **బౌలింగ్:** ఫరీద్ అహ్మద్ 4-0-20-3, అజ్మతుల్లా 4-0-33-1, ఖ్విస్ అహ్మద్ 4-0-28-0, సలీమ్ 3-0-43-0, షరాపుద్దీన్ 2-0-25-0, కరీమ్ జనత్ 3-0-54-0

ఆఫ్ఘనిస్తాన్ ఇన్నింగ్స్: గుర్బాజ్ (సి)సుందర్ (బి)కుల్దీప్ 50, జద్రాన్ (స్టంప్)సంజు (బి)సుందర్ 50, గుల్బద్దిన్ (నాటౌట్) 55, జజాయ్ (సి)బిష్ణోయ్ (బి)సుందర్ 0, నబి (సి)ఆవేశ్ ఖాన్ (బి)సుందర్ 34, కరీమ్ (రనౌట్)సంజు 2, నజీబుల్లా జద్రాన్ (సి)కోహ్లి (బి)ఆవేశ్ ఖాన్ 5, అష్రాఫ్ (నాటౌట్) 5, అదనం 11. (20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 212 పరుగులు. **వికెట్ల పతనం:** 1/93, 2/107, 3/107, 4/163, 5/167, 6/182 **బౌలింగ్:** ముఖేష్ కుమార్ 4-0-44-0, ఆవేశ్ ఖాన్ 4-0-55-1, రవి బిష్ణోయ్ 4-0-38-0, సుందర్ 3-0-18-3, దూబే 2-0-25-0, కుల్దీప్ 3-0-31-1.

ప్రజ్ఞానంద సంచలనం

ప్రపంచ ఛాంపియన్ డింగ్‌పై గెలుపుతో టాప్‌లోకి..

టాటా మాస్టర్స్ చెస్ టోర్నీ

చెన్నై: టాటా మాస్టర్స్ టోర్నీలో చెస్ సంచలనం ఆర్. ప్రజ్ఞానంద పెను సంచలనాన్ని నమోదు చేశాడు. బుధవారం జరిగిన నాలుగో రౌండ్ పోటీలో ప్రజ్ఞానంద ప్రపంచ ఛాంపియన్ డింగ్ లిరెన్(చైనా)ను చిత్తుచేశాడు. దీంతో విశ్వనాథన్ ఆనంద్ తర్వాత.. క్లాసికల్ చెస్ విభాగంలో ప్రపంచ ఛాంపియన్‌ను ఓడించిన రెండో భారతీయుడిగా ప్రజ్ఞానంద నిలిచాడు. అలాగే భారత చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్‌ను అధిగమించాడు. ఫిడే ర్యాంక్సింగ్స్‌లో ఆనంద్‌ను దాటిన ప్రజ్ఞానంద.. భారత టాప్ ర్యాంకర్‌గా అవతరించాడు. ఫిడే తాజా ర్యాంకింగ్స్‌లో ప్రజ్ఞానంద ప్రస్తుతం 2748.3పాయింట్లతో 11వ స్థానంలో, విశ్వనాథన్ ఆనంద్ 2748 పాయింట్లతో 12స్థానంలో కొనసాగుతున్నాడు. త్వరలో ప్రకటించే ఫిడే ర్యాంకింగ్స్‌లో ప్రజ్ఞానంద భారత్ తరఫున టాప్ ప్లేయర్‌గా అగ్రస్థానంలో నిలవనున్నాడు. గెలుపు అనంతరం ప్రజ్ఞానంద మాట్లాడుతూ.. బలమైన ప్రత్యర్థిని ఓడించడం అంత తేలికేమీ కాదని.. అందుకే తనకు ఈ విజయం మరింత ప్రత్యేకమైందని పేర్కొన్నాడు. తొలిసారి వరల్డ్ చాంపియన్‌పై గెలుపొందడం రెట్టింపు సంతోషాన్నిస్తుందని హర్షం వ్యక్తం చేశాడు. కాగా భారత టాప్ ర్యాంకర్‌గా నిలిచిన ప్రజ్ఞానందపై పలువురు ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ, భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ తదితరులు ఎక్స్ వేదికగా ప్రజ్ఞానందను అభినందించారు. "నిన్ను చూసి దేశం గర్విస్తోంది" అంటూ కితాబులిచ్చారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68